# లోకల్ గైడ్ తెలంగాణ

ద్విభాషా దినపత్రిక

LGTV

www.localguidenews.com


లోకల్ గైడ్ తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో, నూతన ఆధునిక ఓరవడితో రెండు తెలుగు రాష్ట్రాల్లో విశేష పాఠకాదరణ పొందుతున్న లోకల్ గైడ్ - న్యూస్ పేపర్లో పనిచేయుటకు ఆసక్తి, అనుభవం గల స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, నియోజకవర్గ,మండల రిపోర్టర్లు కావలెను.



8977761499/ 8977761491



ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 12, | సంచిక 177, | పేజీలు -12 | సోమవారం - 12 - మే - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


## రోదసి నుంచి డేగ కన్ను... భారత నిఘా సామర్థ్యానికి కొత్త బలం: మే 18న ఇస్రో 'రిశాట్-1బి' ప్రయోగం



న్యూఢిల్లీ : భారతదేశ సరిహద్దు నిఘా సామర్థ్యాలు, జాతీయ భద్రత మరింత పటిష్టం కానున్నాయి. ఇందుకుగాను భారత అంతరిక్ష పరి శోధనా సంస్థ (ఇస్రో) మే 18న శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి 'రిశాట్-1బి' అనే అత్యాధునిక రాడార్ ఇమేజింగ్ ఉపగ్రహాన్ని ప్రయోగిం చనుం ది. ఈ ఉపగ్రహం ద్వారా ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లోనైనా, రాత్రిం బగలు భూమి ఉపరితలాన్ని స్పష్టంగా చిత్రీక రించడం సాధ్యమవుతుంది,

## యూపీలో దారుణం.. కారులో బాలికపై గ్యాంగ్ రేప్



- కదులుతున్న కారులో నుంచి తోసేయడంతో మరో యువతి మృతి
- లక్నోలో ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి బాధితులను కారులో ఎక్కించుకున్న నిందితులు
- మార్గమధ్యలో బాలికపై సామూహిక అత్యాచారం.. ముగ్గురు నిందితుల అరెస్ట్

న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్‌లో దారుణం చోటుచేసుకుంది. ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి ఓ యువతిని, మరో బాలికను కారులో తీసుకెళ్లిన దుండగులు.. మార్గమధ్యలో బాలికపై అత్యాచారానికి పాల్పడ్డారు. అడ్డుకున్న యువతిని కదులుతున్న కారులోంచి బయటకు తోసేశారు. దీంతో ఆ యువతి తీవ్రగాయాలపాలై మరణించింది. ఈ దారుణ ఘటనలో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

## కాల్పుల విరమణను మొదట ట్రంప్ ప్రకటించారు... దీనిపై చర్చించాలి: ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ లేఖ



- భారత్-పాక్ కాల్పుల విరమణ
- పార్లమెంటు సమావేశానికి రాహుల్ గాంధీ, ఖర్గే డిమాండ్
- ప్రధాని మోదీకి వేర్వేరుగా లేఖలు రాసిన రాహుల్, ఖర్గే

పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, తాజాగా భారత్-పాకిస్థాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం వంటి కీలక అంశాలపై చర్చించేందుకు

# తెలంగాణ ఎప్ సెట్ -2025 ఫలితాలు విడుదల...

- టీజీ ఎప్‌సెట్ ఫలితాలను విడుదల చేసిన సీఎం రేవంత్
- ఇంజినీరింగ్‌లో అబ్బాయిలదే హవా
- ఇంజినీరింగ్‌లో పల్లా భరత్‌చంద్రకు, అగ్రికల్చర్-ఫార్మాలో సాకేత్‌రెడ్డికి ప్రథమ ర్యాంకు

**తొలి మూడు ర్యాంకులు ఏపీ విద్యార్థులు కైవసం**



హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు తెలంగాణ స్టేట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టీజీ ఎప్‌సెట్) 2025 ఫలితాలను అధికారికంగా విడుదల చేశారు. ఈ సందర్భం గా ఉన్నత విద్యామండలి అధికారులు ఫలితాల వివరాలను వెల్లడించారు. ఇంజినీరింగ్ విభా గంలో ఈ ఏడాది బాలురు పూర్తి ఆధిపత్యం ప్రదర్శిం చారు. మొ దటి పది ర్యాంకులనూ వారే కైవసం చేసుకోవడం విశేషం. అంతేకాకుండా, ఇంజినీరింగ్‌లో తొలి మూడు అత్యున్నత స్థానాలను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థులు దక్కించుకున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడకు చెందిన పల్లా భరత్‌చంద్ర ప్రథమ ర్యాంకు సాధించగా, మిగతా.. 2లో

## ఈడీ తరహాలో ఆస్తులను ప్రభుత్వానికి అటాచ్ చేస్తాం.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ సీరియస్ వార్నింగ్!



హైదరాబాద్ : హైడ్రా.. ఈ పేరు మళ్లీ మారు మోగుతోంది. ఇటీవలే దీనికి సంబంధించిన పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా కూడా ఈడీ తరహాలో ఆస్తులను ప్రభుత్వానికి అటాచ్ చేస్తుందని స్పష్టం చేశారు. హైడ్రా పోలీస్ స్టేషన్ పనితీరు గురించి వివరించారు. ఏవీ రంగనాథ్ ఐపీఎస్ హైదరాబాద్ నగరంలో కబ్జాలు చేస్తే.. కఠిన చర్యలు ఉంటాయని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు, పార్క్‌లు కబ్జాచేస్తే.. ఈడీ తరహాలో వారి ఆస్తులను ప్రభుత్వానికి అటాచ్ చేస్తామని హెచ్చరిం చారు. హైడ్రా పోలీస్‌స్టేషన్‌లో నేరుగా కేసులు నమోదు చేయరన్న రంగనాథ్.. ఫిర్యాదులపై ప్రాథమిక విచారణ జరిపిన తర్వాతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మిగతా.. 2లో

## నీటి హక్కులను ఆంధ్రాకు తాకట్టు పెట్టి, రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు..



హైదరాబాద్ : తెలంగాణలో సాగునీటి రంగాన్ని అభివృద్ధి చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషిని కాంగ్రెస్ పార్టీ తక్కువ చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. ఆదివారం ఆయన మీడియా ద్వారా విడుదల చేసిన ప్రకటనలో కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలతో అధికారంలోకి వచ్చి, అదే అబద్ధాలతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తోంది అంటూ హరీష్ రావు మండిపడ్డారు. సీతారామ ప్రాజెక్టుకు కేంద్ర జల వనరుల సంఘం , హైడ్రాలజీ అనుమతులు ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ అనుమతులేదంటూ ప్రజలను మభ్యపెడుతోందని ఆరోపించారు. 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్ట్ డీపీఆర్‌ను సీడబ్ల్యూసీకి సమర్పించిందని, అనంతరం 2021లో ఈ ప్రాజెక్టుకు అవసరమైన 113.795 టీఎంసీల నీటి లభ్యతను సీడబ్ల్యూసీ ఆమోది ంచిందని హరీష్ తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 6.74 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతోపాటు తాగునీరు, పరిశ్రమలకు అవ సరమైన నీటిని కూడా అందించాలన్నదే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## కుల గణన మీద అనుమానాలు ఉంటే నివృత్తి చేయడానికి సిద్ధంగా ఉన్నాం



హైదరాబాద్ : : బీసీల హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుల గణనపై ఎవరైనా సందేహాలుంటే, తాము వాటిని స్వయంగా ప్రధాని సమక్షంలోనైనా నివృత్తి చేయడానికి సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు. ఆదివారం ఆయన ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో పారదర్శకంగా, లక్ష మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా కులగణన నిర్వహించామని, ప్రత్యేక కమిషన్ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ జరిగిందని తెలిపారు. "మహారాష్ట్ర, బీహార్, జార?ండ్ లాంటి రాష్ట్రాల్లో బీసీ గణనకు పొలిటికల్ సెట్బ్యాక్‌లు ఎదురైతే, మిగతా.. 2లో

## మురళీ నాయక్‌కు నివాళులు



- అమరవీరుడు మురళీనాయక్‌కు లోకేశ్ నివాళి.. రూ. 50 లక్షల పరిహారం
- మురళీ నాయక్‌కు భౌతిక కాయాన్ని సందర్శించిన లోకేశ్, మంత్రులు
- మురళి కుటుంబానికి అండగా ఉంటామన్న మంత్రి
- 5 ఎకరాల పొలంతోపాటు ఇంటి నిర్మాణానికి రూ. 50 లక్షలు
- మురళి తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామన్న మంత్రి

న్యూఢిల్లీ : దేశం కోసం ప్రాణాలర్పించిన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లితండాకు చెందిన వీరజవాన్ మురళీ నాయక్ భౌతిక కాయానికి మంత్రి నారా లోకేశ్ నివాళు లు అర్పించారు. అనంతరం మురళీ నాయక్ తల్లిదండ్రులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం అండగా ఉంటుందని ఓదార్చారు. మంత్రి లోకేశ్‌తో పాటు మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, సవిత, ఎంపీ బీకే పార్థసారథి, మాజీ మంత్రులు పల్లె రఘునాథరెడ్డి, కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పల్లె సింధూరారెడ్డి, ఎంఎస్ రాజు, టీడీపీ సీనియర్ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి తదితరులు మురళీ నాయక్‌కు నివాళులు అర్పించారు. కాసేపట్లో అధికార లాంఛనాలతో మురళీ నాయక్ అంత్యక్రియలను ప్రభుత్వం నిర్వహించనుంది.

# పీవోకే విషయంలో ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదు

**పీఓకే పాక్ అప్పగించాల్సిందే, ఆపరేషన్ సింధూర్ ముగియలేదు**



కాల్పుల విరమణ తరువాత పాక్ నుంచి ఒక్క సారి కాల్పులు జరిగితే.. దానికి పది రెట్లు తీవ్రంగా బదులు ఇవ్వాలని సూచించారు. ఒక్క తూటా పేలినా.. క్షిపణి తో సమాధానం ఇవ్వాలన్నారు. అదే సమయంలో పీఓకే పైనా మోదీ స్పందించారు. పీఓకే ను భారత్ కు పాక్ అప్పగించటం మినహా మరో గత్యంతరం లేదన్నారు. ఈ విషయంలో ఎవరి మధ్య వర్తిత్వం తమకు అవసరం లేదన్నారు.

ఢిల్లీ: పీవోకేపై ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ విషయంలో తమ వైఖరిని ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చుకునేది లేదని తేల్చి చెప్పారు.. పీవోకేను మాకు అప్పగించడం తప్ప పాక్‌కు వేరే మార్గం లేదన్నారు మోదీ. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియ లేదని, పాక్ కాల్పులు జరిపితే భారత్ దాడులు చేయడం ఖాయమన్నారు.. 'వాళ్లు (పాక్) ఒక్క తూటా పేలిస్తే.. మీరు క్షిపణితో దాడి చేయండి' అంటూ

- ఉగ్రవాదం పాక్ వీడేవరకు తమ పోరాటం ఆగదని స్పష్టం
- కాల్పుల విరమణ నిర్ణయం తరువాత ప్రధాని మోదీ త్రివిధ దళాలతో కీలక భేటీ
- పాక్ ఏమైనా దుశ్చర్యలకు పాల్పడితే ఆపరేషన్ సిందూర్ సిద్ధంగానే ఉందనే సంకేతాలిచ్చింది

త్రివిధ దళాలకు మోదీ ఫ్రీ హ్యాండ్ ఇచ్చారు. రేపు పాకిస్తాన్‌తో చర్చల వేళ భారత్ వైఖరి ఏమిటో ప్రధాని మోదీ ఒక్కరోజు ముందుగానే ప్రపంచానికి తేల్చి చెప్పారు.పీవోకే విషయంలో అవసరమైతే తాను మధ్యవర్తిత్వం మిగతా.. 2లో

## రావల్పిండిలోనూ మన సైన్యం కదం తొక్కింది: రాజ్ నాథ్ సింగ్



- పాక్, పీఓకేలోని ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా దాడులు
- పౌరులకు హాని కలిగించలేదన్న రాజ్ నాథ్
- ఉగ్రవాదంపై భారత దృఢ వైఖరికి నిదర్శనమన్న రాజ్‌నాథ్
- లక్నోలో బ్రహ్మోస్ ఇంటిగ్రేషన్, టెస్టింగ్ కేంద్రం ప్రారంభం

న్యూఢిల్లీ : భారత సాయుధ బలగాలు కేవలం పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లోని ఉగ్ర స్థావరాల పైనే కాకుండా, పాకిస్థాన్ సైనిక ప్రధాన కార్యా లయం ఉన్న రావల్పిండిలోని కీలక సైనిక స్థావ రాలపై కూడా దాడులు చేసి తమ పోరాట పటి మను చూపాయని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సంచలన ప్రకటన చేశారు. లక్నోలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రహ్మోస్ ఇంటిగ్రేషన్ మరియు టెస్టింగ్ ఫెసిలిటీ సెంటర్‌ను వర్చువల్‌గా ప్రారంభిస్తూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

## జగన్ పాలనలో మద్యపాన సంబంధ లివర్ జబ్బులు రెట్టింపయ్యాయి: నిపుణుల కమిటీ నివేదిక

- ఆరోగ్యశ్రీ డేటాలో ఆందోళనకర వాస్తవాలు
- పెరిగిన కాలేయ వ్యాధుల బాధితులు
- 2019-24 మధ్య కాలంలో
- 100 శాతం పెరిగిన లివర్ జబ్బులు
- 892 శాతం పెరిగిన నరాల వ్యాధులు



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో (2019-2024) మద్యపాన సంబంధిత కాలేయ వ్యాధుల బారిన పడిన వారి సంఖ్య అంతకు ముందు ఐదేళ్లతో పోలిస్తే రెట్టింపు అయినట్లు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ తేల్చింది. ఆరోగ్యశ్రీ పథకం కింద నమోదైన గణాంకాలను విశ్లేషించిన ఈ కమిటీ, కాలేయ వ్యాధులతో పాటు నరాల సంబంధిత సమస్యలు కూడా గణనీయంగా పెరిగాయని తన నివేదికలో పేర్కొంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఏర్పాటు చేసిన త్రిసభ్య నిపుణుల కమిటీ, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న అల్పాదాయ వర్గాల ఆరోగ్య సమాచారాన్ని లోతుగా పరిశీలించింది. ఈ విశ్లేషణలో, 2014-19 మధ్య కాలంలో 14,026గా ఉన్న మిగతా.. 2లో

## బ్రహ్మోస్ సత్తా ఏంటో పాకిస్థాన్‌ను అడగండి



- లక్నోలో రూ.300 కోట్లతో నిర్మించిన బ్రహ్మోస్ క్షిపణి ఉత్పత్తి యూనిట్ ప్రారంభం
- ఉగ్రవాదానికి దాని భాషలోనే సమాధానం చెప్పాలని వ్యాఖ్య
- ప్రధాని మోదీ నాయకత్వంలో ఉగ్రవాదంపై పోరాటానికి ఏకతాటిపై నిలవాలని పిలుపు
- బ్రహ్మోస్ క్షిపణి శక్తి ఏంటో పాకిస్థాన్‌ను అడిగి తెలుసుకోమన్న యూపీ సీఎం యోగి
- 'ఆపరేషన్ సిందూర్' విజయం బ్రహ్మోస్ సత్తాను ప్రపంచానికి చూపిందని ప్రశంస

న్యూఢిల్లీ : భారతదేశపు అమ్ములపొదిలోని బ్రహ్మోస్ క్షిపణి శక్తి సామర్థ్యాలు ఎలాంటివో పాకిస్థాన్‌ను అడిగితే తెలుస్తుందని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల జరిగిన మిగతా.. 2లో

## రోదసి నుంచి డేగ కన్ను... భారత నిఘా సామర్థ్యానికి కొత్త బలం: మే 18న ఇస్రో 'రిశాట్-1బి' ప్రయోగం

మొదటి పేజి తరువాయి

ఇది దేశ రక్షణ రంగానికి కీలక ముందడుగుగా భావిస్తున్నారు. రిశాట్-1బి ఉపగ్రహంలో అత్యాధునిక సి-బ్యాండ్ సింథటిక్ అపెర్చర్ రాడార్ (%యూా=%) వ్యవస్థను అమర్చారు. దీని ప్రత్యేకత ఏమిటంటే, వర్షం, దట్టమైన పొగమంచు, మేఘాలు అడ్డుగా ఉన్నా లేదా చిమ్మచీకటిలోనైనా భూమి ఉపరితలాన్ని హై-రిజల్యూషన్ చిత్రాలను తీయగలదు. సాధారణంగా ఆప్టికల్ కెమెరా ఆధారిత ఉపగ్రహాలు ప్రతికూల వాతావరణంలో లేదా రాత్రి సమయాల్లో చిత్రాలను స్పష్టంగా నమోదు చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొంటాయి. కానీ, రిశాట్-1బి ఈ పరిమితులను అధిగమించి నిరంతరాయ నిఘాకు వీలు కల్పిస్తుంది. ఇటీవలే జరిగిన 'ఆపరేషన్ సిందూర్' తర్వాత కొద్ది రోజులకే ఈ ప్రయోగం జరుగుతుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, పాకిస్థాన్, చైనా వంటి దేశాలతో ఉన్న సున్నితమైన సరిహద్దు ప్రాంతాలను పర్యవేక్షించడంలోనూ, దేశ విశాలమైన తీరప్రాంతాన్ని కాపాడటంలోనూ ఇది రక్షణ దళాలకు అమూల్యమైన సహకారం అందించనుంది. ముఖ్యంగా రక్షణ ప్రయోజనాలకు రిశాట్-1బి రాడార్ సాంకేతికత చాలా కీలకం. శత్రువుల కదలికలను పసిగట్టడం, చొరబాట్లను గుర్తించడం, ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలకు మద్దతు ఇవ్వడం వంటి వాటికి నిరంతరాయంగా, విశ్వసనీయమైన నిఘా సమాచారాన్ని అందించగలదని వారు తెలిపారు. సైనిక పరికరాల తరలింపు వల్ల భూమిపై మట్టిలో కలిగే స్వల్ప కదలికలు, కొత్తగా వెలిసిన శిబిరాలు లేదా వాహనాల రాకపోకలు వంటి అతి చిన్న మార్పులను కూడా ఈ హై-రిజల్యూషన్ రాడార్ చిత్రాలు పసిగట్టగలవు. సాంప్రదాయ నిఘా వ్యవస్థలు కొన్నిసార్లు వీటిని గుర్తించలేకపోవచ్చు. గతంలో బాలాకోట్ దాడుల వంటి కీలక ఆపరేషన్లలో ఉపయోగించిన రిశాట్ సిరీస్ ఉపగ్రహాలకు ఇది మరింత అధునాతనమైన వెర్షన్ (కొనసాగింపు) అని ఇస్రో వర్గాలు పేర్కొన్నాయి. ఉగ్రవాదులు సరిహద్దు దాటి దేశంలోకి చొరబడేందుకు ప్రయత్నించే అనుమానాస్పద కదలికలను రిశాట్-1బి మరింత కచ్చితత్వంతో గుర్తించి, ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్లలో కీలక పాత్ర పోషించగలదని భావిస్తున్నారు. ఈ ఉపగ్రహంలో ఐదు విభిన్న ఇమేజింగ్ మోడ్‌లు ఉన్నాయి. అత్యంత చిన్న వస్తువులను కూడా గుర్తించగల అల్ట్రా-హై-రిజల్యూషన్ ఇమేజింగ్ నుంచి, విశాలమైన ప్రాంతాలను పర్యవేక్షించడానికి ఉపయోగపడే బ్రాడర్ స్కాన్స్ వరకు దీని పరిధి విస్తరించి ఉంటుంది. ఈ వైవిధ్యం వల్ల సైనిక అవసరాలతో పాటు వ్యవసాయం, అటవీ సంపద పర్యవేక్షణ, నేలలో తేమ శాతం అంచనా, భూగర్భ శాస్త్ర అధ్యయనాలు, వరదల సమయంలో సహాయక చర్యలు వంటి పౌర ప్రయోజనాలకు కూడా ఈ ఉపగ్రహాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవచ్చు. రిశాట్-1బి ఉపగ్రహం, గతంలో ప్రయోగించిన రిశాట్-1 ఉపగ్రహానికి కొనసాగింపుగా, దాదాపు అదే తరహా కాన్ఫిగరేషన్‌తో రూపుదిద్దుకుంది. ఇది ఇప్పటికే సేవలందిస్తున్న రిసోర్స్‌శాట్, కార్టోశాట్, రిశాట్-2బి సిరీస్ వంటి ఇతర భూ పరిశీలన ఉపగ్రహాల నుంచి వచ్చే డేటాను పూర్తిచేస్తూ, ఒక సమగ్రమైన భూ పరిశీలన నెట్‌వర్క్‌ను నిర్మించడంలో కీలక భూమిక పోషిస్తుందని శాస్త్రవేత్తలు వివరించారు. ఇది భారతదేశపు 'ఆకాశంలో కన్ను'గా నిఘా సామర్థ్యాన్ని గణనీయంగా పెంచనుంది.

## యూపీలో దారుణం.. కారులో బాలికపై గ్యాంగ్ రేప్

మొదటి పేజి తరువాయి

పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. మంగళవారం సాయంత్రం గ్రేటర్ నోయిడాకు చెందిన సందీప్, అమిత్, ఘజియాబాద్ కు చెందిన గౌరవ్ అనే ముగ్గురు వ్యక్తులు ఓ యువతిని, మరో బాలికను ఉద్యోగం ఇప్పిస్తామని, లక్నోలో దింపుతామని నమ్మించి తమ కారులో ఎక్కించుకున్నారు. మార్గమధ్యలో బీర్ తాగుతూ యువతితో గొడవపడ్డారు. ఈ క్రమంలో మీరట్ జిల్లా సమీపంలో యువతిని కారులోంచి బయటకు తోసివేశారు. తీవ్రగాయాలపాలైన ఆమె ఆ తర్వాత మరణించింది.అనంతరం కారులోనే బాలికపై ముగ్గురు నిందితులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. సుమారు 100 కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత బులంద్‌షహర్ జిల్లాలోని ఖుర్జా వద్ద బాలిక తప్పించుకుని పోలీసులకు సమాచారం అందించింది. వెంటనే స్పందించిన పోలీసులు అలీగఢ్-బులంద్‌షహర్ హైవేపై నిందితుల కారును అడ్డగించారు. ఈ క్రమంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో గౌరవ్, సందీప్ కాళ్లకు బుల్లెట్ గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి రెండు పిస్టళ్లు, బుల్లెట్లు, ఖాళీ కాట్రిడ్జ్‌లను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ ఘటనపై ఖుర్జా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## కాల్పుల విరమణను మొదట ట్రంప్ ప్రకటించారు... దీనిపై చర్చించాలి: ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ లేఖ

మొదటి పేజి తరువాయి

తక్షణమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం వారు వేర్వేరుగా ప్రధానికి లేఖలు రాశారు. కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం ప్రకటించిన మరుసటి రోజే విపక్ష నేతలు ఈ డిమాండ్ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని మొదటగా ప్రకటించారు అనే అంశాన్ని రాహుల్ తన లేఖలో ప్రత్యేకంగా ప్రస్తావించారు."ప్రియమైన ప్రధానమంత్రి గారూ, పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదట ప్రకటించిన కాల్పుల విరమణ ఒప్పందం వంటి అంశాలపై చర్చించడానికి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలన్న ప్రతిపక్షాల ఏకగ్రీవ అభ్యర్థనను పునరుద్ఘాటిస్తున్నాను. ప్రజలు, వారి ప్రతినిధులు ఈ విషయాలపై చర్చించడం చాలా ముఖ్యం. రాబోయే సవాళ్లను ఎదుర్కోవడంలో మనందరి సామూహిక సంకల్పాన్ని ప్రదర్శించడానికి కూడా ఇది ఒక అవకాశంగా ఉపయోగపడుతుంది. ఈ డిమాండ్‌ను మీరు తీవ్రంగా, వేగంగా పరిశీలిస్తారని విశ్వసిస్తున్నాను" అని రాహుల్ గాంధీ తన లేఖలో పేర్కొన్నారు.అటు, తాను గత ఏప్రిల్ 28న కూడా పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరిన విషయాన్ని మల్లికార్జున ఖర్గే తన లేఖలో గుర్తు చేశారు. "తాజా పరిణామాల దృష్ట్యా, పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, మొదట వాషింగ్టన్ డీసీ నుంచి, ఆ తర్వాత భారత్, పాకిస్థాన్ ప్రభుత్వాల నుంచి వెలువడిన కాల్పుల విరమణ ప్రకటనలపై చర్చించడానికి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలన్న అన్ని ప్రతిపక్ష పార్టీల ఏకగ్రీవ అభ్యర్థనను లోక్‌సభ ప్రతిపక్ష నేత ఇప్పటికే మీకు తెలియజేశారు. రాజ్యసభ ప్రతిపక్ష నేతగా నేను ఈ అభ్యర్థనకు మద్దతు ఇస్తున్నాను. మీరు అంగీకరిస్తారని నమ్ముతున్నాను" అని ఖర్గే పేర్కొన్నారు. ఇదిలావుండగా, ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరిన నేపథ్యంలో, అమెరికా మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్‌లు కాల్పుల విరమణకు అంగీకరించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శనివారం ప్రకటించడం గమనార్హం. "అమెరికా మధ్యవర్తిత్వంతో సుదీర్ఘ చర్చల అనంతరం భారత్, పాకిస్థాన్‌లు తక్షణమే పూర్తిస్థాయి కాల్పుల విరమణకు అంగీకరించాయని ప్రకటించడానికి సంతోషిస్తున్నాను. ఇరు దేశాలు విజ్ఞత ప్రదర్శించినందుకు అభినందనలు" అని ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో పోస్ట్ చేశారు. అనంతరం అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా ఈ విషయాన్ని ధృవీకరిస్తూ, ఇరు దేశాల నాయకత్వాలను అభినందించారు. అయితే కాల్పుల విరమణ ప్రకటనల్లో భారత్ ఎక్కడా ట్రంప్ పేరును గానీ, అమెరికాను గానీ ప్రస్తావించకపోవడం గమనార్హం.

## నీటి హక్కులను ఆంధ్రాకు తాకట్టు పెట్టి, రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు...

మొదటి పేజి తరువాయి

సమైక్య పాలనలో నీటి దోపిడికి కాంగ్రెస్ నేతలు నోరు మెదపలేదని, కానీ ఇప్పుడు తెలంగాణ హక్కులను ఆంధ్రాకు తాకట్టు పెట్టే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ 90% పనులను పూర్తి చేసిన సీతారామ ప్రాజెక్టును కాంగ్రెస్ పార్టీ కోర్టు కేసులతో అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. "ఉత్తమ్ కుమార్ రెడ్డికి కనీస అవగాహన లేకుండా అనుమతుల్లేవంటూ మాట్లాడడం దుర్మార్గం," అని హరీష్ రావు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ సాగునీటి రంగంలో బీఆర్ఎస్ విజయాలను తాము సాధించినవిగా చూపించుకోవడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. "తెలంగాణకు సాగునీటి విషయంలో 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన అన్యాయం చేస్తే, బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ళ పాలనలో విజయ బావుటా ఎగురవేసింది," అని హరీష్ రావు స్పష్టం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, నీటి వినియోగంలో సమర్థతను సాధించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.

## ఈడీ తరహాలో ఆస్తులను ప్రభుత్వానికి అటాచ్ చేస్తాం.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ సీరియస్ వార్నింగ్!

మొదటి పేజి తరువాయి

నాంపల్లి ఏసీజే ప్రత్యేక కోర్టులో.. హైడ్రా కేసులను విచారణ చేస్తారని వివరించారు. కబ్జా చేసినట్టు నిరూపణ అయితే జైలు శిక్ష పడుతుందని.. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. దయతో వ్యవహరించాలి.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మే 8వ తేదీన హైదరాబాద్‌లో మొట్టమొదటి హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించారు. దీన్ని ముఖ్యంగా చెరువులు, పార్కులు, ప్రభుత్వ ఆస్తులు వంటి ముఖ్యమైన ప్రభుత్వ భూములను పరిరక్షించడానికి ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'పేద, బలహీన వర్గాల పట్ల మానవత్వం, దయతో వ్యవహరించాలి. అదే సమయంలో నీటి వనరులు, ప్రభుత్వ భూములపై అనధికారిక ఆక్రమణలను తొలగించాలి. పేదలకు సంబంధించిన కేసులను ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలి' అని సీఎం సూచించారు. హైడ్రా కోసం వాహనాలు.. హైడ్రా సిబ్బంది వినియోగం కోసం కొత్త వాహనాలను కూడా ముఖ్యమంత్రి ప్రారంభించారు. వీటిలో డీసీఎంలు, స్కార్పియో కార్లు, బైక్‌లు ఉన్నాయి. హైడ్రా కేవలం కూల్చివేతల సంస్థ కాదని, చట్టవిరుద్ధమైన ఆక్రమణల వల్ల నాలాలు మూసుకుపోవడం, స్వల్ప వర్షాలకే వరదలు రావడం వంటి సమస్యలను నివారించడానికి, ప్రజల ఆస్తులను రక్షించడానికి ఏర్పాటు చేసినట్టు ముఖ్యమంత్రి వివరించారు. విపత్తు నిర్వహణ.. హైదరాబాద్ నగరంలో వరదలు, అగ్ని ప్రమాదాలు వంటి విపత్తుల సమయంలో ప్రజలు, ఆస్తులను రక్షించడానికి హైడ్రా త్వరగా స్పందిస్తుందని అధికారులు చెబుతున్నారు. ఎన్డీఆర్ఎఫ్, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ (ఎస్డీఎంఏ) వంటి ఇతర ఏజెన్సీలతో సమన్వయం చేసుకుంటుంది. భవిష్యత్తులో సంభవించే విపత్తులను అంచనా వేయడానికి రిస్క్ అసెస్‌మెంట్ డేటాబేస్‌ను కూడా హైడ్రా నిర్వహిస్తుంది. కూల్చివేతలే కాదు.. నీటి నిలుపుదల, రోడ్లు దెబ్బతినడం, ఇతర విపత్తుల సమయంలోనూ హైడ్రా యాక్టివ్‌గా ఉంటుంది. ఆయా సమయాల్లో ట్రాఫిక్‌ను నియంత్రించడానికి.. ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుంటుంది. తద్వారా ట్రాఫిక్ జామ్‌లను తగ్గించి, రాకపోకలకు అంతరాయం లేకుండా చూస్తుంది. హైడ్రా కేవలం కూల్చివేతలకే పరిమితం అని చాలామంది ప్రచారం చేస్తున్నారని.. కానీ హైడ్రా అనేక విధులు నిర్వర్తిస్తోందని అధికారులు వివరిస్తున్నారు.

# తెలంగాణ ఎప్ సెట్-2025 ఫలితాలు విడుదల...

మొదటి పేజి తరువాయి

నంద్యాల జిల్లా కోనాపురం నివాసి ఉడగండ్ల రామ్‌చరణ్‌రెడ్డి ద్వితీయ ర్యాంకు, విజయనగరం జిల్లాకు చెందిన హేమసాయి సూర్యకార్తీక్ తృతీయ ర్యాంకును కైవసం చేసుకున్నారని అధికారులు తెలిపారు.ఇక తెలంగాణ విద్యార్థుల్లో, హైదరాబాద్‌లోని నాచారానికి చెందిన మెండె లక్ష్మీభార్గవ్ నాలుగో ర్యాంకు సాధించారు. మాదాపూర్‌కు చెందిన మంత్రిరెడ్డి వెంకట గణేశ్ రాయల్ ఐదో ర్యాంకు, సుంకర సాయి రిశాంత్‌రెడ్డి ఆరో ర్యాంకు, రష్మిత్ బండారి ఏడో ర్యాంకు పొందారు. బడంగ్‌పేట్‌కు చెందిన బనిబ్రత మాజీ ఎనిమిదో ర్యాంకు, హైదరాబాద్ వాసి కొత్త ధనుష్‌రెడ్డి తొమ్మిదో ర్యాంకు, మేడ్చల్‌కు చెందిన కొమ్మ కార్తీక్ పదో ర్యాంకు సాధించినట్లు అధికారులు వివరించారు.అగ్రికల్చర్ మరియు ఫార్మా విభాగంలోనూ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ విభాగంలో మేడ్చల్‌కు చెందిన సాకేత్‌రెడ్డి మొదటి ర్యాంకును సొంతం చేసుకున్నారు. కరీంనగర్‌కు చెందిన సబ్బాని లలిత్ వరేణ్య రెండో ర్యాంకు సాధించగా, వరంగల్‌కు చెందిన అక్షిత్ మూడో ర్యాంకు పొందారు. కొత్తకోట (వనపర్తి) వాసి సాయినాథ్ నాలుగో ర్యాంకు, మాదాపూర్‌కు చెందిన బ్రాహ్మణి ఐదో ర్యాంకు, కూకట్‌పల్లికి చెందిన గుమ్మడిదల తేజస్ ఆరో ర్యాంకు, నిజాంపేటకు చెందిన అఖిరానందన్‌రెడ్డి ఏడో ర్యాంకు, సరూర్‌నగర్ వాసి భానుప్రకాశ్‌రెడ్డి ఎనిమిదో ర్యాంకు, హైదర్‌గూడకు చెందిన శామ్యూల్ సాత్విక్ తొమ్మిదో ర్యాంకు, బాలాపూర్‌కు చెందిన అద్దుల శశికరణ్‌రెడ్డి పదో ర్యాంకు సాధించినట్లు అధికారులు వెల్లడించారు.



బాలికలదే పైచేయి - ఉత్తీర్ణత శాతం వివరాలు:

ఇంజినీరింగ్ స్ట్రీమ్ ఫలితాలను చూస్తే... 2,20, 326 మంది దరఖాస్తు చేసుకోగా..2,07, 190 మంది హాజరయ్యారు. వీరిలో 1,51, 779 క్వాలిఫై కాగా... ఉత్తీర్ణత శాతం 73.26గా నమోదైంది. బాలికలు 65, 120 మంది ఉత్తీరులు కాగా... 86,659 మంది బాలురులు క్వాలిఫై అయ్యారు. బాలిక ఉత్తీర్ణత శాతం 73.88గా ఉండగా%ొ% బాలురది 72.79 శాతంగా నమోదైంది. అగ్రికల్చర్ స్ట్రీమ్ ఫలితాలను చూస్తే... మొత్తం 81198 మంది విద్యార్థులు హాజరుకాగా...71309 మంది క్వాలిఫై అయ్యారు. ఈ ఏడాది 87.82 ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఇందులో బాలికలు 88.32 శాతం, బాలురు 86.29 శాతం ఉన్నారు.

**అగ్రికల్చర్ స్ట్రీమ్ వివరాలు :**

అగ్రికల్చర్ స్ట్రీమ్ ఫలితాలను చూస్తే... మొత్తం 81198 మంది విద్యార్థులు హాజరుకాగా...71309 మంది క్వాలిఫై అయ్యారు. ఈ ఏడాది 87.82 ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఇందులో బాలికలు 88.32 శాతం, బాలురు 86.29 శాతం ఉన్నారు.

ఇంజినీరింగ్ స్ట్రీమ్ ఉత్తీర్ణత శాతం :- ఇంజినీరింగ్ స్ట్రీమ్ ఫలితాలను చూస్తే... 2,20, 326 మంది దరఖాస్తు చేసుకోగా..2,07, 190 మంది హాజరయ్యారు. వీరిలో 1,51, 779 క్వాలిఫై కాగా... ఉత్తీర్ణత శాతం 73.26గా నమోదైంది. బాలికలు 65, 120 మంది ఉత్తీరులు కాగా... 86,659 మంది బాలురులు క్వాలిఫై అయ్యారు.

ఏపీ విద్యార్థికి టాప్ ర్యాంక్ :- ఇంజినీరింగ్ స్ట్రీమ్ ఫలితాల్లో ఏపీకి చెందిన భరత్ చంద్ర సత్తా చాటాడు. 150కిపైగా మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచాడు. ఇక మూడో ర్యాంక్ కూడా ఏపీకి(విజయనగరం) చెందిన సూర్య కార్తీక్ సొంతం చేసుకున్నాడు. ఇక రెండో ర్యాంక్ కృష్ణారెడ్డికి(రంగారెడ్డి జిల్లా) దక్కింది.

అగ్రికల్చర్ స్ట్రీమ్ ర్యాంకర్లు :- సాకేత్ రెడ్డి - 141 మార్కులు,లలిత్ - 140,,అక్షిత్ - 140,,సాయిచందర్ - 138,,బ్రహ్మణి - 138,,తేజాస్ - 137,,అకీరానంద్ రెడ్డి - 137,భాను ప్రకాశ్ రెడ్డి - 136,,సాత్వీక్ - 136,,శివా రెడ్డి - 136,,

ఇంజినీరింగ్ స్ట్రీమ్ ర్యాంకర్లు :- భరత్ చంద్ర - 150 మార్కులు,,కృష్ణా రెడ్డి - 148 మార్కుల,,హామే సాయి సూర్య కార్తీక్ - 147,,భార్గవ్ మెండే - 146,,వెంకట గణేశ్ - 144,సాయి రిశాంత్ రెడ్డి - 143,,రిష్మిత్ బండారి - 142,బని బ్రతా మాజీ - 141కొత్త ధనుష్ రెడ్డి - 140 మార్కులు,శ్రీ కార్తీక్ - 138

## జగన్ పాలనలో మద్యపాన సంబంధ లివర్ జబ్బులు రెట్టింపయ్యాయి: నిపుణుల కమిటీ నివేదిక

మొదటి పేజి తరువాయి

మద్యపాన సంబంధిత కాలేయ వ్యాధి కేసులు, 2019-24 నాటికి 29,369కి చేరాయని, అంటే ఏకంగా 100 శాతం పెరుగుదల నమోదైందని కమిటీ తన నివేదికలో స్పష్టం చేసింది. ఇదే కాలంలో, మద్యపానం వల్ల తలెత్తే నరాల సంబంధిత రుగ్మతల కేసులు కూడా ఆందోళనకర స్థాయిలో పెరిగాయి. 2014-19 మధ్య 1,276గా ఉన్న ఈ కేసులు, 2019-24 నాటికి 12,663కు చేరాయని, ఇది 892 శాతం పెరుగుదల అని నివేదిక పేర్కొంది. కాలేయం, కిడ్నీ, మానసిక ఆరోగ్యం, నరాల వ్యాధులు అనే నాలుగు విభాగాల్లో అసాధారణ పెరుగుదల ఉన్నట్లు కమిటీ గుర్తించింది. ఈ గణాంకాలపై రాష్ట్ర ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి స్పందిస్తూ, "2014-19తో పోలిస్తే 2019-24 మధ్య కాలంలో కాలేయ, నరాల సంబంధిత రోగుల సంఖ్యలో అనూహ్యమైన పెరుగుదలను మేము గుర్తించాం" అని తెలిపారు. ఈ నివేదికలోని అంశాలను మరింత లోతుగా అధ్యయనం చేసి, నివారణ చర్యలను సిఫార్సు చేసేందుకు జాతీయ, అంతర్జాతీయ నిపుణులతో ఒక సలహా మండలిని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

మద్యం వ్యాపారంలో అవకతవకలపై దర్యాప్తు :

మద్యం వ్యాపారంలో జరిగిన అవకతవకలపై అధి కారులు దృష్టి సారించారు. రాష్ట్రంలో "చౌక రకం, నాణ్యత తక్కువగా ఉండే అవకాశం ఉన్న మద్యం" విక్ర యం జరగడం వల్లే కాలేయ, కిడ్నీ సంబంధిత వ్యాధులు పెరిగి ఉండవచ్చని అధికారులు అనుమా నిస్తు న్నారు. ఈ క్రమంలోనే, రాష్ట్ర ఆర్థిక నేరాల విభాగం (సీఐడీ) 2024లో నమోదు చేసిన ప్రథమ సమా చార నివేదిక (ఎఫ్ఐఆర్) ఆధారంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసింది. కొనుగోలు ఉత్తర్వులను తారుమారు చేయడం, దేశవ్యాప్తంగా పేరున్న మద్యం బ్రాం డ్లను తొలగించి, వైసీపీ అనుబంధ సంస్థలతో సంబంధం ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న స్థానిక బ్రాం డ్లను ప్రవేశపెట్టడం వంటి అవకతవకలపై దర్యాప్తు అధికారులు విచారణ జరుపుతున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోని మద్యం దుకాణాల్లో నిల్వలు ఉన్నప్పటికీ, ప్రజాదరణ పొందిన బ్రాండ్లను ఉద్దేశపూర్వకంగా అందు బాటులో ఉంచలేదని, ఆంధ్ర గోల్డ్ విస్కీ, గుడ్ ఫ్రెండ్స్ విస్కీ, దేర్ హౌస్ బ్రాందీ, ఛాంపియన్ స్పెషల్ విస్కీ, హార్ట్స్ డిజైర్ విస్కీ వంటి కొత్త, స్థానికంగా ఉత్పత్తి అయిన బ్రాండ్లను నియంత్రణ పరిమితులకు మించి ప్రోత్స హించారని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తన మధ్యంతర నివేదికలో ఆరోపించినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో రాష్ట్రంలో మద్యపాన విధానాలు, వాటి పర్యవసానాలపై విస్తృత చర్చ జరు గుతోంది.

## పీవోకే విషయంలో ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదు

మొదటి పేజి తరువాయి

వహిస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో మోదీ వ్యాఖ్యలు మరింత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అసలు పీవోకే విషయంలో తమకు ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని, దానిని పాక్ తమకు అప్పగించడం తప్పితే మరో మార్గం లేదని మోదీ వ్యాఖ్యానిండంతో ట్రంప్ దీనికి మధ్యవర్తిత్వం వహించాల్సిన అవసరం లేదనే విషయాన్ని మోదీ సూటిగా చెప్పేశారు.ఆపరేషన్ సిందూర్‌పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్, ఎన్ఎస్ఏ అజిత్ దోవల్,సీడీఎస్‌తో పాటు త్రివిధ దళాదిపతులు హాజరయ్యారు.ఈ సమావేశంలో ప్రధాని మోదీ పీవోకే విషయంలో ప్రపంచ దేశాలకు ఓ సందేశాన్ని పంపించారు. అదే సమయంలో పాక్‌కు గట్టిగా బదులివ్వాలని త్రివిధ దళాలకు ఆదేశాలివ్వడం సంచలనంగా మారిందికాగా, భారత్, పాకిస్తాన్‌ల మధ్య చోటు చేసుకున్న ఉద్రిక్తతలు. ఆపై చోటు చేసుకున్న కాల్పుల విరమణ అంగీకారంతో పరిస్థితులు సద్దుమణిగాయి.పాకిస్తాన్ కాళ్ల బేరానికి డైరెక్ట్‌గా భారత్‌ను ఆశ్రయించకపోయినా అమెరికా అడ్డం పెట్టుకుని కాల్పుల విరమణకు వచ్చారన్నది జగమెరిగిన సత్యం. భారత్, పాక్‌లు కాల్పుల విరమణకు అంగీకారం అంటూ ముందుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించడమే ఇందుకు ఉదాహరణ. ఇక్కడ యుద్ధానికి కాలుదువ్వింది పాకిస్తాన్.. అసలు కాల్పులకు పాల్పడుతోంది ఎవరు?. అది పాకిస్తాన్ కాదా?. అందుకు పహల్గామ్ ఘటన సాక్ష్యం కాదా?. మరి కాల్పుల విరమణ అనేది ఇక్కడ కేవలం పాకిస్థాన్‌కే వర్తిస్తుందనేది ప్రపంచానికి అంతటికీ అర్థమైంది. అయితే కాల్పులు విరమణ అంగీకారం అన్న మూడు గంటల వ్యవధిలోనే పాక్ మళ్లీ దానిని ఉల్లంఘించి భారత్ పై కాల్పులకు దిగింది. దీన్ని సమర్థవంతంగా తిప్పి కొట్టిన భారత్.. పాకిస్తాన్ దుస్సాహసాన్ని మళ్లీ ప్రపంచం ముందు ఉంచకల్గింది. ఈ పరిస్థితుల నడుమ దాయాది పాకిస్తాన్‌ను అంత త్వరగా నమ్మలేమన్నది కూడా తేలిపోయింది. అయితే ఈ పరిస్థితుల నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్‌ను భారత్ కొనసాగించనుంది. ఈ విషయాన్ని భారత ఆర్మీ స్పష్టం చేసింది కూడా. పాక్ ఏమైనా దుశ్చర్యలకు పాల్పడితే ఆపరేషన్ సిందూర్ సిద్ధంగానే ఉందనే సంకేతాలిచ్చింది భారత్. ప్రధాని మోదీ సంచలన ప్రకటన చేసారు. పాక్ తో కొనసాగుతున్న ఉద్రిక్తతల వేళ కాల్పుల విరమణ నిర్ణయం తరువాత ప్రధాని మోదీ త్రివిధ దళాలతో కీలక భేటీ నిర్వహించారు. అమెరికా జోక్యంతో కాల్పుల విరమణ జరిగిన వేళ.. కాశ్మీర్ పైన ప్రధాని తమ వైఖరి తేల్చి చెప్పారు. కాశ్మీర్ విషయంలో అమెరికా మధ్య వర్తిత్వం పైన ట్రంప్ ప్రస్తావన చేయటంతో.. కాశ్మీర్ అంశంలో ఎవరి జోక్యం అవసరం లేదని.. పీఓకే ను పాక్ తమకు అప్పగించాల్సిందేనని కుండ బద్దలు కొట్టారు. అదే విధంగా పాక్ ఒక్క సారి కాల్పులు జరిపినా.. తీవ్రంగా స్పందించాలని త్రివిధ దళాలకు ప్రధాని మోదీ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రధాని మోదీ త్రివిధ దళాల అధిపతులతో సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. (సోమవారం) రెండు దేశాల సైనికాధికారుల చర్చల వేళ ప్రధాని మోదీ తమ విధానం తేల్చి చెప్పారు. ఉగ్రవాదం పాక్ వీడేవరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేసారు. అదే విధంగా ఆపరేషన్ సింధూర్ ముగియ లేదని ప్రధాని మోదీ స్పష్టం చేసారు. కాల్పుల విరమణ తరువాత పాక్ నుంచి ఒక్క సారి కాల్పులు జరిగితే.. దానికి పది రెట్లు తీవ్రంగా బదులు ఇవ్వాలని సూచించారు. ఒక్క తూటా పేలినా.. క్షిపణి తో సమాధానం ఇవ్వాలన్నారు. అదే సమయంలో పీఓకే పైనా మోదీ స్పందించారు. పీఓకే ను భారత్ కు పాక్ అప్పగించటం మినహా మరో గత్యంతరం లేదన్నారు. ఈ విషయంలో ఎవరి మధ్య వర్తిత్వం తమకు అవసరం లేదన్నారు. పాక్ లోని ఉగ్రవాదులను తమకు అప్పగించాల్సిందేనని ప్రధాని తేల్చి చెప్పారు. ఆపరేషన్ సింధూర్.. పాక్ డ్రోన్లతో దాడి.. భారత్ తిప్పి కొట్టిన తరువాత రెండు దేశాల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ సమయంలోనే రావాల్పిండిలోని పాక్ సైనిక స్థావరాలను భారత్ సైన్యం నేలమట్టం చేసింది. దీంతో, అమెరికా జోక్యంతో రెండు దేశాలు కాల్పుల విరమణ కు అంగీకరించాయి. కాగా.. రేపు రెండు దేశాల డీజీఎంఓ ల మధ్య చర్చలు జరగనున్నాయి. ఈ సమయంలో భారత్ వైఖరి పైన ప్రధాని మోదీ స్పష్ట ఇచ్చారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ విషయంలో రెండో ఆలోచన లేదని తేల్చి చెప్పారు. పాక్ ఎలాంటి దుస్సాహసానికి దిగినా.. తీవ్ర స్థాయిలో సమాధానం ఇవ్వాలని స్పష్టం చేసారు. పీఓకే విషయంలో భారత్ వైఖరి ఎప్పుడూ ఒకే విధంగా ఉందని ప్రధాని గుర్తు చేసారు. పీఓకే తో పాటుగా ఉగ్రవాదులను అప్పగించే విషయంలో పాక్ సానుకూలంగా స్పందించటం పైనే భారత్ నిర్ణయం ఉంటుందని ప్రధాని మోదీ తేల్చి చెప్పారు.

## కుల గణన మీద అనుమానాలు ఉంటే నివృత్తి చేయడానికి సిద్ధంగా ఉన్నాం

మొదటి పేజి తరువాయి

తెలంగాణలో మాత్రం చైతన్యంతో పాటు చట్ట రూపం కూడా తీసుకొచ్చాం," అని మంత్రి పేర్కొన్నారు. బీజేపీపై తీవ్ర విమర్శలు చేస్తూ, "కుల గణనకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టుకు అఫిడవిట్ వేసిన చరిత్ర బీజేపీదే," అన్నారు. మహారాష్ట్రలో బీసీ గణన చేపట్టడంతో అక్కడి ప్రభుత్వాన్ని బీజేపీ కూల్చిందని, అలాగే బీహార్, జార?ండ్‌లోనూ కులగణన చేపట్టిన ప్రభుత్వాలను రాజకీయంగా భూస్థాపితం చేశారని ఆరోపించారు. బీజేపీ నేత లక్ష్మణ్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన మంత్రి, బీసీలను ముఖ్యమైన పదవుల నుంచి తివాచీకి నెట్టిన బీజేపీకి ఇప్పుడు బీసీ సంక్షేమంపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించే చట్టాన్ని తెలంగాణ ప్రభుత్వం తీసుకురావడం దేశానికి రోల్ మోడల్‌గా మారిందని తెలిపారు. తెలంగాణలో చేసిన కుల గణనను కేంద్రం కూడా పాటించాల్సి వస్తోంది. రాష్ట్ర బీజేపీ నేతలు ఈ చట్టాన్ని ఆమోదించి బీసీలకు న్యాయం చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం అని మంత్రి స్పష్టం చేశారు.

## బ్రహ్మోస్ సత్తా ఏంటో పాకిస్థాన్‌ను అడగండి

మొదటి పేజి తరువాయి

'ఆపరేషన్ సిందూర్' ద్వారా బ్రహ్మోస్ క్షిపణి తన ప్రతాపాన్ని ప్రపంచానికి చాటిచెప్పిందని ఆయన కొనియాడారు. లక్నోలోని ఉత్తర ప్రదేశ్ డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి ఉత్పత్తి కేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ, 'ఆపరేషన్ సిందూర్' విజయం సాధించినందుకు భారత సాయుధ దళాలు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లకు ఉత్తర ప్రదేశ్ ప్రజల తరఫున అభినందనలు తెలియజేస్తున్నాను" అని అన్నారు. "ఆపరేషన్ సిందూర్ సమయంలో మీరు బ్రహ్మోస్ క్షిపణి యొక్క ఒక గ్లింప్స్ చూసి ఉండవచ్చు. ఒకవేళ చూడకపోతే, బ్రహ్మోస్ క్షిపణి శక్తి గురించి పాకిస్థాన్ వాళ్లను అడగండి. ఇకపై ఎలాంటి ఉగ్రవాద చర్య జరిగినా దాన్ని యుద్ధ చర్యగా పరిగణిస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు" అంటూ యోగి గట్టిగా హెచ్చరించారు.ఉత్తరప్రదేశ్‌ను రక్షణ ఉత్పత్తుల హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న ప్రధాని మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ నూతన కేంద్రంలో ఏటా 80 నుంచి 100 బ్రహ్మోస్ క్షిపణులను ఉత్పత్తి చేయనున్నారు. ఇది దేశీయ రక్షణ మౌలిక సదుపాయాలకు కీలక చేర్పు అని ఆయన అభివర్ణించారు.ఉగ్రవాదంపై భారత్ వైఖరిని పునరుద్ఘాటిస్తూ, "ఉగ్రవాద సమస్యను పూర్తిగా అణిచివేసే వరకు దానికి పరిష్కారం లభించదు. ఇందుకోసం ప్రధాని మోదీ నాయకత్వంలో మనమందరం ఏకతాటిపై నిలబడి పోరాడాలి. ఉగ్రవాదం ప్రేమ భాషను ఎప్పటికీ అర్థం చేసుకోలేదు. దానికి దాని భాషలోనే సమాధానం చెప్పాలి. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా భారత్ యావత్ ప్రపంచానికి ఒక సందేశాన్ని ఇచ్చింది" అని యోగి స్పష్టం చేశారు.భారత డీఆర్‌డీఓ, రష్యాకు చెందిన ఎన్‌పీఓ మషినోస్ట్రోయేనియా సంయుక్తంగా అభివృద్ధి చేసిన బ్రహ్మోస్ క్షిపణి 290 నుంచి 400 కిలోమీటర్ల పరిధిని కలిగి ఉండి, మాక్ 2.8 వేగాన్ని అందుకోగలదు. దీన్ని భూమి, సముద్రం, గగనతలం నుంచి ప్రయోగించవచ్చు. కాగా, లక్నో యూనిట్‌లో ఏరోస్పేస్ ఇంటిగ్రేషన్ అండ్ టెస్టింగ్ సెంటర్ కూడా ఉంది. ఇక్కడ ఏటా 100 నుంచి 150 నెక్స్ట్ జనరేషన్ బ్రహ్మోస్ క్షిపణులు తయారు కానున్నాయి. ఇవి ప్రస్తుత క్షిపణుల కంటే తేలికగా ఉండి, మరింత ఎక్కువ దూరం లక్ష్యాలను ఛేదించగలవు.

## రావల్పిండిలోనూ మన సైన్యం కదం తొక్కింది: రాజ్ నాథ్ సింగ్

మొదటి పేజి తరువాయి

పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' వివరాలను ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు."ఉగ్రవాదంపై భారత ప్రభుత్వ దృఢ సంకల్పానికి, మన సాయుధ బలగాల అపార శక్తిసామర్థ్యాలకు 'ఆపరేషన్ సిందూర్' నిలువెత్తు నిదర్శనం. ఉరి దాడుల అనంతరం సర్జికల్ స్ట్రైక్స్, పుల్వామా ఉగ్రదాడి తర్వాత వైమానిక దాడుల మాదిరిగానే, పహల్గామ్ ఘటన అనంతరం 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించబోమని ప్రపంచానికి స్పష్టం చేశాం" అని రాజ్‌నాథ్ సింగ్ ఉద్ఘాటించారు. పాకిస్థాన్, పీఓకేలోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయని, సాధారణ పౌరులకు ఎలాంటి హాని కలగకుండా అత్యంత జాగ్రత్తలు తీసుకున్నామని ఆయన వివరించారు.అయితే, పాకిస్థాన్ దీనికి భిన్నంగా వ్యవహరించిందని, మతపరమైన ప్రదేశాలతో సహా భారతీయ పౌర ప్రాంతాలపై దాడులకు తెగబడిందని ఆయన ఆరోపించారు. "ఇటువంటి దుశ్చర్యలకు ప్రతిగా మన సాయుధ బలగాలు అద్భుతమైన ధైర్యసాహసాలు, వ్యూహాత్మక సంయమనం ప్రదర్శించాయి. శత్రువులకు గట్టి గుణపాఠం చెబుతూ, పాకిస్థాన్ సైనిక ప్రధాన కార్యాలయం ఉన్న రావల్పిండితో సహా పలు పాకిస్థానీ సైనిక స్థావరాలపై దాడులు చేసి దీటుగా స్పందించాయి" అని ఆయన గర్వంగా ప్రకటించారు. ఈ చర్యలతో సరిహద్దులకు ఆవల ఉగ్రవాదులకు సురక్షిత స్థావరాలు లేవనే బలమైన, స్పష్టమైన సందేశాన్ని భారత్ పంపిందని రక్షణ మంత్రి పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో నవభారతం సరిహద్దులకు ఇరువైపులా నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటోందని, ఉగ్రవాదంపై పోరులో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని ఆయన పునరుద్ఘాటించారు

# మురళీ నాయక్‌కు నివాళులు

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణాలర్పించిన వీరజవాన్ మురళీ నాయక్ కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. దేశ సరిహద్దుల్లో పాకి స్థాన్‌తో పోరాడుతూ.. మురళీ నాయక్ వీరమరణం పొందారని అన్నారు. మురళి చిన్నప్పటి నుంచి సైని కుడు కావాలని కలలు కన్నారని పేర్కొన్నారు. తాను చనిపోతే జాతీయ జెండా కప్పుకునే చనిపోతానని మురళీ నాయక్ అన్నారని చెప్పారు. సరిహద్దుల్లో సైనికుల త్యాగాల వల్లే మనం సురక్షితంగా ఉండగలు గుతు న్నామని పేర్కొన్నారు. చిన్నవయసులోనే అగ్నివీర్ మురళీ నాయక్ చనిపోవడం బాధాకరమని అన్నా రు. మురళీనాయక్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.50 లక్షల పరిహారం ఇవ్వనున్నట్టు ప్రక టిం చారు. అలాగే, 5 ఎకరాల పొలంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు 300 గజాల ఇంటి స్థలం కేటా యిం చనున్నట్టు తెలిపారు. వీరజవాన్ మురళీనాయక్ తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం కూడా ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు.

## జవాన్ మురళి నాయక్ లాంటి వీరులను కన్న తల్లులకు.. ఈ మదర్స్ డే అంకితం..



ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మదర్స్ డే సందర్భంగా ప్రతి తల్లికి మాతృదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత్ పాక్ వార్ లో తెలుగు జవాన్ మురళీ నాయక్ తో పాటు మరో ఇద్దరు వీరమరణం పొందారు. ఏపీ(%ూ్రా%)లోని సత్యసాయి జిల్లా కల్లితండాకు చెందిన మురళీ నాయక్ జమ్మూ కశ్మీరులోని %ూాజ% వద్ద పాకిస్తాన్ తో జరిగిన ఎదురు కాల్పుల్లో ప్రాణాలు విడిచాడు. జవాన్ మురళి నాయక్ లాంటి వీరులను కన్న తల్లులకు.. ఈ మదర్స్ డే అంకితం చేశారు షర్మిల. షర్మిల మాట్లాడుతూ.. జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ.. మాతృభూమి రక్షణ కోసం అసువులు బాసిన.. జవాన్ మురళి నాయక్ లాంటి వీరులను కన్న తల్లులకు.. మన దేశ రక్షణ కోసం.. కన్నప్రేమను పణంగా పెట్టిన వీరమాతలకు.. ఈ మదర్స్ డే అంకితమన్నారు. ఈ దేశ ముద్దుబిడ్డలు మన సైనికులు.. ఇలాంటి రక్షకులకు జన్మనిచ్చిన ప్రతి తల్లికి మాతృదినోత్సవ శుభాకాంక్షలు.. యుద్ధభూమిలో బిడ్డను కోల్పోయిన దుఃఖాన్ని దిగమింగుతూ.. దేశం కోసం ప్రాణత్యాగం చేశాడనే గర్వాన్ని చూపే.. అమ్మ గురించి ఎంత చెప్పినా తక్కువే.. మనిషి జన్మకు, గమనానికి మూలం అమ్మ.. ఈ సృష్టిలో అమ్మ ప్రేమకు సమానమైనది మరొకటి లేదు.. అమ్మ ప్రేమ, దీవెనలే మనకు కొండంత అండ అని తెలిపారు.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

సంపాదకీయం

## ఎట్టకేలకు స్వేచ్ఛా వాణిజ్యం

### (విశ్లేషణ)

భారత్-బ్రిటన్‌ల మధ్య ప్రస్తుత వాణిజ్యాన్ని అనేక రెట్లు పెంచగలదని భావిస్తున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై రెండు దేశాలూ గురువారం ఒక అంగీకారానికి రావటం ద్వైపాక్షిక వాణిజ్యంలో కీలక మలుపు. త్వరలో న్యూఢిల్లీలో రెండు దేశాల ప్రధానులూ సమావేశమై లాంఛనంగా ఈ ఒప్పందాన్ని ఖరారు చేసుకుంటారు. వివిధ అంశాలపై ఇద్దరి దృక్పథాలూ వేర్వేరు కావటం, ఇద్దరూ పట్టువిడుపులు ప్రదర్శించకపోవటం తదితర కారణాల వల్ల ఒప్పందంపై మూడేళ్లుగా ఎడతెగని చర్చలు సాగాయి. వాస్తవానికి ఇరు దేశాల వాణిజ్యమూ 2004 నుంచి ఊపందుకుంది.ముఖ్యంగా ఔషధాలు, దుస్తులు, వాహనాల విడిభాగాలూ, సర్వీసు రంగాల్లో మన దేశం నుంచి బ్రిటన్‌కెళ్లే ఎగు మతుల పరిమాణం బాగా పెరిగింది. అదే సమయంలో బ్రిటన్‌నుంచి మన దిగుమతులు కూడా చెప్పుకోదగ్గ స్థాయికి విస్తరించాయి. నిరుటి గణాంకాల ప్రకారం బ్రిటన్ మన నుంచి 3,300 కోట్ల డాలర్ల మేర దిగుమతులు చేసుకుంటుండగా, బ్రిటన్‌కు మన ఎగుమతులు 2,300 కోట్ల డాలర్ల వరకూ వున్నాయి. ఈ వాణిజ్యాన్ని మరింత విస్తరించుకోవటానికీ, సరుకుల నాణ్యతను పెంచటా నికీ ఈ ఒప్పందం మార్గ నిర్దేశం చేయబోతోంది. ఒప్పందం అమల్లోకి రాగానే 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యం 12,000 కోట్ల డాలర్లకు చేరుతుందని ఇరు దేశాలూ అంచనా వేస్తున్నాయి.యూరోపియన్ యూనియన్ (ఈయూ) నుంచి బయటికొచ్చినప్పటి నుంచీ కష్టాలు పడు తున్న బ్రిటన్‌ను గోరుచుట్టుపై రోకటి పోటులా కరోనా మహమ్మారి కాటేసింది. దాంతో అంతంత మాత్రంగా వున్న ఆర్థిక పరిస్థితి మరింత దిగజారింది. ఈయూ సభ్యదేశంగా ఆ ప్రాంత దేశాలకు ఎలాంటి అవరోధాలూ లేకుండా సాగిపోయిన ఎగుమతులు ఇప్పుడు ఎన్నో సమస్యల్ని ఎదుర్కొనాల్సి వస్తోంది. ఈయూ నుంచి వెలుపలకు రావటంవల్ల 2022 మధ్యకల్లా ఉత్పాదకత 5.5 శాతం మేర తగ్గింది.ఇక అప్పటి నుంచీ వాణిజ్యాన్ని మెరుగుపరుచుకోవటానికి గల అవకాశాల అన్వేషణ ఎక్కువైంది. ముఖ్యంగా చురుకైన ఆర్థిక వ్యవస్థలతో ఒప్పందాలు కుదిరితే పరిస్థితి మెరుగవుతుందని అక్కడి ప్రభుత్వం భావిస్తోంది. భారత్ ఇప్పటికే ప్రపంచంలో అయిదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. 2028 నాటికి మూడో స్థానానికి ఎగబాకవచ్చున్న అంచనాలున్నాయి.అయితే కుదరబోయే ఈ ఒప్పందంపై రెండు దేశాల్లోనూ సహజంగానే విమర్శలున్నాయి. బ్రిటన్ కార్మికవర్గ ప్రయోజనాలను ప్రభుత్వం భారత్‌కు తాకట్టు పెట్టిందని అక్కడి విపక్షాల ఆరో పణ. ముఖ్యంగా స్వల్పకాలిక వీసాలపై బ్రిటన్ వచ్చే భారతీయ కార్మికులకూ, వారి యాజమాన్యా లకూ జాతీయ బీమా సంస్థ ఎన్ఐసీకి చేసే చెల్లింపుల నుంచి మూడేళ్లపాటు మినహాయింపు ఇవ్వ టాన్ని ప్రశ్నిస్తున్నాయి. ఈ రాయితీ వల్ల బ్రిటన్ ఖజానా ఏటా పది లక్షల పౌండ్ల ఆదాయం నష్ట పోతుందనీ, ఈ వెసులుబాటు వినియోగించుకోవటానికి కంపెనీలు భారతీయ కార్మికులకు అధికంగా అవకాశాలిస్తాయనీ, దాంతో ఇక్కడివారి ఉపాధి దెబ్బతింటుందనీ వారి వాదన.ఇది కేవలం తాత్కాలిక ఉద్యోగాలకే వర్తిస్తుందని, బయటివారికి శాశ్వత ఉద్యోగాలిచ్చే అవకాశం ఉండబోదని ప్రభుత్వ జవాబు. ఇప్పటికే అమెరికా, కెనడా, జపాన్‌లతో సహా 50 దేశాలకు ఇదే తరహా వెసులు బాట్లు ఇస్తుండగా భారత్‌తో కుదిరే ఒప్పందం వల్లే ఏదో జరిగిపోతుందని ఎలా అంటారని ప్రశ్నిస్తోంది. నిజానికి భారత్‌కు ఎన్ఐసీ వెసులుబాటు ఇవ్వకూడదని బ్రిటన్ భావించటం వల్లే ఒప్పందంపై ప్రతిష్టంభన ఏర్పడింది. మన దేశంలో సైతం ఈ మాదిరి ఒప్పందాలపై వ్యతిరేకత వుంది.ఎఫ్‌టీఏల వల్ల మన ఎగుమతులకన్నా అటునుంచి దిగుమతులు పెరుగుతాయనీ, అవి స్థానిక ఉత్పత్తులను దెబ్బతీస్తాయనీ విమర్శకుల వాదన. పర్యవసానంగా ఏర్పడే వాణిజ్యలోటు దేశ ప్రయోజనాలను దెబ్బతీస్తుందని వారి విమర్శ. అలాగే ఈ ఎఫ్‌టీఏల వల్ల ఔషధ పేటెంట్లు, డేటా వినియోగం వంటి అంశాల్లో దేశీయ పరిశ్రమలకు అన్యాయం జరుగుతుందన్న ఆరోపణ మొదటి నుంచీ వుంది. ముఖ్యంగా జెనెరిక్ ఔషధ పరిశ్రమ దెబ్బతిని సాధారణ జనం నష్టపోతారన్న విమర్శ. అక్కడి ఉత్పత్తులతో పోటీపడటం మనవాళ్లకు కష్టమవుతుందన్న వాదన సరేసరి.స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల నష్టాలున్నట్టే లాభాలూ వుంటాయి. ఉదాహరణకు మన జౌళి ఉత్పత్తులు, దుస్తులపై బ్రిటన్‌లో ఇంతవరకూ 12 శాతం సుంకాలుండేవి. ఒప్పందం అమల్లోకొస్తే ఆ బెడద వుండదు. బ్రిటన్ మార్కెట్లలో మనతో పోటీపడే చైనాకు ఇది సమస్యాత్మకం. మన దుస్తులపై సుంకాలు పెంచుతామని అమెరికా బెదిరిస్తున్న వర్తమానంలో ఇది మనకు కలిసొచ్చే అంశం. బ్రిటన్‌కు దుస్తులు, తెరలు, దుప్పట్లు వగైరాల ఎగుమతులు కనీసం 4 శాతం వరకూ పెరు గుతాయని అంచనా. అదే సమయంలో బ్రిటన్ కార్లు, విస్కీ, వైద్య ఉపకరణాలు వగైరాలు చవగ్గా లభిస్తాయి.ఉదాహరణకు ఇప్పుడు రూ. 5,000 పలికే విస్కీ ధర రూ. 3,500కు పడిపోతుంది. రాగల పదేళ్లలో మరింత తగ్గుతుంది. ఇది ఇక్కడి మద్యం పరిశ్రమకు చేటు కలిగించేదే. కార్ల పరిశ్రమలకూ జరిగేది ఇదే. ప్రస్తుతం బ్రిటన్ తయారీ కార్లపై వంద శాతం సుంకాలు విధిస్తున్నారు. అవి కాస్తా పది శాతానికి పడిపోతాయి. గ్రామీణ, పట్టణప్రాంతాల్లోని చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు గిరాకీ పెరుగుతుందని వాణిజ్య నిపుణుల భావన. లక్షలమందికి ఉపాధి కల్పిస్తున్న ఈ రంగాలు ఎగుమతులు విస్తరిస్తే మరింతగా ఎదుగుతాయని వారంటున్నారు. ఐటీ రంగానికి కూడా ఇది వర్తిస్తుంది. ఏటా బ్రిటన్ ఐటీ సంస్థల్లో కనీసం 60,000 మంది నిపుణులకు అవకాశాలు లభిస్తా యని చెబుతున్నారు. అయితే లాభనష్టాలేమిటో ఒప్పందంపై సంతకాలయ్యాకే తెలుస్తుంది.

## మే 6 వైమానిక దాడి నుండి విరమణ వరకు..

# ‘యుద్ధం’లో భారత్ ఏం సాధించింది?

జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సింధూర్ మొదలుపెట్టినప్పటీ నుంచి కాల్పుల విరమణ ఒప్పందానికి ఇరుదేశాలు ఓకే చెప్పేవరకూ బోర్డర్ దద్దరిల్లింది. ఇరుదేశాలు ఒకరిపై మరొకరు బాంబులు, మిస్సైళ్లతో దాడులకు తెగబడ్డారు. డ్రోన్లతోనూ విరుచుకుపడ్డారు. దీంతో సరిహద్దు ప్రాంతాలు శకలాల దిబ్బలుగా మారిపోయాయి. చివరికి శనివారం(మే 10) సాయంత్రం నాటికి అధికారిక నిర్ణయం వెలువడింది.



అన్ని రకాల దాడులు ఆగిపోయాయా?

కాల్పుల విరమణ, అంటే ప్రస్తుతానికి యుద్ధం ముగిసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ట్వీట్ నుండి మీడియాకు ఈ సమాచారం అందింది. దీనిని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ధృవీకరించారు. దీని ప్రకారం, పాకిస్తాన్ కాల్పుల విరమణకు చొరవ తీసుకుంది. మే 6వ తేదీ తెల్లవారుజామున 1.30 గంటల నుండి మూడున్నర రోజుల పాటు కొనసాగిన సైనిక చర్యలో భారతదేశం ఏమి సాధించిందో.. ఈ పరిస్థితిలో కాల్పుల విరమణ అంటే ఏమిటో తెలుసుకుందాం. కాల్పుల విరమణ.., ఇది ఏ యుద్ధంలోనైనా విజయం, ఓటమి తర్వాత మూడవ పదం. ఇది యుద్ధాన్ని ముగించింది. భారతదేశం-పాకిస్తాన్ మధ్య యుద్ధం తీవ్రతరం అవుతున్న 86వ గంటలో ఈ మూడవ పదం కాల్పుల విరమణ ఉద్భవించింది. దీని అర్థం ఇప్పుడు డ్రోన్లు ఎగరవు, క్షిపణులు ప్రయోగించడం ఉండదు. యుద్ధ విమానాలు గర్జించవు, నేల నుండి దాడులు కూడా పూర్తిగా ఆగిపోతాయి. యుద్ధానికి సంబంధించి రెండు ప్రసిద్ధ సూక్తులు ఉన్నాయి. అన్నింటిలో మొదటిది, కొన్నిసార్లు మనం శాంతి కోసం యుద్ధాలు చేయాల్సి ఉంటుంది. రెండవది, యుద్ధం లేకుండా శాంతిని నెలకొల్పగలిగితే, అది అందరికీ మేలు చేస్తుంది. పాకిస్తాన్‌పై భారతదేశం జరిపిన వైమానిక దాడి యుద్ధం గురించి మొదటి సామెతకు అనుగుణంగా ఉంది. అంటే భారతదేశ శాంతికి భంగం కలిగిస్తున్న పాకిస్తాన్‌లో దాక్కున్న ఉగ్రవాదులను నిర్మూలించడం.

పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారం

ఏప్రిల్ 22న పహల్గామ్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదులు 26 మంది పర్యాటకులను హతమార్చినందుకు ప్రతీకారంగా భారతదేశం ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్ వల్ల జరిగిన విధ్వంసాన్ని ప్రపంచం చూసింది. గత 10 సంవత్సరాలలో భారత సైన్యం చేసిన మూడవ దాడి ఇది. దీనిలో పాకిస్తాన్‌లో నివసిస్తున్న ఉగ్రవాదులు వారి ఇళ్లలోకి చొరబడి చంపేసింది. భారతదేశం మూడవసారి మరింత ఖచ్చితంగా చెప్పాలంటే, మొదటి రెండు దాడుల కంటే ప్రాణాంతకమైన దాడిని నిర్వహించింది. తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను నాశనం చేస్తున్నప్పుడు పాకిస్తాన్ నిఘా సంస్థలు, రాడార్లు, మొత్తం రక్షణ వ్యవస్థ గమనిస్తూనే ఉన్నాయి. ఇందులో మరణించిన వారి సంఖ్య గురించి పాకిస్తాన్ భిన్నమైన వాదనలు చేస్తూనే ఉంది. కానీ శనివారం పాకిస్తాన్ ఏజెన్సీలు విడుదల చేసిన జాబితా పహల్గామ్‌లో మరణించిన 26 మంది పర్యాటకుల హత్యకు భారత సైన్యం కనీసం ప్రతీకారం తీర్చుకుందని స్పష్టం చేసింది.

భారత దెబ్బకు వణికిన పాకిస్తాన్

ఈ దాడి భారతదేశ నంబర్ 1 శత్రువు మసూద్ అజార్‌ను బయటపెట్టింది. భారత సైన్యం ఒకే దాడిలో అతని కుటుంబాన్ని మొత్తాన్ని నాశనం చేసింది. పాకిస్తాన్ స్థావరాలపై వైమానిక దాడి తర్వాత, భారత సైన్యం ఈ దాడి ఉగ్రవాదుల రహస్య స్థావరాలపై మాత్రమే అని చెబుతోంది. దీని ఉద్దేశ్యం సైనిక లేదా ప్రభుత్వ సంస్థలను లక్ష్యంగా చేసుకోవడం లేదా రెచ్చగొట్టడం కాదని భారత ప్రభుత్వం పదే పదే స్పష్టం చేస్తూ వస్తోంది. కానీ పాకిస్తాన్ దీనిని తన సరిహద్దు ప్రాంతాన్ని ఉల్లంఘించినట్లుగా భావించి, భారతదేశ సరిహద్దు ప్రాంతాల్లోని నివాస ప్రాంతాలపై కాల్పులు జరపడం ప్రారంభించింది. దీని తరువాత భారత సైన్యం ఎదురుదాడి ప్రారంభించింది.

ప్రస్తుతానికి కాల్పుల విరమణతో ముగిసినప్పటికీ, 86 గంటల యుద్ధంలో భారతదేశం ఇంకా ఏమి సాధించింది. తన కుటుంబాన్ని కోల్పోయిన తర్వాత, ఉగ్రవాది మసూద్ అజార్ ఇలా అన్నాడు, ‘విచారం లేదు, భయం లేదు. నేను కూడా చనిపోయిన 14 మందిలో భాగం అయి ఉంటే బాగుండేదని కోరుకుంటున్నాను. బహవల్పూర్ మర్కజ్‌పై దాడి తర్వాత వేదనతో విలవిలలాడుతున్న జైష్-ఎ-మొహమ్మద్ చీఫ్ మసూద్ అజార్ చేసిన ఈ ప్రకటన, ఈ ఆపరేషన్‌లో భారతదేశం ఎంత పెద్ద విజయాన్ని సాధించిందో చూపించడానికి సరిపోతుంది.

భారత్ ముందు మోకరిల్లిన ప్రథమ శత్రువు

ఆ దాడిలో, మసూద్ భార్య, సోదరి, పిల్లలు, నలుగురు సన్నిహితులు సహా 14 మంది మరణించారు. ఈ షాక్ తర్వాత, మసూద్ అజార్ మానసిక స్థితి బాగా లేదని చెబుతున్నారు. ఈ సంఘటనలో, పాకిస్తాన్ సైన్యం ఒక ముఖం కూడా తెరపైకి వచ్చింది దీనిని వారు తరచుగా తెరవెనుక దాచి ఉంచారు. అది ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడం కోసమే. ఈ దాడిలో కనీసం 5 మంది భారత వ్యతిరేక ప్రధాన ఉగ్రవాదులు ఉన్నారు. కానీ పాకిస్తాన్ సైన్యం వారి మృతదేహాలను జెండాలో చుట్టి ప్రభుత్వ గౌరవాలను ఇచ్చింది. శనివారం కాల్పుల విరమణకు కొద్దిసేపటి ముందు పాకిస్తాన్ ఏజెన్సీలు ఆ ఐదుగురు ఉగ్రవాదుల జాబితాను వెల్లడించింది.

వైమానిక దాడిలో ఐదుగురు ఉగ్రవాదులు హతం

చనిపోయిన ఉగ్రవాదుల జాబితాలో అతిపెద్ద పేరు ముదస్సర్ ఖాన్ అలియాస్ అబూ జుందాల్. అతను మురిడ్కేలోని మర్కజ్ తైబాపై జరిగిన దాడిలో మరణించిన లష్కరే తోయిబా ఉగ్రవాది. ఈ ఉగ్రవాది మర్కజ్ తైబాకు బాధ్యత వహించాడు. అంటే, ఈ ఉగ్రవాద కర్మాగారానికి ప్రిన్సిపాల్. తదుపరి ఉగ్రవాది హాఫీజ్ ముహమ్మద్ జలీల్. జైషే మహ్మద్ కు చెందిన ఈ ఉగ్రవాది మౌలానా మసూద్ అజార్ పెద్ద బావమరిది.బహవల్పూర్‌లోని మర్కజ్ సుభాన్ అల్లాహ్‌పై జరిగిన దాడిలో అతను మరణించాడు. జలీల్ మర్కజ్‌కు బాధ్యత వహించాడు. వైమానిక దాడిలో మరణించిన మూడవ ఉగ్రవాది మహ్మద్ యూసుఫ్ అజార్. అతనికి జైషే మహ్మద్‌తో సంబంధం ఉంది. అతను మసూద్ అజార్ కు బావమరిది కూడా.జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన అనేక ఉగ్రవాద దాడులకు అజార్ బాధ్యత వహించాడు. %×జ%-814 హైజాక్ కేసులో కూడా వాంటెడ్‌గా ఉన్నాడు. కానీ భారతదేశం దీనికి లెక్క తేల్చింది. భారత దాడిలో హతమైన నాల్గవ ఉగ్రవాది ఖలీద్. ఈ లష్కరే ఉగ్రవాది జమ్మూ కాశ్మీర్‌లో అనేక ఉగ్రవాద దాడులకు బాధ్యత వహించాడు. అతని అంత్యక్రియలకు పాకిస్తాన్ సైన్యానికి చెందిన అనేక మంది అధికారులు కూడా హాజరయ్యారు. ఈ ఉగ్రవాదికి నివాళులర్పించడానికి ఫైసలాబాద్ డిప్యూటీ కమిషనర్ కూడా వచ్చారు.మరణించిన ఉగ్రవాదుల జాబితాలో ఐదవ పేరు మొహమ్మద్ హసన్ ఖాన్. హసన్ ఖాన్ పేరుమోసిన ఉగ్రవాది ముఫ్తీ అస్గర్ ఖాన్ కుమారుడు. జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన అనేక ఉగ్రవాద దాడులకు అతను ప్రధాన సూత్రధారి.

దుష్ప్రచారం పని చేయలేదు..!

ఈ వైమానిక దాడి తర్వాత, పాకిస్తాన్ ప్రతీకార దాడులు ప్రారంభించింది. మొదట కాశ్మీర్ సరిహద్దు సైనిక పోస్టులు, నివాస ప్రాంతాలలో, తరువాత పంజాబ్ నుండి గుజరాత్ వరకు మొత్తం పశ్చిమ సరిహద్దులో అలజడి చెలరేగింది. దీని తరువాత భారత సైన్యం బలమైన ప్రతీకార చర్యను ప్రారంభించింది. దాడులకు సంబంధించిన ఈ వివరాలన్నీ పాకిస్తాన్ ఓటమిని చవిచూడాల్సిన కాల్పుల విరమణ ప్రకటనకు ముందు నాటివి. తన భారత డ్రోన్ శక్తి, %వా%-400 వంటి బలమైన వైమానిక రక్షణ వ్యవస్థ ముందు, పాకిస్తాన్ బాంబులు, క్షిపణులు గాలిలోనే బూడిదగా మారుతాయని భారతదేశం వారికి గుర్తు చేసింది. అప్పుడు పాకిస్తాన్ సైన్యం వివిధ రకాల పుకార్లు, ప్రచారాలను ఆశ్రయించడం ప్రారంభించింది. %వా%-400 నాశనంతో, మీడియాలో అనేక ఇతర వాదనలు వెలువడటం ప్రారంభించాయి. కానీ ఇక్కడ కూడా పాకిస్థాన్ వక్రబుద్ధి బయటపడింది. సరే, ఇప్పుడు యుద్ధం గురించి చర్చ ముగిసింది. ప్రస్తుతం రెండు దేశాలలో కాల్పుల విరమణకు సంబంధించి వ్యూహం సిద్ధం అవుతోంది. తదుపరి సమావేశం మే 12 మధ్యాహ్నం జరుగుతుంది. ఆ తర్వాతే 86 గంటల పోరాటం తదుపరి రూపం ఏమిటో నిర్ణయించడం జరుగుతుంది.

## బంగ్లాదేశ్‌లో హిందువుల భద్రత గాల్లో దీపమేనా..? అసలు కారణమేంటి..?




భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గాయి. కానీ బంగ్లాదేశ్‌లో మాత్రం ఇంకా టెన్షన్ వాతావరణమే కనిపిస్తోంది. అక్కడ హిందువులే టార్గెట్‌గా ఎటాక్ జరగవచ్చని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఆలయాలే టార్గెట్‌గా అల్లరిమూకలు రెచ్చిపోయే ప్రమాదం ఉందని వార్నింగ్ సైరన్ మోగింది. భద్రతపై బంగ్లాదేశ్ హామీ ఇస్తున్నా.. హిందువుల్లో మాత్రం భయం తగ్గలేదు. కారణమేంటి..? అసలు బంగ్లాదేశ్‌లో హిందువుల భద్రత గాల్లో దీపమేనా..? తెలుసుకుందాం.బంగ్లాదేశ్‌లో హిందువుల భద్రత కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టింది. హిందూ ఆలయాలు, కాలనీల వద్ద పోలీసు బలగాలను మోహరించింది. బంగ్లాదేశ్‌లో హిందూ సమాజం గత కొంతకాలంగా ఆందోళనలో ఉంది. ఇటీవల చిట్టగాంగ్‌లో మూడు ఆలయాలపై దాడులు జరిగాయి. శాంతనేశ్వరి మాతృ ఆలయం, సోనీ ఆలయం, శాంతనేశ్వరి కాళీబరి ఆలయాలను దుండగులు ధ్వంసం చేశారు. ఈ ఘటనలు హిందూ సమాజంలో భయాందోళనలను పెంచాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం భద్రతా చర్యలను కఠినతరం చేసింది.భారత్-పాకిస్తాన్ సరిహద్దులో ఉద్రిక్తతలు తీవ్రమవుతున్నాయి. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత సైన్యం ఆపరేషన్ సింధూర్‌ను చేపట్టింది. పాకిస్తాన్, పీవోకేలోని తొమ్మిది ఉగ్రశిబిరాలపై దాడులు జరిపింది. ఈ పరిణామాలు బంగ్లాదేశ్‌లోనూ ప్రభావం చూపుతున్నాయి. హిందూ సమాజంపై దాడులు పెరిగే అవకాశం ఉందన్న ఆందోళనతో ప్రభుత్వం అప్రమత్తమైంది. ఢాకా పోలీసు హెడ్‌క్వార్టర్స్ నుంచి అన్ని స్టేషన్‌లకు కఠిన ఆదేశాలు జారీ అయ్యాయి. హిందువుల భద్రత, ఆస్తుల రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేసింది. ఆలయాల వద్ద ప్రత్యేక పోలీసు బలగాలను మోహరించారు. హిందూ కాలనీల్లో రాత్రివేళల్లో గస్తీని పెంచారు.బంగ్లాదేశ్‌లో హిందూ సమాజం దాదాపు 8 శాతం ఉంటుంది. వీరిలో ఎక్కువ మంది ఢాకా, చిట్టగాంగ్, ఖుల్నా ప్రాంతాల్లో నివసిస్తారు. ఈ ప్రాంతాల్లో భద్రతా చర్యలను మరింత కఠినతరం చేశారు. ఆలయాల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. స్థానిక పోలీసులతో పాటు పారామిలటరీ బలగాలను కూడా రంగంలోకి దించారు. ఈ నిర్ణయంపై హిందూ సంఘాలు సానుకూలంగా స్పందిస్తున్నాయి.పాకిస్తాన్‌తో సంబంధాలు కలిగిన కొన్ని స్థానిక సంస్థలు హిందువులపై దాడులను ప్రోత్సహిస్తున్నట్టు నిఘా వర్గాలు హెచ్చరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నిర్ణయం వెనుక రాజకీయ ఒత్తిళ్లు కూడా ఉన్నాయి. గతంలో షేక్ హసీనా ప్రభుత్వం పతనం తర్వాత హిందువులపై దాడులు పెరిగాయి. ఆమె ప్రభుత్వం హిందూ సమాజానికి అనుకూలంగా ఉందన్న అభిప్రాయం స్థానికంగా ఉంది. ఆమె పతనం తర్వాత కొన్ని మతోన్మాద గుండాలు హిందూ కుటుంబాలను లక్ష్యంగా దాడులు చేశాయి. ఈ దాడులను అడ్డుకోవడంలో అప్పటి తాత్కాలిక ప్రభుత్వం విఫలమైందన్న విమర్శలు వచ్చాయి. ప్రస్తుత ప్రభుత్వం ఈ తప్పిదాలను సవరించే ప్రయత్నం చేస్తోంది. అంతర్జాతీయ సమాజం, ముఖ్యంగా భారత్ నుంచి వస్తున్న ఒత్తిడి కూడా ఈ నిర్ణయంలో కీలక పాత్ర పోషించింది. బంగ్లాదేశ్ హిందూ బౌద్ధ క్రిస్టియన్ ఐక్య వేదిక ఈ చర్యలను స్వాగతించింది. అయితే, దీర్ఘకాలిక భద్రతా పథకం అవసరమని పేర్కొంది. గతంలో జరిగిన దాడులపై నిందితులను కఠినంగా శిక్షించాలని కోరింది. ఈ డిమాండ్‌కు ప్రభుత్వం స్పందించకపోతే స్థానికంగా ఆందోళనలు తలెత్తే అవకాశం ఉంది. హిందూ సంఘాలు ఈ చర్యల అమలును దగ్గరగా పరిశీలిస్తున్నాయి. అయితే ప్రభుత్వ చర్యలు ఎంతవరకు పటిష్టంగా అమలవుతాయన్నది కీలక ప్రశ్న. గతంలో ఇలాంటి ప్రకటనలు వచ్చినా హిందువులపై దాడులు ఆగలేదు. ఇప్పుడు కూడా బంగ్లాదేశ్ లో ఉన్న హిందూ కుటుంబాలు ఆందోళనలోనే ఉన్నాయి.

## దోస్త్ కాదు దుష్మన్. భారత్‌పై విషం కక్కిన తుర్కియే, డ్రాగన్.. పాక్‌తో టర్కీ, చైనా మధ్య పొత్తేంటి?



మనం ఆపరేషన్ దోస్త్ అంటూ ఆపన్న హస్తం అందిస్తే..వాళ్లు మనకు దుష్మన్లుగా మారారు. చేసిన సాయానికి కృతజ్ఞత చూపకపోయినా పర్వాలేదు. ద్రోహం చేస్తే..! ఇప్పుడదే పని తుర్కియే చేసింది. ఇక చైనా కూడా తన అవసరాలు, ప్రయోజనాల కోసం పాక్‌పై ప్రేమ ఒలకబోస్తోంది. భారత్‌పై విషం కక్కుతోంది. తుర్కియే, చైనాలకు మనం చేతనైనంత ఉపకారం చేశామే కానీ, ఎలాంటి అపకారం చెయ్యలేదు. అయినా ఆ రెండు దేశాలు పాక్‌కి కొమ్ము కాశాయి. 2023లో తుర్కియేలో భారీ భూకంపం సంభవించినపుడు సాయం ప్రకటించిన తొలి దేశం భారత్. ‘ఆపరేషన్ దోస్త్’ పేరిట తుర్కియేకు భారీగా మానవతా సాయాన్ని అందించింది. బాధితులకు ఆహారం, మందులు సరఫరా చేయడానికి ప్రత్యేకంగా కిసాన్ డ్రోన్లను మోదీ ప్రభుత్వం పంపింది. అప్పుడు మనం మానవత్వాన్ని చూపితే దాన్ని మరిచి ఇప్పుడు భారత్‌పై దాడి చెయ్యడానికి పాకిస్తాన్‌కు సోంగర్ డ్రోన్లను పంపింది తుర్కియే. మనం సాయం చేస్తే, మనకు గాయం చేయడానికి చూసింది ఈ విష సర్పం. తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్‌కు భారత్ అంటే నిలువెల్లా ద్వేషం. దాన్ని పలుమార్లు ఆయన బహిరంగంగానే వ్యక్తపరిచారు. పహల్గామ్ ఉగ్రదాడిని మాటమాత్రంగా కూడా ఖండించలేదు ఎర్డోగాన్. ఇక ఇస్లామిక్ దేశాలకు సౌదీ అరేబియా నేతృత్వం వహిస్తోంది. అయితే ఇస్లామిక్ దేశాలకు నేతృత్వం వహించాలని తుర్కియే ఎప్పటినుంచో కలలు కంటోంది. దీనికి సౌదీ అరేబియా అడ్డు రావడం, ఆ దేశంతో మనకు మంచి సంబంధాలు ఉండడంతో భారత్ మీద కూడా ద్వేషం పెంచుకుంది తుర్కియే. ఇక భారతదేశంతో చైనాకు బలమైన వాణిజ్య సంబంధాలు ఉన్నాయి. గత ఏడాది చైనా నుంచి మనం 107 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులు దిగుమతి చేసుకున్నాం. ఆ దేశానికి మనం కేవలం 17 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులు మాత్రమే ఎగుమతి చేశాం. భారత్ నుంచి ఇంత భారీగా వాణిజ్య లబ్ధి పొందుతున్నప్పటికీ, చైనాకు కూడా మనం అంటే నిలువెల్లా ద్వేషమే. అందుకే అవసరమైనప్పుడల్లా పాక్‌కు సాయం చేస్తూ, మనకు గాయం చేయాలని చూస్తుంటుంది. ఇక పాక్‌లో భారీ ఖర్చుతో గ్వదర్ పోర్టును నిర్మించింది డ్రాగన్. చైనా, పాక్ ఎకనామిక్ కారిడార్‌లో ఇది కీలకం. వన్ బెల్ట్, వన్ రోడ్ మెగా ప్రాజెక్టులో భాగం. దీంతో గ్వదర్ పోర్టు కోసం పాక్‌కి చైనా మద్దతు ఇస్తోంది. మరోవైపు శాస్త్ర సాంకేతిక రంగాల్లో చైనాకు దీటుగా మనం ఎదుగుతున్నాం. ఇక సరిహద్దుల్లో మన సైన్యం%ొా%చైనా ఆర్మీకి గతంలో గట్టిగా బుద్ధి చెప్పింది. దీంతో భవిష్యత్తులో భారత్ తమను మించిపోతుందేమోనని చైనా కలవరపడుతోంది. దీంతో పాకిస్తాన్ ద్వారా అడ్డంకులు, ఆటంకాలు కల్పించి, భారత్ ఎదగకుండా చూడాలనేది చైనా ప్లాన్. ఇలా చైనా, టర్కీలు, తమ స్వార్థ ప్రయోజనాల కోసం భారత్‌ను వ్యతిరేకిస్తూ, పాక్‌తో చేతులు కలుపుతున్నాయి.

## ప్రభుత్వ పథకాలపై సారధి కళాబృందం ప్రదర్శన





హైదరాబాద్ (లోకల్ గైడ్)మే 11 రంగారెడ్డి జిల్లా కలెక్టర్ తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ డాక్టర్ వెన్నెల అక్క ఆదేశాలతో, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆధ్వర్యంలో వనస్థలిపురం డివిజన్ ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని దాదాపు అన్ని కాలనీలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆరోగ్యానికి అమలు, సన్న బియ్యం పంపిణీ, భూభారతి పోర్టల్, పరిసరాల పరిశుభ్రత పై వనస్థలిపురం రైతు బజారులో రైతు బజారు అధికారిని సమక్షంలో, రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక సారథి టీం లీడర్ అనిల్ కుమార్ సారధ్యంలో సారథి కళాకారులు అవగాహన కళా ప్రదర్శన ప్రదర్శించారు, ఈ కళా ప్రదర్శన రైతుబజారికి వచ్చి వెళ్లే ప్రజలను చాలా బాగా ఆకట్టుకుంది, ప్రదర్శనలో పాల్గొన్న కళాకారులు, టీం లీడర్ అన్న మళ్లే అనిల్ కుమార్, శ్రీనివాసరాజు, బంధం రాజు, డాక్టర్ లింగా శ్రీనివాస్,నిఖిలేశ్వర్, పేక బాబాజీ, వసంత లక్ష్మి, తాటికొండ సునీత,కరుణ,జ్యోష్న, అమూల్య, అపూర్వ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై అందరికీ అర్థమయ్యే రీతిలో ప్రదర్శించారు.

## లక్ష్మమ్మ కుటుంబాన్ని ఆదుకుంటాం మహేందర్‌రెడ్డి



హైదరాబాద్ (లోకల్ గైడ్) మే 11:పెద్దేముల మండల కేంద్రానికి చెందిన కే.శే. చిట్టెపు ప్రకాష్ రెడ్డి తల్లి చిట్టెపు లక్ష్మమ్మ(95) మృతి చెందిన విషయం తెలిసి వారి కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి . ఆదివారం ఉదయాన్నే లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి తదితరులను ఓదార్చారు. తన ప్రగాఢ సానుభూతిని తెల్పి లక్ష్మమ్మ ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని ఆకాంక్షించారు. సీనియర్ నాయకులు కరణం పురుషోత్తం రావు, విష్ణువర్ధన్ రెడ్డి, డివై నర్సింలు, ఆజం ఖాన్ , సిబ్లీ, బల్వంత్ రెడ్డి, నర్సింలు, ముకుంద రెడ్డి, ఆజం ఖాన్ , జితేందర్ రెడ్డి తదితరులు ఆయనతో ఉన్నారు.



## హైదరాబాద్ సేఫెస్ట్.. మోస్ట్ అట్రాక్టివ్



హైదరాబాద్ (లోకల్ గైడ్) మే11:ప్రపంచానికి శాంతి, ఐక్యత సందేశం ఇచ్చిన ఆరంభ వేడుకలు హైదరాబాద్ దేశంలోనే అత్యంత సురక్షితమైన భద్రమైన నగరమని మరోసారి చాటుకుంది. ఇండియా పాకిస్తాన్ మధ్య అలుముకున్న యుద్ధ వాతావరణంలో శనివారం హైదరాబాద్ లో జరిగిన మిస్ వరల్డ్ 2025 ప్రారంభోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, ప్రశాంతంగా జరిగాయి. ప్రపంచ శాంతికి, ఐక్యతకు మిస్ వరల్డ్ పోటీలు కూడా పాటుపడతాయని నిర్వాహకులు ప్రకటించారు. 110 దేశాల నుంచి వచ్చిన అందాల తారలతో పాటు, విదేశీ అతిథులకు తెలంగాణ ప్రభుత్వం మంచి ఆతిథ్యం తో పాటు, అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు కల్పించింది. ప్రపంచమంతా ఈ ప్రారంభోత్సవ వేడుకలను ఆసక్తిగా తిలకించారు. దేశ విదేశాల్లో ఈ అందాల ఈవెంట్ ను కోట్లాది మంది వీక్షించారు. దాదాపు వెయ్యి మందికిపైగా వివిధ దేశాలకు చెందిన జాతీయ అంతర్జాతీయ మీడియా ప్రతినిధులు ఈ ఈవెంట్ ను నేరుగా లేదా ఆన్లైన్ ద్వారా కవర్ చేశారు. తెలంగాణ బ్రాండ్ ఇమేజీని ఈ వేడుకలు మరోసారి ప్రపంచానికి చాటి చెప్పాయి. ఇక్కడి సంస్కృతి సంప్రదాయాలతో పాటు భౌగోళికంగా, వైవిధ్యంగా హైదరాబాద్ లో ఉన్న పర్యావరణం విదేశీ అతిథులను అమితంగా ఆకట్టుకుంది. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు తోడు పాశ్చాత్య దేశాల కల్చర్ మేలవింపుగా కార్యక్రమం కొనసాగింది.శాంతి భద్రతలకు సురక్షితమైన నగరంగా హైదరాబాద్ మరోసారి దేశంలో మరోసారి తన స్థానాన్ని పదిలపరుచుకుంది. అటు ఐటీ రంగం నుంచి ఇటు అందాల సామ్రాజ్యం వరకు అన్ని రంగాల్లో పెట్టుబడులకు తెలంగాణలోనూ ఉన్న సానుకూల అంశాలు. ఈ అవకాశాలన్నీ నెలరోజుల మిస్ వరల్డ్ వేడుకల ద్వారా ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించన్నాయి.



## ఘనంగా దుడుకు జన్మదిన వేడుకలు



నల్లగొండ (లోకల్ గైడ్) :బీసీ సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మి నారాయణ జన్మదిన వేడుకలను బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మున్న ప్రసన్నకుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి గద్దపాటి నాగరాజు ల ఆధ్వర్యంలో నల్లగొండ లయన్స్ క్లబ్ భవనంలో ఘనంగా నిర్వహించడమైనది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ యువజన సంఘం విద్యార్థి సంఘాల జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ .అరుణ్ కుమార్ , బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు చిర్రా యాదగిరి , బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలా వెంకటేష్ గారు, పిల్లి రామరాజు యాదవ్ గం, చీర పంకజ్ యాదవ్ ,సిరిపోలు వెంకటపతి గం ,చిలువేరు చంద్రయ్య విచ్చేసి దుడుకు లక్ష్మీనారాయణ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి గజమాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ లక్ష్మీనారాయణ అతి సామాన్య కుటుంబం నుంచి వచ్చి బీసీ సంక్షేమ సంఘం లో అంచలంచెలుగా ఎదిగి జిల్లా అధ్యక్షులయ్యారని వారి నాయకత్వంలో నల్లగొండ బీసీ సంక్షేమ సంఘం అభివృద్ధి పథంలో నడుస్తూ బీసీలను చైతన్యవంతం చేయడం కోసం అనేక సభలు సమావేశాలు పోరాటాలు నిర్వహిస్తూ ముందుకెళ్తున్నడని అందుకు లక్ష్మీనారాయణ అందరిని కలుపుకొని ముందుకెళ్తున్నాడని వారు ప్రశంసించారు. గత ఎన్నికలలో దుడుకు లక్ష్మీనారాయణ నాయకత్వంలోని బీసీ సంక్షేమ సంఘం బీసీ అభ్యర్థుల విజయానికి కృషి చేసిందని అలాగే ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో చట్టసభల్లో రిజర్వేషన్లు కూడా సాధిస్తామని వారు పేర్కొన్నారు . అందుకు జిల్లా ప్రజలు దుడుకు లక్ష్మీనారాయణ నాయకత్వంలో ఏకమై ముందుకు సాగాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి వేణు యాదవ్ బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్ ప్రధాన కార్యదర్శి జక్కల శ్రీనివాస్ బీసీ మహిళా సంఘం అధ్యక్షురాలు లక్ష్మి బొల్లెబోయిన గోపాలకృష్ణ యాదవ్ కే పద్మజా ఈ బీసీ చైర్మన్ సత్యనారాయణ కంది సూర్యనారాయణ బొడ్డు కృష్ణమూర్తి అంబటి వెంకన్న పాలడుగు నాగార్జున బోనగిరి దేవేందర్ పంతులు పైడాలు గౌడ్ పుట్ట వెంకన్న గౌడ్ ఆ మంచి అంజయ్య దూదిగామ స్వామి అక్కినపల్లి లక్ష్మయ్య గుండె వెంకటేశ్వర్లు కర్నాటి విజయకుమార్ వల్ల శ్రీనివాస్ తాళ్ల భద్రయ్య కుమ్మరి కుంట అరవింద్ మొదల శ్రీనివాస్ కే శ్రీను తదితరులు కూడా దుడుకు లక్ష్మీనారాయణ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

## మే 20 న జరిగే
## దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.



నల్గొండ (లోకల్ గైడ్) : మే 20న జరిగే సార్వార్ధిక సమ్మను జయప్రదం చేయాలనీనల్గొండ మండలం ప్రధాన కార్యదర్శి బొల్లు రవీందర్ పిలుపునిచ్చారు. ఆదివారంస్థానిక దొడ్డి కొమురయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ స్వాతంత్రానికి పూర్వం నుండి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని విమర్శించారు. 8 గంటలు పనిదినాన్ని 12 గంటలకు పెంచిందని దుయ్యబట్టారు. యూనియన్ ల ఏర్పాటు చేసుకోవాలంటే కార్మికుల అవసరాన్ని బట్టి కాకుండా అధికారికి ఇష్టం ఉంటే యూనియన్ ఏర్పాటు చేయవచ్చు అనే పరిస్థితి ఇచ్చి పరోక్షంగా యాజమాన్యాల చేతిలో యూనియన్ ని పెట్టిందని,కార్మికుల సమ్మె హక్కును ప్రశ్నార్థకం చేసిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబరు కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, 8 గంటల పని దినం కొనసాగించాలని, రైతులకు గిట్టుబాటు ధరల చట్టం చేయాలని, ఉపాధి హామీ పనిని 200రోజులకు పెంచి 600 రూపాయల కూలి ఇవ్వాలని, దేశంలో దళితులు, గిరిజనులు, మహిళలపై, బలహీన వర్గాలపై జరుగుతున్న దాడులు ఆపాలని, బీసీ జన గణన వెంటనే చేపట్టాలని, పెరుగుతున్న ధరలు అరికట్టాలని, నిరుద్యోగులకు ఉపాధి ఇవ్వాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దేశమంతా అమలు చేయాలని, తదితర డిమాండ్ల తో కేంద్ర కార్మిక సంఘాలు ఉద్యోగ సంఘాల ఫెడరేషన్లు రైతు సంఘాలు వ్యవసాయ కూలీ సంఘాలు, సామాజిక సంఘాలు అన్నీ కలిసి మే 20వ తేదీన దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ జరిగే ఈ సమ్మెలో కార్మికులు రైతులు కూలీలు నిన్న జాతులు దళితులు గిరిజనులు బలహీన వర్గాలు మహిళలు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు సామాజిక సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కార్మిక కర్షక శక్తిని చాటాలని పిలుపునిచ్చారు. కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకునే దాకా పోరాటాలు కొనసాగించాలనివారు అన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్ చినపాక నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ సుందరి మనులు నేడు బృందావనం సందర్శన.



నల్లగొండ (లోకల్ గైడ్) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిస్ వరల్డ్ 2025 భాగంగా సోమవారం నాగార్జున సాగర్ బుద్ధవనం ని మిస్ వరల్డ్ కాటెస్టెంట్స్ సందర్శించనున్నారు. ప్రపంచ సుందరీమణుల రాకకోసం నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ పటిష్ఠ భద్రతా. ఏర్పాటు చేయనున్నారుభద్రతా దృష్ట్యా బాంబు స్కాడ్, డాగ్ స్కాడ్, ఏరియా డామినేషన్ బృందాల చేత విస్తృత తనిఖీలు జిల్లా పోలీసు యంత్రాంగం. నిర్వహిస్తున్నారు.నాగార్జునసాగర్ లో దాదాపు 1000 మంది సిబ్బందితో పటిష్ఠ బందోదుస్తుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.ఎలాంటి అవాంచనీయా సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.ప్రపంచ సుందరీమణుల బుద్ధవనం సందర్శన ప్రాంతాలలో డ్రోన్లు పై నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ నిషేధ ఆజ్ఞలు జారీ చేశారు



## ధాన్యం కొనుగోలు కేంద్రాలు
## సజావుగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ : లోకల్ గైడ్ : జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో సంబంధిత అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలను నడిపించాలని సూచించారు. రైతులకు సమస్యలు ఎదురైతే వెంటనే 91829 58858 టోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని తెలియజేశారు. ఇప్పటివరకు జిల్లాలో జరిగిన ధాన్యం కొనుగోలు వివరాలను అధికారులతో సమీక్షించిన కలెక్టర్, కొనుగోలు ప్రక్రియను మరింత వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని, కొనుగోలు అనంతరం ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. ఈ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఎం సివిల్ సప్లయిస్ సుధాకర్, డీఆర్డీవో విజయలక్ష్మి, డీసీఓ రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దు రాష్ట్రాల నుంచి
## తెలంగాణ భవన్‌కు చేరుతున్న
## తెలంగాణవాసుల సంఖ్య పెరుగుతోంది



హైదరాబాద్ (లోకల్ గైడ్) :ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో సరిహద్దు రాష్ట్రాల నుంచి తెలంగాణకు చెందిన విద్యార్థులు, పౌరులు పెద్ద సంఖ్యలో న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌కు చేరుకుంటున్నారు. ఇప్పటివరకు 86 మంది తెలంగాణవాసులు తెలంగాణ భవన్‌కు చేరుకోగా, వారిలో 26 మందిని రాష్ట్రానికి వెళ్ళేందుకు అవసరమైన రవాణా సౌకర్యాలు కల్పించి స్వగ్రామాలకు పంపించడమైంది.ఇంకా దాదాపు 100




మందికిపైగా తెలంగాణ భవన్‌కు ఈ రోజు చేరుకునే అవకాశం ఉందన్న సమాచారం మేరకు, ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేశారు.ఈ నేపథ్యంలో, తెలంగాణ భవన్‌లో ఏర్పాట్లను రెసిడెంట్ కమిషనర్ డా. గౌరవ్ ఉప్పల్ స్వయంగా సమీక్షించారు. భవన్ సిబ్బందితో కలిసి భోజన వసతి, వైద్య, రవాణా తదితర ఏర్పాట్లను పరిశీలిస్తూ తగిన సూచనలు చేశారు.ఈ సమయంలో తెలంగాణ భవన్‌కు చేరుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అన్నివిధాల సహాయాన్ని అందించనుంది అని డా.గౌరవ్ ఉప్పల్ తెలిపారు.

## జర్నలిస్టుల సమస్యలపై జాతీయ స్థాయి చర్చ జరగాలి
### -రాష్ట్రాల వారిగా జర్నలిస్టు సంఘాలు
## ఏకం కావాలి మామిడి సోమయ్య



హైదరాబాద్ (లోకల్ గైడ్) మే 11:-తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపు- బెంగుళూర్ లో దక్షిణాది రాష్ట్రాల జర్నలిస్టు సంఘాల సమావేశం వివిధ రాష్ట్రాలలో నెలకొన్న జర్నలిస్టుల సమస్యలపై జాతీయ స్థాయిలో చర్చ జరగాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్), రాష్ట్ర అధ్యక్షుడు, ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ సభ్యుడు మామిడి సోమయ్య అన్నారు. రాష్ట్రాల వారీగా జర్నలిస్టు సంఘాలు ఏకం కావాలని, తద్వారా దేశవ్యాప్తంగా ఆందోళనకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం బెంగుళూర్ లో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) దక్షిణ ప్రాంత కమిటీ ఆధ్వర్యంలో జరిగిన జర్నలిస్టు సంఘాల సమావేశంలో మామిడి సోమయ్య ప్రసంగించారు. జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వంతో సహా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, ఫలితంగా దాదాపు అన్ని రాష్ట్రాలలో 80 శాతం మంది జర్నలిస్టులు ఆర్థిక,ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణతో సహా చాలా రాష్ట్రాలలో జర్నలిస్టులకు కనీస రక్షణ కరువైందని, జర్నలిస్టులకు రక్షణ, ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, ఆరోగ్య భద్రత లేదని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు వంటి చిన్న చిన్న సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వాలు జాప్యం చేస్తున్నాయని అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై దేశవ్యాప్తంగా వివిధ జర్నలిస్టు సంఘాల ఐక్య కూటమితో ఛలో ఢిల్లీ ఆందోళనకు సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఐఎఫ్ డబ్ల్యూజే దక్షిణాది ప్రాంత కన్వీనర్ కె.శాంతకుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాల వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ ల ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, కేరళ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ నాయకులు విజయ్ కుమార్, కృష్ణన్, చెక్కుట్టి, భూపతి(తమిళ నాడు), ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ ఉపాధ్యక్షుడు ఉపేందర్ సింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నదే నా ఆకాంక్ష

**- దేవుణ్ణి కూడా అదే కోరుకున్నా...!**

**- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**- శంకరగిరి తండాలో శిఖర, ధ్వజ ప్రతిష్టా మహోత్సవానికి హాజరు**



లోకల్ గైడ్: ఖమ్మం:ప్రతీ ఒక్కరూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నదే తన ఆకాంక్ష అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం శంకరగిరి తండాలో జరిగిన శ్రీ సీతారామ లక్ష్మణ, ఆంజనేయ, శిఖర, ధ్వజ ప్రతిష్టా మహోత్సవ



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ప్రజలందరూ ఎల్లప్పుడూ సుభిక్షంగా ఉండాలని, వివిధ రంగాల్లో ఉన్న వారందరినీ ఉన్నత శిఖరాలకు చేర్చాలని దేవుణ్ణి కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం మంగాపురం తండా తదితర ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకల్లో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు.

## ముగ్గురు మంత్రులు సమీక్ష సమావేశాలు తప్ప
## సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ పాలేరు రిజర్వాయర్
## అనుసంధానం అడుగు ముందుకు పడడం లేదు




లోకల్ గైడ్: ఖమ్మం: ఉమ్మడి ఖమ్మం జిల్లా లో సాగర్ ఆయకట్టు తో కలిపి ఆరున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించే దుమ్ముగూడెం సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు ముగ్గురు మంత్రులు ఉన్న అడుగు ముందుకు పడడం లేదు అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ రావు అన్నారు.ఆదివారం ఖమ్మం సుందరయ్య భవన్ లో మాది నేని రమేష్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కమిటీ సమావేశంలో సుదర్శన్ మాట్లాడుతూ మంత్రులు సమీక్ష సమావేశాలు నిర్వహించడం తప్ప బడ్జెట్ లో నిధులు కేటాయింపులు మాత్రం చాలా తక్కువగా ఉన్నాయి అన్నారు. ప్రాజెక్ట్ ప్రధాన కెనాల్ పూర్తి చేసి పాలేరు రిజర్వాయర్ అనుసంధానం పనులు నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో ఖమ్మం జిల్లా లో సాగు నీరు సమస్యలు మరింత వచ్చే అవకాశం ఉందని అన్నారు. సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయుటకు అవసరమైన నిధులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లాగా రబీ సీజన్ ధాన్యం క్వింటాక 67 కేజీ ల బియ్యం ప్రభుత్వం కి మిల్లర్ల అందించాలనే నిభంధనలు వల మిల్లర్ల రబీ సీజన్ ధాన్యం నూకలు శాతం ఎక్కువ గా వస్తాయి గిట్టుబాటు కావడం లేదు అంటే ప్రభుత్వం మొండి గా వ్యవహరించడం తో మిల్లర్ల రైతులు ధాన్యం క్వింటాళ్ల కు ఐదు నుంచి పది కేజీలు తరుగు పేరుతో కట్టింగ్ చేస్తున్నారు అని రబీ సీజన్ ధాన్యం నుంచి ప్రభుత్వం రిటన్ బియ్యం ఖరీఫ్ సీజన్ కంటే తక్కువ తీసుకోవాలి అని డిమాండ్ చేశారు తరుగు పేరుతో రైతులు నుంచి కట్టింగ్ చేయుటకు ప్రభుత్వం అవకాశం ఇవ్వకుండా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు, అకాల వర్షాలు వస్తున్న నేపథ్యంలో ఖమ్మం జిల్లా లో ధాన్యం కొనుగోలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి అని కోరారు ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా, గోడవర్తి నాగేశ్వరరావు, దుగ్గి కృష్ణ, సహా కార్యదర్శులు రచ్చా నరసింహారావు,బిక్కసాని గంగాధర్, మహిళా రైతు జిల్లా కో కన్వీనర్లు బొంతు సమత, గూడూరి ఉమా, తుళ్ళూరు రమేష్, మల్లెంపాటి రామారావు దొండపాటి నాగేశ్వరరావు, బాణాల శ్రీనివాసరావు,కుసుపూడి మధు తదితరులు పాల్గొన్నారు

## రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జడ్పీ మాజీ చైర్ పర్సన్ సరిత





గద్వాల, (లోకల్ గైడ్) :గద్వాల మండల పరిధిలోని కొండపల్లి గ్రామంలో ఆదివారం శ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి నూతన ఆలయ ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత, గద్వాల మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్ పాల్గొని స్వామివారిని దర్శంచుకున్నారు. ప్రారంభిత్సవానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన రామానుజన్ చిన్నజీయర్ స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. వీరి వెంట యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, డిటిడిసి నర్సింహులు, పాతపాలెం ఆనంద్ గౌడ్, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, పటేల్ శ్రీనివాసులు, సద్దనోముపల్లి గోపాల్, చేపల చిన్న, చిన్నికృష్ణ, రాముడు, కపట్రాల వెంకట్రాములు, కృష్ణ, శివ శంకర్, కమ్మరి రాము, బరాస ఆంజనేయులు, రహీం తదితరులు ఉన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలకు సౌకర్యాలు కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది - బీజేపీ జిల్లా అధ్యక్షులు తపాల రామాంజనేయులు



గద్వాల, లోకల్ గైడ్: జిల్లాలో ప్రతి ఐకేపి సెంటర్లలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో పాటు గోనసంచులు, పురి కోసలు, రవాణా సౌకర్యాలు మొత్తం కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షులు తపాల రామాంజనేయులు అన్నారు. ఆదివారం గద్వాల మండలంలోని లత్తిపురం గ్రామంలో మండల అధ్యక్షుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఐకెపి సెంటర్ ను పరిశీలించారు. జిల్లా అధ్యక్షులు తపాల రామాంజనేయులు మాట్లాడుతూ.. రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి వారికి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలన్నారు. తూకంలో తరుగు ఎక్కువ తీస్తున్నారని, అవకతవకలు జరగకుండా చూడాలని తెలిపారు. ఈ విషయాన్ని రైతులకు తెలియజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఐకేపి సెంటర్లలో రైతులకు ఎండ తీవ్రతను తట్టుకోవడానికి టెంటు, మజ్జిగ, చల్ల నీళ్లు ఇవ్వాలని ఐకేపి సెంటర్ వాళ్లని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అక్కల రమ సాయిబాబ, జిల్లాకార్యదర్శి స్వప్న, మాజీ మండల అధ్యక్షుడు బాలేశ్వర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నరేష్ గౌడ్, రామకృష్ణ, రైతులు మదు రెడ్డి, శేఖర్, బద్రి, అశోక్ రెడ్డి, లత్తిపురం గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పీడిత ప్రజల ఆశాజ్యోతి తెలంగాణ పోరు బిడ్డ కూనపురి రాములు.

ఘనంగా కునపూరి రాములు 11వ వర్ధంతి .

వై ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు చల్లా కోటేష్ యాదవ్.



నల్లగొండ (లోకల్ గైడ్) : పీడిత ప్రజల ఆశాజ్యోతి తెలంగాణ పోరు బిడ్డ కునపూరి రాములు 11 వర్ధంతిని నలగొండ జిల్లా యాదవ సంఘం భవనం గాంధీనగర్ నందు ఆయన శిష్యుడు వై ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు చల్లా కోటేశ్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాదవ విద్యావంతుల వేదిక అధ్యక్షుడు చలకాని వెంకట్ యాదవ్‌లి బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్‌లిఉద్యోగ సంఘం అధ్యక్షుడు బొబ్బల గోపాలకృష్ణ యాదవ్, చీర పంకజ్ యాదవ్, వంగూరి నారాయణ, దూదిమెట్ల శ్రీనివాస్, బెల్లి నాగరాజు,నడ్డి బాలరాజు,అల్లి సుభాష్, మోదాల సోమలింగయ్య, అల్లి సతీష్ అంబర్ల సత్యనారాయణ, అల్లి సైదులు,ఏర్పులు రేణుక, కడారి యాదయ్య, నడ్డి సత్యం, కొత్త నరసింహ, సాగర్ల నరేష్, గుండెబోయిన సురేష్, బక్కతట్ల వెంకన్న, అల్లి చంద్రయ్య,శ్రీహరి, ఇసురాది సైదులు, కుంటిగొర్ల లింగయ్య, వంగూరి ప్రశాంత్, జానపాటి శంకర్,మోదాల రాంబాబు యాదవ్, వర్రె నరసింహ, తొలిసూరి శంకర్, నడ్డి శంకర్, ఉడుత సైదులు,బెల్లి మహేష్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## 20 ఏళ్ల తర్వాత మధురమైన కలయిక వెలిజర్ల జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



షాద్ నగర్ , (లోకల్ గైడ్) :రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని వెలిజర్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2004-05 విద్యాసంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో సమావేశమై ఆత్మీయ సమ్మేళనంగా కలుసుకున్నారు. సుదీర్ఘ 20 ఏళ్ల తరువాత మళ్లీ ఒక్కచోట చేరిన వారంతా ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరేసుకుంటూ, అనుభూతుల ప్రపంచంలోకి వెళ్లిపోయారు.ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని, చిన్ననాటి విద్యా జీవితం గురించి ముచ్చటించారు. అప్పట్లో తక్కువ వనరులతో చదువుకున్నప్పటికీ, నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న తమ సహపాఠులను చూసి గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఇన్నేళ్ల తర్వాత తమను గుర్తుంచుకుని సత్కరించడం ఎంతో సంతృప్తినిచ్చిందని ఉపాధ్యాయులు తెలిపారు.పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ...ఇప్పటికీ మా విద్యా పునాది ఇదే వెలిజల జడ్పీహెచ్ఎస్ పాఠశాల. ఇలాంటి పునర్మేళనం జీవితాంతం గుర్తుండేలా ఉంది. ఆనాటి జ్ఞాపకాలు ఒక్కొక్కటిగా కళ్ల ముందుగా కదలాడాయి. మా గురువులను సత్కరించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు.అనంతరం ఉపాధ్యాయులను శాలువాలతో, పూలమాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. తమ విద్యా మార్గదర్శకుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. స్నేహితులతో పాటు ఉపాధ్యాయులను కలవడం ద్వారా వారి హృదయాల్లో వెలిగిన ఆనందం మాటల్లో చెప్పలేనిదని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లా లో అనుమతులు, అర్హతలు లేకుండా నడిపిస్తున్న ప్రయివేటు హాస్పిటల్స్, స్కాన్ సెంటర్ లాపై చర్యలు తీసుకోవాలి.

విధుల పట్ల నిర్లక్ష్య పూరితంగా వ్యవహరించిన డి ఎం హెచ్ వో ను తక్షణమే సస్పెండ్ చేసి, సమగ్ర విచారణ చేపట్టాలి.

- తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. అనంతుల మధు.



నల్లగొండ(లోకల్ గైడ్) : ఆదివారం తెలంగాణ యువజన సంఘం ఆధ్వర్యంలోసూర్యాపేట జిల్లా కేంద్రం లోమహర్షి డిగ్రీ కళాశాల లో"పేద ప్రజల ఆరోగ్యం - నకిలీ డాక్టర్స్ - ప్రభుత్వ వైఖరి" అంశం పైరౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించిటం జరిగింది.ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి అధ్యక్షత తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు వహించి మాట్లాడుతూసూర్యాపేట జిల్లా కేంద్రం లో అనుమతులు, అర్హతలు లేకుండా కొంతమంది ప్రయివేట్ హాస్పిటల్స్ , స్కానింగ్ సెంటర్ లు నడిపిస్తున్నారని, గత 10 రోజుల క్రితం తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యుల బృందం ఆకస్మిక తనిఖీ చేసిన సందర్భంలో కొన్ని హాస్పిటల్స్ లో అర్హతలు లేకుండానే , ఆసుపత్రి రిజిస్ట్రేషన్, డాక్టర్ ప్రాక్టీస్ కు సంబందించిన చట్టాలు ఉల్లంగిస్తు హాస్పిటల్స్ నడిపిస్తున్నారని ప్రకటించినప్పటికి జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోక పోవడం తో తెలంగాణ యువజన సంఘము ఆధ్వర్యంలో ఈనెల రెండో తేదీన సూర్యాపేట కలెక్టరేట్ లో అనుమతులు అర్హతలు లేకుండా నిర్వహిస్తున్న ప్రయివేటు హాస్పిటల్స్, ఆపిల్ స్కాన్ సెంటర్ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ కి ఫిర్యాదు చేయటం జరిగిందన్నారు.అన్ని ప్రముఖ దిన పత్రిక లలో ప్రచురితం కావడం తో ఈనెల 3న డిఎంహెచ్ఓ అర్హతలు లేని ప్రయివేటు హాస్పిటల్ కి షోకాజ్ నోటీస్ లు ఇచ్చామని, వారం రోజులలో సరి అయిన ధ్రువ పత్రాలు చూపని యెడల సిజ్ చేస్తాం అని ప్రకటించి వారం అయినప్పటికి ఏమి చర్యలు చేపట్టలేదని అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రం లో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోక పోయిన, రెన్యూవల్ చేసుకోక పోయిన, అర్హతలు లేకపోయిన కూడా ఆసుపత్రి రిజిస్ట్రేషన్, డాక్టర్ ప్రాక్టీస్ కు సంబందించిన చట్టాలు ఎన్ ఎం సి చట్టం 2019 - ఉల్లంగించి, పీసీ పిఎన్డిటి చట్టం (1994) అతిక్రమించి,నకిలీ డిగ్రీ లు వాడటం, అర్హతలపై అబద్దాలు చెప్పటం, మోసం చేయడం జరిగింది అని ఆరోపించారు.అర్హతలు లేకున్నా సరి అయిన దృవ పత్రలు లేకున్నా, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ లో రిజిస్ట్రేషన్ లేకున్నా కూడా కొన్ని ప్రయివేటు హాస్పిటల్ లు, ఆపిల్ స్కాన్ సెంటర్ కి డిఎంహెచ్వో అనుమతులు ఎలా ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. అనుమతులు ఇవ్వడమే కాకుండా రెన్యూవల్ సైతం చేసారని, పిసిపి ఎన్ డి టి చట్టం ప్రకారం సరి అయిన డాక్టర్ సర్టిఫికెట్ లు నిర్ధారంచకుండా స్కాన్ సెంటర్ కి అనుమతి ఇవ్వడం ఆరోగ్య శాఖ అధికారుల బాధ్యతల ఉల్లంగనే అని స్పష్టం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్ఓ) పై విచారణ చేపట్టి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మర్జున్ మాట్లాడుతూ ప్రభుత్వం సేవా బాధ్యత నుండి తప్పించుకుని వైద్య రంగాన్ని విస్మరించింది అన్నారు. ప్రజలు విద్యా వైద్యం మీదనే తమ సంపదన లో ఎక్కువ భాగం ఖర్చు పెడుతున్నారని అన్నారు.నాణ్యమైన విద్యా, వైద్యం ప్రభుత్వాలు అందించాలని డిమాండ్ చేసారు.సూర్యాపేట మెడికల్ మాఫియా పై రాష్ట్ర స్థాయిలో ఫిర్యాదు చేసి, సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాడుదాం అన్నారు.మాస్ లైన్ (ప్రజా పందా ) పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ మాట్లాడుతూ పేదవాడికి వైద్యం అందని ద్రాక్ష లాగే మిగిలి పోయిన్ది అన్నారు.మెడికల్ మాఫియా పై, డిఎంహెచ్ఓ విధుల పట్ల నిర్లక్ష్య వైఖరి పై సమిష్టి పోరాటం చేద్దాం అని పిలుపునిచ్చారు. సత్వరమే సూర్యాపేట డిఎంహెచ్ఓ కోట చలం ని విధుల నుండి తోలగించాలని డిమాండ్ చేసారు.డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక కో-కన్వీనర్‌లింగయ్య మాట్లాడుతూ నకిలీ వైద్యులపై చర్యలు తీసుకోవాలని, డీఎంహెచ్ఓ ను సస్పెండ్ చేసి విచారణ చేపట్టి నకిలీ డాక్టర్లు, రేడియాలజిస్టులపై చర్యలు తీసుకోవాలని కోరారు.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతువిద్యా, వైద్యం సూర్యాపేట జిల్లా లో దుర్భర పరిస్థితి లో ఉంది అని, విద్యా, వైద్యానికి లక్షల రూపాయలు ఖర్చులు అవుతున్నాయని, విద్యా-వైద్యం వ్యాపారం అయి పోయాయాని, సామాన్యలకు అందుబాటులో లేకుండా పోయాయాని, సూర్యాపేట జిల్లా లో నాణ్యమైన విద్యా-వైద్యం అందే వరకు జరిగే పోరాటం లో జర్నలిస్ట్ లు పూర్తి సహకారం అందించి, ప్రత్యక్ష పోరాటం లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మద్దత్తు ఉంటుంది అని అన్నారు.పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు పోలేబోయిన కిరణ్ మాట్లాడుతూ అన్ని ప్రయివేటు హాస్పిటల్, ల్యాబ్ లలో ఇష్టం వచ్చినట్టు ఫిజులు వసులు చేస్తున్నారని, ప్రభుత్వం ఈ దోపిడీ వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలని, కొంతమంది ప్రభుత్వ వైద్యులు సైతం ప్రయివేటు హాస్పిటల్ లలో పని చేస్తున్నారాని అన్నారు.డిఎంహెచ్ఓ పై విచారణ జరపాలని కోరారు.బీసీ విద్యార్థి సంఘము రాష్ట్ర కన్వీనర్ వీర బోయిన లింగయ్య మాట్లాడుతూ అనుమతులు, అర్హతలు లేకుండా నడుస్తున్న ప్రయివేట్ హాస్పిటల్స్ పై, ల్యాబ్ లపై చర్యలు తీసుకోవాలని, డీఎంహెచ్ఓ పై విచారణ చేపట్టాలని డిమాండ్ చేసారు.సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి నరేష్ మాట్లాడుతూ అర్హతలు లేకుండా వైద్యం చేయడం హత్య తో సమానం అని, అర్హతలు లేకుండా ప్రాక్టీస్ చేస్తున్నా వారి, వారికి సహకారం అందిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.రాష్ట్ర నాయకులు బాసిపంగు సునీల్, తెలంగాణ యువజన సంఘము జిల్లా అధ్యక్షులు పోరెళ్ల విప్లవ్ కుమార్, అడ్వకేట్ అశోక్, కరీం, తెలంగాణ జన సమితి నాయకుడు గట్ల రామ శంకర్, టి ఆర్ వి ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు బంటు సందీప్, గిరిజన శక్తి రాష్ట్ర నాయకులు దారావత్ వెంకటేష్ నాయక్, తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనిగా సంతోష్ రెడ్డి, దారావత్ నాగేశ్వర్ నాయక్, చామకురా మహేందర్, తెలంగాణ జనసమితి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు వినయ్ కుమార్ తదితరులు మాట్లాడారు.

## చెగూర్‌లో లిమ్స్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా ప్రారంభం



షాద్ నగర్,(లోకల్ గైడ్) :నందిగామ మండలంలోని చెగూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. లిమ్స్ హాస్పిటల్ మరియు బిగ్ టీవీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య సమస్యలు తక్కువగా పట్టించుకుంటున్నారు. ఇలాంటి శిబిరాలు ఎంతో అవసరం. డాక్టర్ రామ్ రాజ్ లాంటి నిబద్ధత గల వైద్యులు ముందుకొచ్చి సేవలు అందించడం అభినందనీయం.ప్రభుత్వంగా ఇటువంటి సేవా కార్యక్రమాలకు మేము పూర్తిగా మద్దతుగా ఉంటామని పేర్కొన్నారు.డాక్టర్ రామ్ రాజ్ మాట్లాడుతూ...పల్లెల్లో అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండాలని మా లక్ష్యం. ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, ఆర్థో, కంటి, డెంటల్, బీపీ, షుగర్, ఈసీజీ తదితర విభాగాల్లో వైద్యులు నిపుణ సేవలు అందించారు. ప్రజలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.శిబిరంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన మందులు ఉచితంగా అందించడంతో పాటు ఆరోగ్యంపై అవగాహన కలిగించడానికి సలహాలు కూడా ఇచ్చారు.గ్రామస్తులు మాట్లాడుతూ ...డాక్టర్ రామ్ రాజ్ సేవా తపనకు మేమంతా అభినందనలు తెలిపారు. ఇలాంటి శిబిరాలు తరచూ నిర్వహిస్తే ప్రజల ఆరోగ్య స్థితి మెరుగవుతుంది. బృందం ఎంతో శ్రమించి సేవలందించారన్న విషయం మాకు స్పష్టంగా కనిపించిందని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం విజయవంతంగా జరగడంలో గ్రామ యువత, వాలంటీర్లు, స్థానిక నాయకులు కీలక పాత్ర పోషించారు.

## పలు వివాహ శుభకార్యాల్లో పాల్గొన్న మనోహరన్న -నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.



లోకల్ గైడ్/తాండూర్:తాండూర్ పట్టణంలో ఆదివారం జరిగిన వివిధ వివాహ శుభ కార్యాలకు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. తాండూరు పట్టణంలోని గోల్డెన్, రాఘవపూర్ గ్రామంలో, వినాయక కన్వెన్షన్, ఆర్యవైశ్య ఓపెన్ ఆడిటోరియం, ఆర్యవైశ్య, మెట్రో, జేఎంఎస్, జిపిఆర్ గార్డెన్స్, చైతన్య నగర్ లలో జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులకు ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట టీపీసీసీ కార్యదర్శి ధారాసింగ్, తాండూర్ మార్కెట్ కమిట్ చైర్మన్ బాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నుంచి నష్టపరిహారం ఇప్పిచ్చేందుకు కృషి చేస్తా. -అధైర్య పడొద్దు అండగా ఉంటా. -జితేందర్ రెడ్డి పంటపొలాని సందర్శించిన ఎమ్మెల్సీ.



/తాండూర్:(లోకల్ గైడ్) :పెద్దేముల్ గ్రామానికి చెందిన జితేందర్ రెడ్డి అనే రైతు తన దగ్గర ఉన్న మూడున్నర ఎకరాల పొలంలో చెరుకు పంట నాటారు. శనివారం విద్యుత్ తీగల కారణంగా షార్ట్ సర్క్యూట్ తో మూడున్నర ఎకరాల్లో సాగుచేసిన చెరుకు పంట పూర్తిగా దగ్ధమైన విషయం విధితమే. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్సీ ప్రభుత్వ చీఫ్ మహేందర్ రెడ్డి, రైతు జితేందర్ రెడ్డి పంటపొలాన్ని సందర్శించారు. దగ్ధమైన చెరుకు పంటను దగ్గరుండి పూర్తిగా పరిశీలించారు. అనంతరం రైతు జితేందర్ రెడ్డి తో మాట్లాడుతూ.. అధైర్య పడొద్దు, నష్టపోయిన పంటకు సంబంధించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా.. నష్టపరిహారం ఇప్పించేందుకు తన వంతు కృషి చేస్తానని భరోసాని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టపడి రైతు సాగు చేస్తున్న పంట ఆకస్మాత్తుగా ఇలా జరగడం చాలా బాధాకరమని, చెరుకు పంట కాలిపోవడానికి గల కారణాలను సంబంధిత అధికారులకు అడిగి తెలుసుకుని రైతుకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ ల సంగం మాజీ అధ్యక్షులు రాజిరెడ్డి



తెలంగాణ దోమ (లోకల్ గైడ్) :దోమ మండల పరిధిలోని మల్లేపల్లి, లింగన్ పల్లికి గ్రామాలకు చెందిన ముత్యాల్, చెన్నయ్య వివాహం గండెడ్ మండలం వెన్నాచేడ్ లో బాస్పల్లి గ్రామబీఆరెస్ నాయకులు మల్లన్న కూతురు వివాహలకు దోమ మండల సర్పంచ్ల సంగం మాజీ అధ్యక్షులు కె రాజిరెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మల్లేపల్లి మాజీ సర్పంచ్ దొడ్ల అంజిలయ్య, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు సలీం లతో కలిసి తదితరులు పాల్గొన్నారు

## ప్రకాష్ రెడ్డి కుటుంబానికి ఓదార్పు.

- ప్రకాష్ రెడ్డి లేని లోటు తీరనిది.- ప్రకాశ్ రెడ్డి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాను.- ప్రభుత్వ చీఫ్ విఫ్ ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి.



లోకల్ గైడ్/తాండూర్:పెద్దేముల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రకాశ్ రెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వ చీఫ్ పట్నం మహేందర్ రెడ్డి ఓదార్చారు. ఆదివారం కీర్తిశేషులు ప్రకాష్ రెడ్డి తల్లి లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మహేందర్ రెడ్డి.. ప్రకాష్ రెడ్డి కుటుంబాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రకాష్ రెడ్డి లేని లోటు తీరనిది అని, పార్టీకి ఎంతో బలాన్ని ఇచ్చేవారని ప్రకాష్ రెడ్డి సేవలను గుర్తు చేశారు. ప్రకాష్ రెడ్డి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కరణం పురుషోత్తం, సొసైటీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి,జితేందర్ రెడ్డి, బలవంత్ రెడ్డి,కిషన్ రావు, ఎర్ర బాలప్ప, డివై నరసింహులు, బుజ్జమ్మ,విఠల్,నహీం, సత్తార్, డబ్బుల నర్సింలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పీర్లగుట్ట డబల్ బెడ్ రూమ్ లో నీటి సమస్యను పరిష్కరించిన మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు



వనపర్తి (లోకల్ గైడ్) :పీర్లగుట్ట డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించిన మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు కి కృతజ్ఞతలు తెలియజేస్తూ గత మూడు నెలల నుండి వనపర్తి పీర్లగుట్ట డబల్ బెడ్ రూమ్ కాలనీలో నీటి సమస్య అధికంగా ఉన్నది దీని కారణంగా ఎత్తు భాగంలో ఉన్న 4,5,6,7,8,9,11 బాక్సులు ఉన్నందున వీరికి నీళ్లు రాకుండా కింది భాగంలో ఉన్న లాకుల వారికి ఎక్కువగా నీళ్లు వాడుతుండడం వల్ల ఇట్టి విషయాన్ని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లగా తేదీ శనివారం రోజున కమిషనర్ స్పందించిన రెండు గేట్ వాల్వు ఏర్పాటు చేశారు. ఈ గేట్ వాల్వు పెట్టడం వల్ల పైభాగంలో ఉన్న బ్లాక్లో కింది భాగంలో ఉన్న బ్లాక్లోలకు అన్నిటికీ పుష్కలంగా నీరు వస్తున్నాయి. కాబట్టి టు బిహెచ్కె వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ప్రజలందరూ నీటి సమస్య పరిష్కారం కోసం పీర్లగుట్ట డబల్ బెడ్ రూమ్ ఇళ్లను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తాగునీటి సమస్య అని కారణంగా దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు వివరిస్తూ ఒక గంటన్నర పై భాగాన ఒక గంటన్నర కింది బాగానే ఉన్నా బ్లాక్ లకు నీటిని విడుదల చేస్తారు ఇట్టి విషయాన్ని ప్రజలందరూ కూడా గమనించాలని కోరారు తాగునీటి స్నేహం కోసం కూడా మూడు మంచినీటి కుళాయిలను ఏర్పాటు చేస్తానని తెలిపారు ఇప్పటికీ ఆరో బ్లాకు ముందర ఉన్న కుళాయితోపాటు రెండవ కులాయి మూడవ బ్లాకు దగ్గర మూడవ కులాయి 11వ బ్లాక్ దగ్గర ఏర్పాటు చేస్తారని మాట ఇచ్చారు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ప్రజలను కోరారు ఇట్టి కార్యక్రమంలో రాఘవేంద్ర చారి వజ్రాల రమేష్ ఏవైగిరి టైలర్ వెంకటేష్ మోహిని దిన్ ప్రశాంత్ నరేష్ డాక్టర్ దప్పు స్వామి ఆంజనేయులు మున్సిపల్ ఏఈ,డిఈ లైన్మెన్ ఆంజనేయులు మహేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# నిర్మల్‌లో ఘనంగా మాతృ దినోత్సవ వేడుకలు.



నిర్మల్ : లోకల్ గైడ్ :సంగీత సాహిత్య సామాజిక సేవా సంస్థ కలం స్వర స్నేహం వ్యవస్థాపకులు శ్రీమాన్ గోపాల్ ఆచార్య పిలుపు మేరకు, నిర్మల్ జిల్లా కలం స్నేహం ఆధ్వర్యంలో ఆదివారం మాతృ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షురాలు శ్రీమతి హరిరమణ, ప్రత్యేక అతిథిగా శ్రీమతి లాయర్ నివేదిత పాల్గొన్నారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ, "మాతలను గౌరవించుకోవడం, వృద్ధాప్యంలో ఆలనా పాలనా చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత. కని పెంచిన తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయరాదు," అంటూ స్పష్టమైన సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా హాజరైన మాతలకు పాదపూజ నిర్వహించి, శాలువా కప్పి, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. వేడుకలో నిర్మల్ జిల్లా కలం స్నేహం అధ్యక్షురాలు దేవి ప్రియ, కార్యదర్శులు కడారి దశరథ్, కొండూరు పోతన్న, నాట్య చిన్నారులు ప్రణవశ్రీ, సరక్షి, నందిని, కవులు కవయిత్రులు పోలీస్ భీమేశ్, వెంకటి, సుజాత, అనిలా, కవితా రాణి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సాంస్కృతిక కార్యక్రమాలతో, భావోద్వేగభరితంగా సాగింది.

# మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాతృమూర్తులందరికీ శుభాకాంక్షలు తెలుగుదేశం

### పరమాత్ముడే పాద సేవ చేసుకునే గొప్పతనం అమ్మది

### -తల్లిదండ్రులను గౌరవిద్దాం అమ్మను కాపాడుకుందాంఎమ్మెల్యే తూడి మేఘారెడ్డ







వనపర్తి (లోకల్ గైడ్) :సాక్షాత్తు పరమాత్ముడే పాద సేవ చేసుకునే గొప్పతనం అమ్మదని అలాంటి అమ్మను గౌరవించుకుని పూజించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాతృమూర్తులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. తన ప్రాణం పణంగా పెట్టి మనకు ప్రాణం పోసి ప్రయోజకులను చేసిన అమ్మలను అనాధలుగా వదిలేయరాదని ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను గౌరవించి వారి ఆఖరి రోజుల్లో అండగా ఉండాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఉరుకుల పరుగుల జీవితంలో కన్న తల్లిదండ్రులను కనుక్కున్న బిడ్డలను నిర్లక్ష్యం చేయరాదన్నారు. పిల్లలకు చిన్ననాటి నుంచి తల్లిదండ్రుల పట్ల భక్తి శ్రద్ధలతో, వినయ విధేయతలతో ఉండేలా చూడాలన్నారు.

# ఎంసెట్ ఫలితాల్లో సత్తా చాటిన తాండూరు విద్యార్థి .

### - రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించిన అభినవ్ రెడ్డి.

### - అభినందించిన డిసిసిబి మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి.





లోకల్ గైడ్/తాండూర్: తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఎంసెట్ ఫలితాల్లో తాండూరుకు చెందిన విద్యార్థి సత్తా చాటారు. రాష్ట్ర స్థాయిలో 447వ ర్యాంకు సాధించి శభాష్ అనిపించుకున్నాడు. యాలాల మండలం రాఘాపూర్ గ్రామానికి చెందిన గరుగుపల్లి నర్సిరెడ్డి తాండూరు మండలం చిట్టిగణాపూర్ గ్రామ పాఠశాల ప్రధానో పాధ్యాయులుగా పనిచేస్తున్నారు. ఆయన కుమారుడు గరుగుపల్లి అభినవ్ రెడ్డి ఇటీవలే ఎంసెట్ పరీక్షలకు హాజరయ్యాడు. అభివన్ రెడ్డి తాండూరు మున్సిపల్ మాజీ చైర్మన్, డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డికి మనుమడు కూడా. ఆదివారం విడుదలైన ఎంసెట్ 2025 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 447వ ర్యాంకుతో మెరిశాడు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు నర్సిరెడ్డి, తాత లక్ష్మారెడ్డిలు అభినవ్ రెడ్డిని అభినందించారు. మరోవైపు ఈ విషయం తెలుసుకున్న తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, సాయిపుత్ర హోమ్స్ అధినేత బావనోళ్ల శంకర్ యాదవ్, సీనీయర్ రిపోర్టర్ వేణుగోపాల్ తదితరులు అభినందించారు.

# : ఇచ్చిన మాటను వంద శాతం నెరవేరుస్తా... జిల్లాలో 3వేల సభ్యత్వాలే లక్ష్యంగా పనిచేస్తా...



భద్రాద్రి కొత్తగూడెం లోకల్ గైడ్:ఎన్నికల హామీల్లో భాగంగా ఆర్యవైశ్యులకు ఇచ్చిన మాటకు వంద శాతం నెరవేరుస్తానని, సంఘం శాశ్వత భవనానికి అతి త్వరలోనే శంకుస్థాపన కార్యక్రమం వైశ్య పెద్దల సలహాలు సూచనలతో ముందుకెళ్తున్నామని, జిల్లాలో 3వేల సభ్యత్వాలే లక్ష్యంగా పనిచేస్తున్నామని, శ్రీరాముని నడయాడిన భద్రాచలంలో అత్యధిక సభ్యత్వాలు కావాలని, వైశ్యుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నానని ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దారా రమేష్ అన్నారు. జిల్లాలో అన్ని మండలాల పర్యనలో భాగంగా ఆదివారం భద్రాచలంలో పర్యటచారు. అనంతరం అన్నమయ్య రెసిడెన్సీలో ప్రత్యేక సమావేశం ఆర్యవైశ్య మహాసభ భద్రాచలం నియోజకవర్గం చైర్మన్ కురిచేటి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దారా రమేష్ మాట్లాడుతూ... జిల్లాలో సంఘం బలోపేతానికి శక్తి వంఛన లేకుండా కృషి చేస్తున్నామని, ఎన్నికలలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని పూర్తి చేశామన్నారు. సంఘం శాశ్వత భవన నిర్మాణానికి పొలిటికల్ చైర్మన్ కొదుమూరి కోటేశ్వరరావు సొంత స్థలం వితరణ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే ఆ స్థలంలో పెద్దల సలహాలతో అందరికీ అందుబాటులో ఉండేలా భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. భద్రాచలంలో సభత్వాలు ప్రస్తుతం 600 ఉన్నాయని, వాటిని మరింత పెంచాలని కోరారు. అంతేకాకుండా ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం పది సభ్యత్వాలు ఉచితంగా అందజేయడం జరుగుతుందని, దీంతోపాటు రూ.లక్ష గ్రూప్ ఇన్సూరెన్స్ అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఆర్యవైశ్యుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లాలో ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుండేలా ప్రత్యేక కార్యచరణతో అడుగులు వేస్తున్నామన్నారు. నేను ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటానని, వందకు వంద శాతం పూర్తి చేసి తీరుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధారా రమేష్, జిల్లా సెక్రటరీ యెలుగూరి నగేష్, పొలిటికల్ జిల్లా చైర్మన్ కొదుమూరి కోటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్లు ఉడత రమేష్, పసుమర్తి శ్రీనివాస్, తల్లాడ ఉపేందర్, భద్రాచలం నియోజకవర్గం చైర్మన్ కురిచేటి శ్రీనివాస్, సభ్యులు పద్మనాభం శ్రీనివాస్, చవ్వా జయ శంకర్, జిల్లా సహాయ కార్యదర్శి బసవయ్య, ఇల్లందు నియోజకవర్గ యువజన సంఘం అధ్యక్షులు నరేంద్రుల అనుబాబు, తదితరులు పాల్గొన్నారు.

# హుస్సేన్ అలీ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.




లోకల్ గైడ్/తాండూర్:కరన్ కోట్ గ్రామానికి చెందిన హుస్సేన్ అలీ, శుక్రవారం సీసీఐ సిమెంట్ ఫ్యాక్టరీలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం విధితమే. దాంట్లో భాగంగా, ఆదివారం సిపిఎం జిల్లా పార్టీ కార్యాలయంలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లా తాండూరు మండలం సిసిఐ ఫ్యాక్టరీలో గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న హుస్సేన్ అలీ అనే కార్మికుడు, రాత్రి డ్యూటీ చేస్తూ ప్రమాదవశాత్తు చనిపోయాడు. చనిపోయిన ఉస్సేన్ అలీ కుటుంబానికి కంపెనీ యాజమాన్యం, ప్రభుత్వం తరఫున రూ.30లక్షల నష్టపరిహారం తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆ కుటుంబంలో ఉసెన్ భార్యకు ఉద్యోగం ఇవ్వాలని వారి పిల్లలకు సదువుకునేందుకు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కాగా సీసీఐ కంపెనీలో ప్రమాదవశాత్తు చనిపోయిన విషయం పట్ల అనుమానాలు ఉన్నాయి. అనుమానాలు నిగ్గు తేల్చాలని కంపెనీలో ఉన్న సిసిఐ,సిఐటియూ యూనియన్ ఇతర కార్మిక సంఘాలు రాజకీయ నాయకులు డిమాండ్ చేసిన కంపెనీ యాజమాన్యం పోలీసులు కొమ్ముకై అందర్నీ చదరగొట్టి డెడ్ బాడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కార్మికులను కార్మిక సంఘం నాయకులను భయభ్రాంతులకు గురిచేస్తూన్నారు. చనిపోయిన కుటుంబానికి న్యాయం చేయకుండా ఇబ్బందులు పెడుతున్న యాజమాన్యంపై పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దానిపై నిజనిర్ధారణ కమిటీ వేసి నిగ్గు తేల్చాలని జిల్లా కలెక్టర్ కు, ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కనీస వసతులు కల్పించకుండా, అదనపు పని గంటలు చేయించుకుంటూ, మంచినీళ్లు, క్యాంటీన్ లో చాయి, బెల్లం, కనీస వసతులు కల్పించలేని యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,భర్తను పోగొట్టుకున్న కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, జిల్లా కమిటీ సభ్యులు సుదర్శన్, నవీన్ కుమార్, నాయకులూ లాలయ్య, శ్రీనివాస్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం జిల్లాలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పర్యటన సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలి

# వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్, (లోకల్ గైడ్) : సోమవారం పరిగి, వికారాబాద్ లలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ పర్యటనలో భాగంగా చేపట్టాల్సిన వివిధ అంశాలపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో ఆదివారం మధ్యాహ్నం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ వివరాలను వివరిస్తూ మొదటగా మంత్రి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు పరిగి పట్టణ కేంద్రంలో వంద పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు భూమి పూజ నిర్వహించడం జరుగుతుందని అనంతరం మధ్యాహ్నం వికారాబాద్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వైద్య అధికారులతో ఆసుపత్రుల పనితీరు, సదుపాయాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పర్యటనలో భాగంగా నూతనంగా నిర్మించిన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రారంభోత్సవం గావిస్తారని కలెక్టర్ తెలిపారు.

# టెలికాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పరంజ్యోతిని పమర్శించిన ఎంపీ



కొత్తగూడెం లోకల్ గైడ్: భద్రాద్రి కొత్తగూడెం పర్యటనకి శనివారం ఉమ్మడి ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి వచ్చారు. పర్యటనలో భాగంగా ఇటీవల గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స చేయించుకొని త్రీ ఇంక్లైన్ వారి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మాజి జెడ్పిటిసి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు గిడ్ల పరంజ్యోతి రావుని పరమర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీకి అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకని పరంజ్యోతి, జయమ్మ దంపతులు అందించారు. మాజీ జడ్పీ చైర్పర్సన్ కంచర్ల చంద్రశేఖర రావు, వారి వెంట ఉన్నారు.

# గాలి వాన బీభత్సం.... విరిగిన విద్యుత్ స్తంభాలు.



నిర్మల్ : లోకల్ గైడ్ :నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని కోలూరు గ్రామంలో ఆదివారం గాలి వాన బీభత్సం సృష్టించింది. బలమైన ఈదురుగాలులకు విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. అదేవిధంగా గాలి బీభత్సంతో వృక్షం నేలకు ఒరిగింది. మండలంలోని పలు గ్రామాల్లో బలమైన ఈదురుగాలితోపాటు వర్షం సైతం కురిసింది. ఒక్కసారిగా ఈదురు గాలులు వీయడంతో పాటు వర్షం కురవడంతో వాతావరణంలో మార్పు వచ్చింది. విపరీతమైన ఎండలు పెరిగిపోవడంతో ఉక్కపోత భరించలేక ప్రజలు నానా అవస్థలకు గురవుతున్నారు. ఎండ వేడిమి నుండి ఉపశమనం పొందేందుకు కూలర్లను వాడడంతో పాటు చల్లటి పానీయాలను సేవిస్తున్నారు. ఈదురు గాలులు వీయడంతోపాటు వర్షం కురవడంతో వాతావరణంలో మార్పు వచ్చి చల్లటి గాలులతో ప్రజలు ఉపశమనం పొందారు. అయితే విద్యుత్ స్తంభం విరిగిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. విద్యుత్ శాఖ సిబ్బంది స్పందించి యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ స్తంభాలకు మరమ్మతులు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. వాతావరణ శాఖ సైతం పలు ప్రాంతాల్లో బలమైన గాలులతో పాటు వర్షాలు కురుస్తాయని ప్రకటించింది

# తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు , ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం



లోకల్ గైడ్: ఖమ్మం: నగరంలో ఆదివారం ఖానాపురం హవేలీ ప్రశాంతి నగర్ లో తెలంగాణ జన సమితి జిల్లా పార్టీ కార్యాలయాన్ని తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు , ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ప్రారంభించి కొలిపాక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సదస్సులో పాల్గొని మాట్లాడారు . ఉద్యమకారులు ఎవ్వరు ఐధైర్యపడొద్దు . కేసీఆర్ చెప్పిన మోసపూరిత మాటల వల్లే ఈ రోజు ప్రతిపక్షం లో ఉండటానికి కారణం . ఖమ్మం జిల్లా లో క్రియాశీలక పాత్ర పోషించడమే మన పార్టీ ముందు ఉన్న లక్ష్యం అని కోదండరాం కార్యకర్తలకు పిలుపునిచ్చారు . విస్తృత స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్న నాయకులకు ఎప్పుడు ప్రాధన్యత ఉంటుందన్నారు . కోట్లాడి తెలంగాణ తెచ్చిన దాంట్లో మనం ముందు వరసలో ఉన్నాం అని ఇపుడు చివరి వరుసలోకి నెట్టివేయబడ్డడానికి కారణం గతపాలకుల కుటీలత్వమే కారణం అన్నారు . జై తెలంగాణ అంటే ఆనాడు నవ్విన వాళ్ళు ఉన్నారనికొందరు ఆంధ్ర నాయకులు హేళన చేసి అవమానిస్తే రక్తం సల సల మసీలేదని గుర్తుచేశారు . ఎంత అవమానించినా మొక్కవోని దీక్షతో పోరాడమని , ఎంతోమంది ప్రాణత్యాగాల ఫలమే తెలంగాణ రాష్ట్రం సాధ్యం అయిందన్నారు . నిప్పు కొరకాస్ లాగా మండి బలిదానాలు చేసుకున్న విద్యార్థులు ఎందరో ఈ రాష్ట్రం కోసం పోరాడితే ఈనాడు ఏదో పదవులు ఆశించి ఆనాడు పోరాడలేదని ప్రచారాలు చేయడం కేసీఆర్ కుటుంబం పనిగా పెట్టుకుందన్నారు . తెలంగాణ వస్తె బ్రతుకుతో పాటు బ్రతుకుదెరువు ఉంటది అనుకున్నాం కానీతెలంగాణ వచ్చినాక మనల్ని పక్కకు నెట్టేశారని ఆవేదన వ్యక్తంచేశారు . తెలంగాణ ను పక్కకు పెట్టీ భారత పార్టీ పెట్టుకున్నరు ఇంత పోరాడినందుకు కనీసం ఇల్లు అయినా ఇస్తారనుకున్నాం కానీ ఇవ్వలేదని అన్నారు . ఈ ప్రభుత్వంలో కాస్త గుర్తింపు వచ్చిందని కౌన్సిల్ లో కూడా ఉద్యమ కారులు గురించి లేవనెత్తాను అన్నారు . ప్రతి ఉద్యమ కారుడికి 250 గజాల జాగా ఇస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు . ఉద్యమ కారుల మిగిలిన దానికి కూడా పోరాడాల్సిన అవసరమే ఉన్నది .మన ఆకాంక్ష ను ప్రభుత్వానికి తెలిజేస్తా , హామీ అమలు అయ్యేలా ప్రయత్నం చేస్తానని తెలిపారు . ఉద్యమ రికార్డు ను కాపాడాల్సిన అవసరం ఉందనికేసీఆర్ పాత్ర లేదని అనను కానీ , ఆయన పాత్ర తక్కువఅనిసకల జనుల పోరాట ఫలమే తెలంగాణ సాధ్యం అయిందన్నారు . చరిత్ర వక్రీకరించబడుతుంది ,-న్ని మనం మార్చాలని కేవలం కేసీఆర్ మాత్రమే తెలంగాణ సాధకుడని , ఉధ్యామకారులను హేళన చేసి బలవంతంగా పక్కకు నెట్టివేశారని వివరించారు . పార్టీ ఐతే పెట్టాం కానీ , డబ్బుల తో నిండిపోయిన ఈ రోజుల్లో నెట్టుక రాలేకపోతున్నామని రాజకీయాలు డబ్బు చుట్టూ కాకుండా ప్రజల చుట్టూ తిరగాలని కోరుతున్నట్లు ప్రకటించారు . ఖచ్చితంగా రాజకీయాలు మారాలని జిల్లాలో , రాష్ట్రం లో మా బలం తక్కువే అయినా 7 ఏళ్లు గడిచినా కూడా దుకాణం బంధు మాత్రం చేయలేదన్నారు . కాళేశ్వరం వద్దు అన్నా కేసీఆర్ వినలేదన్నారు .కరెంట్ కొనుగోలులో కూడా లోపాలున్నాయన్నాం . ఇపుడు మేము చెప్పింది నిజం అయిందని స్పష్టం చేశారు . పని చేసుకుంటూ పోతే ఫలితం అదే వస్తుందని100 ఏళ్ళు పోరాడితే గాని దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని మనషులుగా మిగలాలి డబ్బులుగా , భూములుగా కాదన్నారు . 7 ఏళ్లలో చాలా నిస్పృహకు గురయ్యం కానీ మూత వేసుకోలేదని ఎక్కడో ఒక దగ్గర లక్ష్యాన్ని చేరుకుంటాం అని కార్యకర్తల్లో మనోధైర్యం కల్పించాలని నాయకులకు సూచించారు . త్వరలో విస్తృత స్థాయి సమావేశం ఉంటుందని నిరుద్యోగం ఈ జిల్లాలో బాగా ఉందని , ఉపాధి అవకాశాలు లేక మాదక ద్రవ్యాలకు , డ్రగ్స్ కు అలవాటు పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని అన్నారు . కుల గణన గొప్ప విషయం అని కష్టం లేకపోతే ఫలితం ఉండదు . మా కష్టానికి ప్రతిఫలమే తెలంగాణ రాష్ట్రం మేమే , మాకే అంటే కుదరదు మానవీయ మార్చేందుకు మీరందరూ కలసి రావాలి . వారం రోజుల్లో జిల్లా కమిటీ ప్రకటిస్తాం అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ గోపగాని శంకర్రావు , తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులుగా షేక్ సర్దార్ హుస్సేన్ , తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్ , రాష్ట్ర యువజన సమితి రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సలీం పాషా , తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ కేవీ కృష్ణారావు , ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పసుపులేటిన ఆసరయ్య , ఖమ్మం నగర నాయకులు ఎస్కే మహబూబ్ బాషా , జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు ప్రసాద్ ,

వైరా నియోజకవర్గ నాయకులు ఎస్కే అక్బర్ , డేవిడ్ తదితరులు పాల్గొన్నారు .



## భారజల కేంద్రం నందు పోలీసుల మాక్ డ్రిల్



భద్రాద్రి కొత్తగూడెం లోకల్ గైడ్: ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో అశ్వాపురం నందు గల హెవీ వాటర్ ప్లాంట్ నందు మాకు డ్రిల్ ను నిర్వహించడం జరిగింది. శనివారం హెవీ వాటర్ ప్లాంట్ నందు ఈ మాక్ డ్రిల్ ను నిర్వహించరు.ఏదైనా అత్యవసర



సమయంలో మరియు ఆకస్మిక దాడి జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,సందర్భానుసారంగా రక్షణ కొరకు తీసుకోవాల్సిన చర్యలను సిబ్బందికి తెలియపరుస్తూ ఈ మాక్ డ్రిల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని డిఎస్పీ వెల్లడించారు.భారజల కేంద్రంలో ఉద్యోగులు పనిచేసే చోట మరియు కాలనీలో నివసించే వారి కుటుంబాలు అత్యవసర సమయంలో అలారం సిస్టంను వినియోగించినప్పుడు పాటించవలసిన నియమ నిబంధనల గురించి వివరించరు.ఈ కార్యక్రమంలో సిఐఎస్ఎఫ్ కమాండెంట్ అమిత్ కుమార్, ఎస్డిపిఓ మణుగూరు రవీంద్ర రెడ్డి గారు, అశ్వాపురం సిఐ జి అశోక్, ఎస్ఐ మధు ప్రసాద్ మరియు సిఐఎస్ఎఫ్ సిబ్బంది అశ్వాపురం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## : రాజీవ్ యువ వికాసం పథకంకు సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తి వేయాలి.

### మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు తల్లమల్ల హసేన్



నల్లగొండ(లోకల్ గైడ్) :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు సిబిల్ స్కోర్ ఆధారంగానే ఎంపిక చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు పూర్వ సహాయ ప్రభుత్వ న్యాయవాది తల్లమల్ల హసేన్ తీవ్రంగా ఖండించారు. సిబిల్ స్కోర్ నిబంధన వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బి సి, మైనారిటీ ఇబీసీ లలో ఉన్న నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు 6000 కోట్ల రూపాయలతో 5లక్షల మందికి రుణాలు ఇవ్వాలని నిర్ణయం చేసి దరఖాస్తులు స్వీకరించింది. ప్రభుత్వ నిర్ణయతో 16 లక్షల మంది నిరుద్యోగ యువత, నిరుపేదలు, దళితులు గిరిజనులు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులు స్వీకారణ పూర్తి అయిన తరువాత సిబిల్ స్కోర్ ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం లబ్ధిదారుల నోట్లో మట్టికొట్టడమే అవుతుంది విమర్శించారు. అంబేద్కర్ అభయహస్తం పేరుతో అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతి నిరుపేద దళితునికి 12 లక్షల రూపాయలు పూర్తి సబ్సిడీ రూపేనా ఇస్తామని అన్నారు ఇప్పటివరకు ఊసే లేదని, 1లక్ష నుండి 4లక్షల నిబంధనతో పేదల బతుకుల్లో ఇలాంటి మార్పు రాదని అన్నారు. కనీసం 10లక్షలు వరకు నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందిచలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధన ఎవ్వరి ప్రయోజనలకోసం. ప్రభుత్వం నిర్ణయం వలన అనేక మంది పేదలకు ఒక్కరికి కూడా రాజీవ్ యువ వికాసం రుణాలు వచ్చే అవకాశం లేదనీ అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సిబిల్ స్కోర్ నిబంధనను ఎత్తివేయాలని మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుందనీ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## 30 దేశాల ప్రతినిధులు రాక



హైదరాబాద్ , (లోకల్ గైడ్) మే 11:హైదరాబాదులో నిర్వహిస్తున్న ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొనేందుకు వచ్చిన కొంతమంది పోటీ దారులు నాగార్జునసాగర్ సమీపంలో ఉన్న బుద్ధవనం రాక సందర్భంగా నాగార్జునసాగర్ సమీపంలో ఉన్న బుద్దవనంలో ప్రభుత్వ యంత్రాంగం ఏర్పాట్లన్నీ పూర్తి చేసింది.



సుమారు 30 దేశాలకు చెందిన ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొనే పోటీదారులు సోమవారం నల్గొండ జిల్లా ,నాగార్జునసాగర్ ప్రాజెక్టు వద్ద ఉన్న బుధవానాన్ని సందర్శించనున్నారు. ముందుగా వీరు హైదరాబాద్ నుండి బయలుదేరి నల్గొండ జిల్లా, చింతపల్లి సమీపంలో ఉన్న అతిథి గృహం వద్ద కాసేపు ఆగుతారు. అనంతరం అక్కడి నుండి బయలుదేరి విజయ్ విహార్ చేరుకుంటారు. అక్కడ ఫోటో సెషన్ తర్వాత బుద్ధవనం చేరుకుంటారు. ఈ సందర్భంగా సుమారు 24



మంది లంబాడా కళాకారులు వారికి లంబాడా నృత్యంతో స్వాగతం పలకనున్నారు. మహా స్థూపం వద్ద స్వాగతం అనంతరం స్థూపం కనిపించేలా ఫోటో సెషన్ ఉంటుంది. ఇందుకుగాను అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ తర్వాత మహా స్థూపం లోకి ప్రవేశించిన తర్వాత మహా స్థూపానికి సంబంధించిన వివరాలను పురావస్తు శాఖ ప్రతినిధులు వివరించడం జరుగుతుంది.అక్కడే ప్రపంచ సుందరీమణులు ధ్యానం తర్వాత ఇక్కడే 25 మంది బౌద్ధ సన్యాసులు బైలికుప్ప మహా బోధి పూజలు నిర్వహించడం జరుగుతుంది. అనంతరం జాతక వనాన్ని సందర్శిస్తారు. బుద్ధవనం ప్రాముఖ్యతను పురావస్తు మరియు టూరిజమ్ ప్రతినిధి శివనాగిరెడ్డి ప్రపంచ సుందరీమణులకు వివరిస్తారు.జాతక వనం సందర్శన అనంతరం బుద్ధ చరితం పై 18 మంది కళాకారులు ఇచ్చే ప్రదర్శనను తిలకిస్తారు .రాత్రి భోజనం అనంతరం తర్వాత వీరు తిరిగి హైదరాబాద్ వెళ్ళనున్నారు.

## కుంపు కరాటే తో క్రమశిక్షణ ఆత్మ రక్షణ

### మున్సిపల్ చైర్ పర్సన్

### బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, సిఐ నరసింహారావు




కొత్తూరు. (లోకల్ గైడ్) :కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని బోధివర్మ కరాటే కుంపు గ్రాండ్ మాస్టర్ నరసింహ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్పర్సన్ బాతుకు లావణ్య దేవేందర్ యాదవ్, సీఐ నరసింహారావు హాజరై మెమోలు, బెల్టులు అందజేశారు. అలాగే కొంగర చాణక్య బ్లాక్ బెల్ట్. దివ్య దినేష్ శ్రీ చందన, బ్రౌన్ బెల్ట్ లను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు తల్లిదండ్రులు కరాటేలో ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పలు కరాటే విన్యాసాలు ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులకు బెల్టులు, ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రసన్న లత యాదయ్య, కాంగ్రెస్ పార్టీ షాద్నగర్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రల సురేందర్ కరాటే మాస్టర్లు ప్రభు, శ్రీరాములు, శ్రీశైలం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## : రేపు పెంజర్ల లో

## అనంత పద్మనాభుడి కళ్యాణ మహోత్సవం

### ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చెవులపల్లి ప్రతాపరెడ్డి

### పార్టీలకు అతీతంగా భక్తులందరూ స్వామివారి కల్యాణంలో పాల్గొనాలి

### మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి



కొత్తూరు (లోకల్ గైడ్) :కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ అనంత పద్మనాభ స్వామి కళ్యాణం రేపు ఉదయం 10 గంటలకు వెంచర్ల లో అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే చెవులపల్లి ప్రతాపరెడ్డి హాజరు కాలన్నారు. భక్తులందరూ స్వామివారి కళ్యాణం లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు.

## పదవతరగతి లో

## అత్యధిక ప్రతిభ కనపరచిన విద్యార్థులకు అభినందన

: పదవ తరగతిలో అత్యంత ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులకు శ్రీ కోదండ రామాలయం యాదవపాలెం నిజాంపట్నం వారి ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం శనివారం రాత్రి జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజాంపట్నం మండల జడ్పిటిసి సభ్యులు నరాసుబ్బయ్య గారు హాజరైనెరు. ఆయన మాట్లాడుతూ పదవ తరగతిలో 550 మార్కులు సాధించడం గొప్ప విషయం అని విద్యార్థులందరూ కూడా క్రమశిక్షణతో నడుచుకొని ఉన్నత శిఖరాల అవరోధించాలని ఆయన కోరారు. కోదండ రామాలయ పరిధిలోని 550 పైబడి మార్కులు సాధించిన గంగుల దేవి శ్రీ, దొంతిబోయిన రూపేష్, దొంతిబోయిన వెంకట నన్నూరమ్మ, మువ్వా శివ వీరకుమార్ ,కుర్రా తన్మయిశ్రీ, మరక మురారి, కుర్రా తేజ సాయి లను శాలువా, మెమెంటు, మెడల్, ప్రైజ్ మనీ తో సత్కరించటం జరిగినది. అంతేగాక జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య తన సొంత నిధులతో నిజాంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చదివి 585 మార్కులు సాధించి మండలం ఫస్ట్ వచ్చిన దొంతిపోయిన నన్నూరమ్మకు 5000 రూపాయల ప్రైజ్ మనీ మరియు మిగతా ఆరుగురు విద్యార్థులకు వెయ్యి రూపాయలు చొప్పున ప్రైజ్ మనీ ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమానికి గంగుల సాయి రమేష్ అధ్యక్షత వహించగా, దబ్బకూటి హరిబాబు మాస్టర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు మరక శ్రీనివాసరావు, సొసైటీ ప్రెసిడెంట్ నరేష్ యాదవ్, మాజీ పంచాయతీ ప్రెసిడెంట్ నర్రా నాగేశ్వరరావు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మరక సుబ్బారావు , బీసీ సంఘం అధ్యక్షుడు గంగరాజు, నీటి సంఘాల అధ్యక్షుడు పోలిరాజు, గ్రామ పెద్దలు నర్రా వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఆర్మీ నర్రా సుబ్బయ్య, గౌరవాధ్యక్షులు నర్రా నాగభూషణం, హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు దబ్బకూటి వెంకట బొట్లు, రిటైర్డ్ ఉద్యోగి చుక్క నరసింహారావు, పైడి నాగేంద్ర కుర్ర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## క్రిమిసంహారక మందు కలిపిన నీళ్లు తాగి మేకలు మృతి

: అమరచింత మునిసిపాలిటీ పరిధిలోని కొత్త తాండకు చెందిన సోమ్లా నాయక్ తన రెండు మేకపిల్లలు క్రిమిసంహారక మందు కలిపిన నీళ్లు త్రాగి మృతి చెందినట్లు ఆదివారం తెలిపారు. కొత్త తాండకు చెందిన సోమ్లా నాయక్ మేకలు అమరచింతకు చెందిన కొట్టం వెంకటేశ్వర్ రెడ్డి పొలంలో మేతకు వెళ్లాయి. ప్రతిరోజు నీ మేకలు నా పొలంలో మేపుతావ్ అంటూ గతంలోనే వెంకటేశ్వర రెడ్డి తన హెచ్చరించాడని సోమ్లా నాయక్ తెలిపారు. ఈ క్రమంలో తన మేకలు ఆదివారం వెంకటేశ్వర్ రెడ్డి పొలంలో మేసేందుకు వెళ్ళగా ఆయన క్రిమిసంహారక మందు కలిపిన నీళ్లను మేకలకు తాగించాడని అందువల్లే తన మేకలు మృతి చెందాయని ఆరోపించారు. తనకు న్యాయం చేయాలని సోమ్లా నాయక్ దీనంగా ప్రాధేయపడ్డాడు. మూగజీవాలను పొట్టన పెట్టుకున్న కొట్టం వెంకటేశ్వర్ రెడ్డి నుండి తనకు న్యాయం కావాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే వెంకట్ రెడ్డి వాదన మరోలా ఉంది తను క్రిమిసంహారకమందు నీళ్లు కోసం పెట్టానని తన ఆవు కూడా ఆ నీళ్లు తాగి మృతి చెందింద ని అనుమానం వ్యక్తం చేశాడు. మేకలు చనిపోయినందుకే తన ఆవుకు వేముల నాయక్ ఆ నీళ్లు తాగించడం వల్ల తన ఎద్దు చనిపోయిందని ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు.

## ఆపరేషన్ సింధూర్ ఆగదు

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి

: 26 మంది భారత పౌరులను పొట్టన పెట్టుకున్న పాకిస్తాన్ ఉగ్రవాదులను ఏరి వేసేందుకు ప్రధాని మోడీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ఆత్మకూరులో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తుందని ఉగ్రవాదులకు ఆశ్రయమిస్తుందని ఆరోపించారు. పహల్గాం దాడిలో భారత మహిళల సింధూరాన్ని చెరిపేసి మోడీకి చెప్పుకో అన్నారని మోడీ అదే మహిళల చేత 25 నిమిషాల్లో 100

## వన్ నేషన్ వన్ ఎలక్షన్

### అనే అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న

రామగుండం:మే11. వన్ నేషన్ వన్ ఎలక్షన్. ఆదివారం ఎన్టీపీసీ కృష్ణ నగర్ బీజేపీ నాయకులు బుర్ర నరేష్ గౌడ్ నివాసంలో జరిగిన వన్ నేషన్ వన్ ఎలక్షన్, అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా బీజేపీ ఇంచార్జ్ సోమరపు లావణ్య మాట్లడుతూ.. వన్ నేషన్ వన్ ఎలక్షన్ జరగడం వలన ఖర్చు తగ్గుతుంది, భారత దేశంలో ఆదాయం పెరుగుతుందని అన్నారు. మదర్స్ డే సందర్భంగా మహిళాలతో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు. సప్ప నాగ రాజు, బుర్ర నరేష్ గౌడ్, పొన్నం ప్రశాంత్, గోపాల్, భాగాల స్వామి, చేలకని శ్రీనివాస్, లాగిశేటి రవి, గుడెపు రాజయ్య, బుర్ర లత, మౌనిక, జ్యోతి, దేవి, జయ శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## సౌమ్య మిశ్రాని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే

ఎన్నో యేండ్ల నుండి చర్లపల్లి డివిజన్ సంబంధించిన కాలనీల కి చెందిన రెడ్డి కాలనీ, భగవాన్ కాలనీ, కృష్ణ నగర్,కాలనీ నుండి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షకాలం నుండి నీరు బయటికి పోలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జైల్ కి వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.సానుకూలంగా స్పందించిన జైళ్ల డైరెక్టర్ జనరల్గా సౌమ్య మిశ్రా అక్కడికి వెళ్లి సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వారం రోజుల క్రితం డా. బి ఆర్ అంబేద్కర్ సచివాలయం లో హెూం శాఖ ప్రత్యేక కార్యదర్శి రవి గుప్తని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలవగా వెంటనే సౌమ్య మిశ్రాకి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు డప్పు గిరి బాబు , నేమూరీ మహేష్ గౌడ్ ,ఎంకిర్యాల నర్సింహా, ఆనంద్ రాజు గౌడ్, పర్షు రామ్ , సాయి బాబా కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో క్రికెట్ పోటీలు....

### పోటీలో పాల్గొన్న జిడికె 2వ. ఇంక్లైన్, 11వ.ఇంక్లైన్ -ఏ టీం లు...

### క్రికెట్ టీం లకు టీ షర్ట్స్ పంపిణీ చేసి, ప్రారంభించిన ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్....

రామగుండం:మే 11. సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 2వ. ఇంక్లైన్, 11వ. ఇంక్లైన్ లో పని చేస్తున్న యువ ఉద్యోగులు ఆదివారం గోదావరిఖని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఫ్రెండ్స్ క్రికెట్ టోర్నమెంట్ ఇంచార్జీ సిర్ర మల్లికార్జున్ ఆద్వర్యంలో.. క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ ప్రారంభించారు. పోటీలకు ముందు ఇరు జట్ల క్రికెట్ టీం సభ్యులకు జిడికె 11వ. ఇంక్లైన్ ఏఐటియుసి గని ఇంచార్జీ సిద్దమల్ల రాజు, పిట్ సెక్రటరీ నాయిని శంకర్, సహాయ కార్యదర్శి గొడిశల నరేశ్ ల ఆర్థిక సహాకారంతో వారికి టీ షర్ట్స్ పంపిణీ చేశారు. ఇరు జట్ల క్రికెట్ టీం సభ్యులను ఎల్లా గౌడ్ అభినందిస్తూ భవిష్యత్తులో సింగరేణి ద్వారా మరిన్ని క్రికెట్ పోటీలను నిర్వహించేందుకు ఏఐటియుసి కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి యువ కార్మికులు సెలవు రోజుల్లో విశ్రాంతి తీసుకోకుండా, క్రికెట్ పోటీల్లో పాల్గొనడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుందని, ఉత్సాహంగా, ఆరోగ్యంగా ఉంటారని ఆయన పేర్కొన్నారు. వేసవి ఎండల ను లెక్క చేయకుండా కార్మికులు స్వయంగా క్రికెట్ పోటీలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్, సింగరేణి ఆర్జీ వన్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ సంతోష్ రెడ్డి, ఏఐటియుసి నాయకులు పొన్నాల వెంకటయ్య, చెప్యాల భాస్కర్, తాళ్ళపెల్లి శ్రీనివాస్, జాన్ కెన్నెడీ, ఏ.వి.ఎస్ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి లారీ ఢీకొని వ్యక్తి కి తీవ్ర గాయాలు..

గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణం లోని కసుకర్రు రోడ్డు ఆంజనేయస్వామి గుడి వద్ద ఆదివారం మట్టి టిప్పర్ ఢీకొని పొన్నూరు పట్టణానికి చెందిన కొప్పాక సత్యనారాయణ కి తీవ్ర గాయాలయ్యాయి. లారీ టిప్పర్ అతివేగమే ద్విచక్ర వాహన దారుడి నీ ఢీ కొట్టిందని స్థానికులు తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా పొన్నూరు ప్రాంతానికి మట్టి తరలిస్తున్న లారీలను అదుపు చేయకపోవడం ఈ ప్రమాదానికి గల కారణమని స్థానికులు తెలిపారు. క్షతగాత్రున్ని వైద్యశాలకు తరలించారు. పొన్నూరు అర్బన్ సీఐ వీర నాయక్ ఘటన స్థలాన్ని పరిశీలించి లారీని స్టేషన్ కు తరలించి డ్రైవర్ పై కేసు నమోదు చేశారు. ప్రమాదానికి గల కారణం పై విచారిస్తున్నారు.

## ఈనెల 13 నుంచి పాలిసెట్ పరీక్షలు!

పాలిటెక్నిక్ ఎంట్రన్స్-2025 పాలీసెట్ పరీక్షలను రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ లలోని 3 సంవత్సరాల ఇంజనీ రింగ్, నాన్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులతో పాటుగా.. వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా కోర్సుల ప్రవేశానికై ఈనెల మే 13వ తేదీ మంగళవారం రోజున ఉ. 11.00 గం. నుండి మ. 1.30 వరకు రాష్ట్ర వ్యాప్తం గా నిర్వహించుటకై నిబంధ నల ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు.పాలీసెట్-2025 కు రాష్ట్ర వ్యాప్తంగా 1,06,716 మంది అభ్యర్థులు 276 పరీక్ష కేంద్రాలలో హాజర వుతున్నారు. విద్యార్థులను పరీక్ష కేంద్రంలోనికి ఒక గంట ముందుగానే అనుమతిస్తారు. కాబట్టి విద్యార్థులు ఉ.10.00 గంటలకే పరీక్ష హాలులోకి చేరుకొని షీట్ లోని రెండు వైపుల వివరాలను పూర్తి చేసి సంతకం చేయవలసి ఉంటుంది. విద్యార్థులు తమ వెంట బ్లాక్ పెన్సిల్, ఏరేసర్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్ తప్పక తీసుకొని రావాలని సూచించారు పరీక్ష ప్రారంభం అయిన ఉ 11.00 గం.తరువాత ఒక్క నిమిషం ఆలస్యం అయిన అభ్యర్థిని పరీక్ష కేంద్రం లోనికి అనుమతించబ డరు. హాల్ టికెట్ మీద ఫోటో ప్రింట్ కానివారు ఒక పాస్ పోర్ట్ సైజు ఫోటో, ప్రూఫ్ (ఆధార్ కార్డు) తెచ్చుకోవలెను. అలాగే పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్ కానీ, ఏ ఇతర ఎలక్ట్రానిక్స్ వస్తువులు కానీ అనుమతించబడవు. ఇక ఇంజనీరింగ్ డిప్లొమా చేయాలనుకునే వారు గణితం 60 మార్కులు, భౌతిక శాస్త్రం 30 మార్కులు, రసాయన శాస్త్రం 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటుంది. వ్యవసాయం, ఉద్యానవన, వేటరినరీ డిప్లొమా చేయాలనుకునే వారు అదనంగా జీవశాస్త్రంలో మరో 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటుంది.

## శంకర్పల్లి మండల

## కురుమ సంఘం కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవం

శంకర్పల్లి మండల కురుమ సంఘం సర్వసభ్య సమావేశము మండల కురుమ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటయ్య కురుమ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కురుము సంఘం అధక్షులు కిష్టగోని సదానందం, జిల్లా ఉపాధ్యక్షులు రాపోలు నరసింహులు సమక్షంలో ఈ క్రింద తెలిపిన కార్యవర్గసభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మోకిల గ్రామానికి చెందిన బండమీది వెంకటయ్య, జన్వాడకు చెందిన మోత్కుపల్లి అశోక్, పిల్లిగుండ్లకు చెందిన ధరణి రాజు, మాసానిగూడకు చెందిన గంగ్యాడ శ్రీశైలం, సింగాపురంకు చెందిన జానంపేట మల్లేశంలను ఉపాధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా కొండకల్ గ్రామానికి చెందిన మోత్కుపల్లి మహిపాల్, సంయుక్త కార్యదర్శులుగా శేరిగూడ గ్రామానికి చెందిన చీర శ్రీనివాస్, గాజులగూడెం గ్రామానికి చెందిన నర్సింలు, కొండకల్ గ్రామానికి చెందిన గణేష్, గోపులారం గ్రామానికి చెందిన చీర సాయి, కోశాధికారిగా పర్వేద గ్రామానికి చెందిన వెంకటేష్, కార్యదర్శులుగా సంకేపల్లి గ్రామానికి చెందిన శేఖర్, టంగటూరు గ్రామానికి చెందిన వెంకటేశం, దోబీపెట్ గ్రామానికి చెందిన చంద్రశేఖర్, సలహాదారులుగా ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన రామచంద్రయ్య, మాజీ ఎంపీపీ నర్సింలు, వెంకటేష్, జంగయ్య, చెన్నయ్య, బాలరాజ్, నర్సింలు, ఈశ్వరయ్య, శ్రీశైలం రాజమౌళి అయిలయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారందరికీ రాష్ట్ర అధ్యక్షుడు,

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ

### కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్

):సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన పందుల శ్రీను గౌడ్,అశ్విని దంపతుల కుమారుడు సాయి తేజ గౌడ్ కుమార్తె సహస్ర ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమం నారాయణపురం మండలం రాఘవేంద్ర పంక్షన్ హాల్ లో జరిగింది.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్,భువనగిరి ఫేరోజ్ భాయ్,పత్రిక విలేకరి డాక్టర్ దువ్వ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తాటిచెట్టుపై నుండి జారిపడి గీత కార్మికునికి గాయాలు

):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామానికి చెందిన వట్టిపల్లి ముత్యాలు తాటి చెట్టు పై కళ్ళు తీస్తుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడ్డాడు, స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా వారు 108 అంబులెన్స్ లో రామన్నపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. తాడిచెట్టుపై నుండి జారిపడి తీవ్ర గాయాలైన వట్టిపల్లి ముత్యాలును ప్రభుత్వం ఆదుకోవాలని కోరుచున్నారు.

## మే 20 సమ్మె బుక్లెట్ ఆవిష్కరణ

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ప్రాధాన్యతను వివరించే బుక్ లెట్ ను స్థానిక పెద్దపల్లి సిఐటియు ఆఫీసులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ. గత వంద సంవత్సరాలుగా భారత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి. కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్లను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిందని. ఇవి అమలులోకి వస్తే 8 గంటల పని 12 గంటలుగా మారుతుందని. సమ్మె హక్కు నిర్వీర్యం అవుతుందని. సంగం రిజిస్ట్రేషన్ కఠిన తరం చేస్తున్నారని, దీనితో కార్మికులు సంఘం పెట్టుకునే హక్కును కోల్పోతారని. పిఎఫ్. ఈఎస్ఐ. బోనస్. గ్రాడ్యూటీ. సెలవులు లాంటి కార్మిక సంక్షేమ చర్యలన్నీ నిర్వీర్యం

## లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధు



: పట్టణంలోని లోబావి సమీపంలో ఉన్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి జయంతి సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రజలందరూ సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో అద్భుత విజయాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి,దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు,రేణిగుంట జడ్పిటిసి సంధ్యారాణి తదితరులు ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ,శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి కృపాకటాక్షాలు శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని అలాగే పేద ప్రజల మొహంలో చిరునవ్వు కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అనునిత్యం ప్రజల కోసమే శ్రమించిన మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి,చల్లగా ఉండాలని స్వామివారికి పూజలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పగడాల రాజు, యువజన విభాగం అధ్యక్షులు శ్రీవారి సురేష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫరీద్,మాజీ దేవస్థానం బోర్డు మెంబర్ మున్నా రాయల్,మాజీ కౌన్సిలర్ కంఠ ఉదయ్ కుమార్,పులి.రామచంద్ర,అప్పిని సుధాకర్, మోగరాల గణేష్, జనార్ధన్,జీవీకే రెడ్డి,విజయ, భారతమ్మ,చెంచయ్య నాయుడు,నారాయణ,నరేంద్ర, రాజేంద్ర, జొన్నలగడ్డ రవి,సాయి, సుధీర్, ప్రసాద్,సూర్య, యాకూబ్,అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## మధు కుటుంబీకులకు 5 లక్షల చెక్కు అందించిన టిడిపి నాయకులు



శ్రీకాళహస్తి రిపోర్టర్ బాబు : శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలంలో ఇటీవల రాజులపాలెంలోనీ విద్యుత్ సబ్ స్టేషన్ పనిచేస్తున్న వాచ్మెన్ మధు యాక్సిడెంట్ లో మరణించడం జరిగింది. ఆయన టిడిపి పార్టీ ప్రమాద బీమా సభ్యత్వం నమోదు చేసుకున్నాడు విషయాన్ని గుర్తించిన అక్కడ టిడిపి నాయకులు తెలుగుదేశం పార్టీ గుర్తించి 5 లక్షల చెక్కును రాజుపాలెంలో ఉన్న తల్లి మల్లేశ్వరికి అందజేశారు.ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి చెంచయ్య నాయుడు ,టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు పున్నారావు,క్లస్టర్ ఇంచార్జ్ చంద్రయ్య నాయుడు, గురువారెడ్డి, జగదీష్, మురుగయి నాయుడు. రాజుల పాలెం గ్రామస్తులు హర్షం వ్యక్త చేశారు.

## నేటి నుండి రేణుక ఎల్లమాంబ తిరుణాల మహోత్సవం



సిద్ధవటం మండల విలేకరి జాకీర్ హుస్సేన్ : మండల పరిధిలోని మాచుపల్లి గ్రామంలో పెన్నా నది ఒడ్డున వెలసిన శ్రీ రేణుక ఎల్లమాంబ అమ్మవారి ఉత్సవాలు 12వ తేదీ నుండి ప్రారంభమై ఐదు రోజులపాటు వైభవంగా జరుగుతాయని మాచుపల్లి గ్రామ పెద్దలు తెలిపారు. 12వ తేదీ రాత్రి దుజారోహణ అంకురారపడం, 13వ తేదీ అమ్మవారి ఊరేగింపు 14వ తేదీ అమ్మవారి కళ్యాణం మధ్యాహ్నం నుండి ఊరేగింపు రాత్రికి పాటకచేరి 14వ తేదీ రాత్రి అమ్మవారి కథ 15వ తేదీ ఉదయం 11 గంటలకు అమ్మవారికి బోనాలు ఊరేగింపు 15వ తేదీ మధ్యాహ్నం వృషభ రాజులచే బండలాగుడు పోటీలు జరుగుతాయన్నారు అలాగే 16వ తేదీ ఊరేగింపు వసంతోత్సవములు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి పాల్గొన భక్తులందరికీ 13వ తేదీ నుండి 16వ తేదీ వరకు అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. అదేవిధంగా బండలాగుడు పోటీలకు మొదటి బహుమతి ఒక్క లక్ష 1 16 రెండవ బహుమతి 70 వేల రూపాయలు 116 మూడవ బహుమతి 50 వేలు 116 నాలుగవ బహుమతి 30000 116 5వ బహుమతి 20,000 బహుమతులు అందజేస్తామని మాచుపల్లి గ్రామ పెద్దలు తెలిపార.

## ఘనంగా శ్రీ పెంచల లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు

మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి పక్కన జేఎంజే కళాశాల ఎదురుగా వెలసిన శ్రీ పెంచల లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ఆదివారం బ్రహ్మోత్సవాలను నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ జపం, నరసింహ హోమం, సుదర్శన హోమం, లక్ష్మీ హోమం, పూర్ణాహుతి, కుష్మాండబలి ఉత్సవ విగ్రహాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. సాయంత్రం శ్రీ లక్ష్మీ నరసింహ సహస్రనామావళి, లక్ష్మీ సహస్రనామావళి, దీక్షాహోమం నిర్వహించి తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమాలను దొడ్డపనేని చంద్రశేఖర్ నాయుడు ఆయన భార్య భారతి, కుమారుడు, కుమార్తెలు రాజా నాయుడు, రాణి రుచిత లు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు సోమవారం తెల్లవారుజామున గరుడసేవ ఊరేగింపుతో ప్రారంభమై ఉదయం 9 గంటల నుంచి 10-16 గంటల లోపు మిధున లగ్నమందు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణమహోత్సవం జరుగుతుందన్నారు. కళ్యాణంలో పాల్గొనదలచిన వారు 1116 రూపాయలు చెల్లించాలన్నారు. రాత్రి పవళింపు సేవతో ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు.

## దేశం కోసం దేశంతోనే మురళి నాయక్ వీరమరణం.



గిరిజన వీర మురళికి గిరిజన నేతలు ఘన నివాళి అర్పించిన గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, వైయస్సార్సీపి ఎస్టీ సెల్ జోనల్ ఇన్చార్జి బిలావత్ శంకర్ నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బాల నాయక్, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు సుంకన్న, రిటైర్డ్ రైల్వే ఉద్యోగి నారాయణ, రిటైర్డ్ ఉద్యోగి హత్తి నాయక్, మాజీ కౌన్సిలర్ అనిల్ అమృత రాజు మరియు గిరిజన సంఘాల నేతలు.ఆదివారం నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో గిరిజన సంఘాల నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ యుద్ధంలో మురళి నాయక్ పోరాటం తెగున, త్యాగం దేశంలోని ప్రతి పౌరుడికి స్ఫూర్తినిస్తుందన్నారు. మన దేశ ప్రజలు, మన కుటుంబం బాగుండాలని మనకోసం పోరాటం చేసి వారి కుటుంబానికి దూరమయ్యాడు ఇవాళ మన గిరిజనుడు. 1971 తర్వాత 2025 మళ్లీ పాక్ భారత్ మధ్య యుద్ధం జరిగిందన్నారు. దేశ ప్రజలు బాగుండాలని సైన్యంతో వెళ్లి మన కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహోనీయుడు మురళి నాయక్. ఎవరు ఎంత చెప్పినా నేను దేశం కోసం పోరాటం చేయాల్సిందేనని ధైర్యంగా ముందుకెళ్లిన మొట్టమొదటి వ్యక్తి మురళి నాయక్ అని గుర్తు చేశారు. ఆయన త్యాగం దేశానికి స్ఫూర్తి దయకమని చెప్పుకొచ్చారు.దేశం కోసం వీరమరణం పొందిన మురళి నాయక్ కుటుంబాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకొని వారిని అండగా ఉండాలని ప్రభుత్వాలను కోరారు. అనంతరం మురళి నాయక్ అమర్ హై, జోహార్ అంటూ నినాదాలు చేసి నివాళులు అర్పించారు.

## ఉచిత శిక్షణ కార్యక్రమం

ప్రకాశం జిల్లా దోర్నాల మండలం శాఖా గ్రంధాలయం దోర్నాల నందు తేదీ 11 5 20 25న ఉచిత





వేసవి శిక్షణ కార్యక్రమంలో పాల్గొనేటువంటి విద్యార్థిని విద్యార్థులు 12 మంది ముందుగా విద్యార్థి విద్యార్థులతో కథలు చదివించడం జరిగినది తదుపరి విద్యార్థిని విద్యార్థులతో కథలు చెప్పించడం జరిగినది ఫ్యాకల్టీ బి ఆదిలక్ష్మి గారితో వివిధ కార్యక్రమములో నిర్వహించడమైనది ఈ కార్యక్రమంలో అన్నియు గ్రంథ పాలకుడు బి వెంకట సుబ్బారెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది గ్రంథపాలకుడు మాట్లాడుతూ వేసవి శిక్షణ తరగతులకు మీ తోటి విద్యార్థిని విద్యార్థులను ఎక్కువ మంది వచ్చేటట్టు చూడవలెనని తెలియజేయడం జరిగింది అలాగే వేసవికాలంలో ఎండలకు బయట తిరగకుండా గ్రంధాలయానికి వచ్చి పుస్తకాలు చదువుకొని మంచి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాల్సిందిగా కోరడం జరిగినది

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు అన్నదమ్ములు దుర్మరణం మరొకరికి తీవ్ర గాయాలు ఆగి ఉన్న కంటైనటును ఢీకొన్న కారు

:రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అన్నదమ్ములు దుర్మరణం చెందారు.మరొకరీ పరిస్థితి విషమంగా ఉంది.ఈ విషాదకర ఘటన సత్యసాయి జిల్లా నల్లచెరువు మండలం పెద్ద ఎల్లంపల్లి



42వ జాతీయ రహదారిపై ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది.రహదారి పక్కన ఆగి ఉన్న కంటైనర్ వారి పాలిట మృత్యువుగా మారింది.గ్రామీణ సిఐ,నాగేంద్ర కుమార్, ఎస్సై మక్బూల్ బాషా తెలిపిన వివరాల మేరకు మదనపల్లికి చెందిన జయచంద్ర,నాగేంద్ర,తిరుపతికి చెందిన చలపతి అన్నదమ్ములు.నెల్లూరుకు చెందిన వేణుగోపాల్ అన్న అనంతపురంలో మృతి చెందారు.ఆయన అంత్యక్రియలకు వెళ్లి తిరిగి తమ స్వగ్రామమైన మదనపల్లికి కారులో వెళుతుండగా నల్లచెరువు మండలం,పెద్ద ఎల్లంపల్లి సమీపంలో 42వ జాతీయ రహదారి పై పక్కన నిలిచి ఉన్న మినీ కంటైనర్ వాహనాన్ని ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు కావడంతో కారులో ఉన్న మదనపల్లికి చెందిన మునిస్వామి కుమారులు జయచంద్ర(55),చలపతి(70), నాగేంద్ర (64) అక్కడికక్కడే మృతి చెందారు. వేణుగోపాల్ తీవ్రంగా గాయపడటంతో గమనించిన స్థానికులు 108 వాహనం ద్వారా కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.సంఘటనా స్థలానికి చేరుకున్న రక్షకబటులు మృతదేహాలను కుక్కంటి క్రాస్కు



చెందిన వందేమాతరం సేవ టీం సహాయంతో పంచనామా నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అనంతరం పోలీసులు ప్రమాదానికి గల కారణాలు ఆరా తీసారు.మృతిచెందిన వారిలో జయచంద్ర హెడ్ కానిస్టేబుల్ గా, నాగేంద్ర లెక్చరర్ గా,చలపతి ఏ.ఎస్.ఐగా ప్రభుత్వ ఉద్యోగాలు చేసి రిటైర్డ్ అయ్యారు.ఒకే కుటుంబంలో ముగ్గురు అన్నదమ్ములు ఒకేసారి కానరాని లోకాలకు వెళ్లడంతో ఆ కుటుంబ సభ్యుల రోదనలు ఆకాశాన్నంటాయి.ఈ ప్రమాదంతో మండలం మొత్తం విషాద ఛాయలు అలుముకున్నాయి.మండలంలో శనివారం రాత్రి సిమెంటు లారీ మినీ ఐచర్ వాహనాన్ని ఢీకొంది.ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు.పోలీసులు సిమెంటు లారీని పోలీస్ స్టేషన్కు తరలించి దెబ్బతిన్న మినీ ఐచర్ వాహనాన్ని పెద్ద ఎల్లంపల్లి గ్రామ సమీపాన ఉన్న 42వ జాతీయ రహదారి మలుపు వద్ద నిలిపి ఉంచడంతోనే ఈ ప్రమాదం జరిగిందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.అయితే పోలీసులు చేసిన చిన్న తప్పిదం వల్ల ఆగి ఉన్న కంటైనర్ వాహనాన్ని అతివేగంగా కారు ఢీకొనడంతో ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందినట్లు మండల ప్రజలు వాపోతున్నారు.ప్రమాదం జరిగిన చోటులో కంటైనర్ లేకపోతే ఇంత పెద్ద ప్రమాదం జరిగేది కాదని చర్చించుకుంటున్నారు.ఇప్పటికైనా మలుపు వద్ద ఆగి ఉన్న మినీ కంటైనర్ను తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన.....

## వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ వర్ధరేశ్వర రావు



:వరంగల్ ఉప్పరపల్లి క్రాస్ రోడ్ వద్ద ఉన్న కళ్యాణ లక్ష్మి గార్డెన్స్ లో ఐనవోలు మండలం నందనం గ్రామ మాజీ వార్డ్ మెంబెర్ న్యాలం సంపత్ కూతురు వివాహ శుభ కార్య వేడుకకు హాజరై మూడుముళ్ల బంధంతో ఒకటి అవుతున్న జంటను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ-వరదరాజేశ్వర్ రావు.ఈ కార్యక్రమంలో ఐనవోలు మండల అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోనెల సుదర్శన్ అకాల మరణం సంతాపం తెలిపిన మాజీ మున్సిపల్ చైర్మన్ సోదా రామకృష్ణ





నివాళులర్పించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ నడికూడా గ్రామ వాస్తవ్యులు గోనెల సుదర్శన్ అకాల మరణించగా వారి భౌతికాయాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ.

## ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి జయంతి ఉత్సవం



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు శ్రీలక్ష్మీనరసింహ స్వామి జయంతి సందర్భంగా శ్రీస్వామివారికి 108 కళాశాలతో అభిషేకం, శ్రీస్వామివారి కళ్యాణ మహోత్సవం అనంతరం మ12.00 గం:లకు పల్లకి ఊరేగింపు సేవ ఘనంగానిర్వహించడమైనది.తదుపరి మ12.30 నిలకు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించడమైనదని దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, కార్యనిర్వహణాధికారిసల్వాది మోహన్ బాబు ఒక ప్రకటనలో తెలియచేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తలు, దేవస్థానం మాజీ చైర్మన్,కేశిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి,వెంకటాపురం గ్రామం మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం,బోడ సుదర్శన్,తోట నాగయ్య,గ్రామ పెద్దలు,అర్చకులు, సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని సుంకిశాల కమాన్ చౌరస్తా దగ్గర వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 16 17 తేదీల్లో జరగబోయే జిల్లా కలెక్టర్ కార్యాలయ ముట్టడినీవిజయవంతం చేయాలని కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్ పి ఆర్ డి జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న వికలాంగులందరికీ అంథోదయ్యా రేషన్ కార్డ్స్ ఇచ్చి అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి దాంట్లో కూడా వికలాంగులకు స్పెషల్ కోటలో ఇండ్లు కూడా మంజూరు చేయాలని కోరడం జరిగింది. 2010 నుండి పెన్షన్ పొందుతున్న ప్రతి వికలాంగులకి యూ డి ఐ డి కార్డు పంపిణీ చేయాలని స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసిన వారికి వెంటనే ఎలాంటి షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలని,ఉపాధి హామీ పథకంలో వికలాంగులతో ప్రత్యేకంగా శ్రమ శక్తి సంఘాలను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు జారీ చేసి150 రోజులు పని కల్పించాలి రోజుకు 600 ఇవ్వాలని కూడా డిమాండ్ చేయడం జరిగింది.ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సమస్యలతో సతమతమవుతున్న వికలాంగులకు చేయూతనిచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కూడా ఎన్పిఆర్డిగా డిమాండ్ చేస్తున్నాము,ఈనెల 16 17 తేదీల్లో జరగబోయే ధర్నాకు అనేకమంది వికలాంగులు వచ్చి తమ ఆవేదనని చెప్పుకోవాలనీ మండలవికలాంగులకు పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి మండల గౌరవ అధ్యక్షులు ఏర్ర బజార్ మండల అధ్యక్షురాలు బర్ల పార్వతి మండల నాయకులు ఎదురుగట్ల రవి ఎదురుగట్ల సలామిటి ఎదురుగట్ల ఆనంద్ రావు ఎదురుగట్ల అంజమ్మ కొమరమ్మ కసుల వెంకటేశం తదితరు పాల్గొన్నారు.

## ఏపీ ప్రజలకు గుడ్ న్యూస్.. రేషన్ కార్డులపై కీలక అప్డేట్



**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం పట్టుదలతో అభివృద్ధి లక్ష్యంగా అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా వేగంగా ముందుకెళ్తున్నారు. ఈ క్రమంలో ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్న అంశాల్లో ఒకటి కొత్త రేషన్ కార్డుల జారీ. తాజాగా ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసిన వారు మళ్లీ అప్లై చేయాల్సిన అవసరం లేదని అధికార వర్గాలు వెల్లడించాయి. అప్పట్లో దాఖలైన దాదాపు 3.36 లక్షల అప్లికేషన్లు ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఇక మే 15 నుండి కొత్త రేషన్ కార్డుల కోసం 'మనమిత్ర' అనే వాట్సాప్ సేవ ద్వారా దరఖాస్తులను స్వీకరించనున్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ విషయం కొద్ది రోజుల క్రితం ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రజలకు మరింత సులభతరంగా సేవలు అందించాలన్న దృష్టితో, ఈ డిజిటల్ విధానం ద్వారా అప్లికేషన్ ప్రక్రియను తీసుకురావడం జరిగింది. జూన్ నెలలో కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసే దిశగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దీనివల్ల అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ లబ్ధి సులభంగా చేరే అవకాశం ఉంటుంది.

## "రష్యా యుద్ధాన్ని ముగించాలనుకుంటే.."

### కాల్పుల విరమణపై జెలెన్ స్కీ..



**న్యూఢిల్లీ,:** ఉక్రెయిన్ రష్యా యుద్ధంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. యుద్ధం ముగింపుకు సిద్ధంగా ఉన్నట్లు రష్యా ప్రకటించిన నేపథ్యంలో, చర్చలకు తాము కూడా సిద్ధంగా ఉన్నట్లు ఉక్రెయిన్ కూడా ప్రకటించింది. రష్యా యుద్ధ ముగింపు చర్చల్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ స్వాగతించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. రష్యా యుద్ధం ముగించడం గురించి ఆలోచించడం ప్రారంభించిందని, కానీ రష్యా వైపు నుంచి మే 12 నుంచి కాల్పుల విరమణ పాటించడమే మొదటి అడుగు అని ఆయన అన్నారు. "రష్యన్లు చివరకు యుద్ధాన్ని ముగించడం గురించి ఆలోచించడం ప్రారంభించారనేది సానుకూల సంకేతం మరియు ఏదైనా యుద్ధాన్ని నిజంగా ముగించడంలో మొదటి అడుగు కాల్పుల విరమణ," అని జెలెన్ స్కీ ఎక్స్‌లో రాసుకొచ్చారు. ఒక్క రోజు కూడా హత్యల్ని కొనసాగించడంలో అర్థం లేదని, రేపు మే 12 నుంచి రష్యా పూర్తి, శాశ్వత, నమ్మదగిన కాల్పుల విరమణను నిర్ధారించాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

## కుల గణన మీద అనుమానాలు ఉంటే ని నివృత్తి చేయడానికి సిద్ధంగా ఉన్నాం



**హైదరాబాద్, :** బీసీల హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుల గణనపై ఎవరైనా సందేహాలుంటే, తాము వాటిని స్వయంగా ప్రధాని సమక్షంలోనైనా నివృత్తి చేయడానికి సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు. ఆదివారం ఆయన ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో పారదర్శకంగా, లక్ష మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా కులగణన నిర్వహించామని, ప్రత్యేక కమిషన్ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ జరిగిందని తెలిపారు. "మహారాష్ట్ర, బీహార్, జార?ండ్ లాంటి రాష్ట్రాల్లో బీసీ గణనకు పొలిటికల్ సెట్బ్యాక్‌లు ఎదురైతే, తెలంగాణలో మాత్రం చైతన్యంతో పాటు చట్ట రూపం కూడా తీసుకొచ్చాం," అని మంత్రి పేర్కొన్నారు. బీజేపీపై తీవ్ర విమర్శలు చేస్తూ, "కుల గణనకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టుకు అఫిడవిట్ వేసిన చరిత్ర బీజేపీదే," అన్నారు. మహారాష్ట్రలో బీసీ గణన చేపట్టడంతో అక్కడి ప్రభుత్వాన్ని బీజేపీ కూల్చిందని, అలాగే బీహార్, జార?ండ్‌లోనూ కులగణన చేపట్టిన ప్రభుత్వాలను రాజకీయంగా భూస్థాపితం చేశారని ఆరోపించారు. బీజేపీ నేత లక్ష్మణ్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన మంత్రి, బీసీలను ముఖ్యమైన పదవుల నుంచి తివాచీకి నెట్టిన బీజేపీకి ఇప్పుడు బీసీ సంక్షేమంపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించే చట్టాన్ని తెలంగాణ ప్రభుత్వం తీసుకురావడం దేశానికి రోల్ మోడల్‌గా మారిందని తెలిపారు. తెలంగాణలో చేసిన కుల గణనను కేంద్రం కూడా పాటించాల్సి వస్తోంది. రాష్ట్ర బీజేపీ నేతలు ఈ చట్టాన్ని ఆమోదించి బీసీలకు న్యాయం చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం అని మంత్రి స్పష్టం చేశారు.

## నీటి హక్కులను ఆంధ్రాకు తాకట్టు పెట్టి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు..



**హైదరాబాద్, :** తెలంగాణలో సాగునీటి రంగాన్ని అభివృద్ధి చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషిని కాంగ్రెస్ పార్టీ తక్కువ చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. ఆదివారం ఆయన మీడియా ద్వారా విడుదల చేసిన ప్రకటనలో కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలతో అధికారంలోకి వచ్చి, అదే అబద్ధాలతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తోంది అంటూ హరీష్ రావు మండిపడ్డారు. సీతారామ ప్రాజెక్టుకు కేంద్ర జల వనరుల సంఘం, హైడ్రాలజీ అనుమతులు ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ అనుమతులేదంటూ ప్రజలను మభ్యపెడుతోందని ఆరోపించారు. 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్ట్ డీపీఆర్‌ను సీడబ్ల్యూసీకి సమర్పించిందని, అనంతరం 2021లో ఈ ప్రాజెక్టుకు అవసరమైన 113.795 టీఎంసీల నీటి లభ్యతను సీడబ్ల్యూసీ ఆమోదించిందని హరీష్ తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 6.74 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతోపాటు తాగునీరు, పరిశ్రమలకు అవసరమైన నీటిని కూడా అందించాలన్నదే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. సమైక్య పాలనలో నీటి దోపిడికి కాంగ్రెస్ నేతలు నోరు మెదపలేదని, కానీ ఇప్పుడు తెలంగాణ హక్కులను ఆంధ్రాకు తాకట్టు పెట్టే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ 90% పనులను పూర్తి చేసిన సీతారామ ప్రాజెక్టును కాంగ్రెస్ పార్టీ కోర్టు కేసులతో అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. "ఉత్తమ్ కుమార్ రెడ్డికి కనీస అవగాహన లేకుండా అనుమతుల్లేవంటూ మాట్లాడడం దుర్మార్గం," అని హరీష్ రావు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ సాగునీటి రంగంలో బీఆర్ఎస్ విజయాలను తాము సాధించినవిపించుకోవడం హాస్యాస్పదమని వ్యాఖ్యాగా చూనించారు. "తెలంగాణకు సాగునీటి విషయంలో 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన అన్యాయం చేస్తే, బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ళ పాలనలో విజయ బావుటా ఎగురవేసింది," అని హరీష్ రావు స్పష్టం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, నీటి వినియోగంలో సమర్థతను సాధించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.

# పాకిస్థాన్ స్వయంకృతాపరాధం



పాకిస్థాన్ స్వయంకృతాపరాధాలే ఈనాడు అనేక విధాలుగా వెంటాడుతున్నాయి. ఉగ్రవాదం విషసర్పాలకు నిధుల పాలు పోసి పెంచడమేకాక, తమ నీడలో ఆశ్రయం కల్పించడం ప్రపంచ వేదిక మీదనే కాదు, తమకు మద్దతు ఇచ్చే దేశాల దృష్టిలోనూ పలుచనైపోతోంది. ఆపరేషన్ సిందూర్ పేరున భారత్ పాకిస్థాన్ పరిధిలోని తొమ్మిది ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. వీటిలో పాకిస్థాన్ కోట్లీ మిలిటరీ క్యాంపస్‌కు కేవలం రెండు కిమీ దూరంలోనే మర్కాజ్ అబ్బాస్ ఉగ్రస్థావరం ఉందంటే ఏమనుకోవాలి? పాకిస్థాన్ రక్షణ మంత్రి కూడా ఉగ్రవాదులకు తమ ప్రోత్సాహం ఉండడం పొరపాటే అని ఒప్పుకున్నారు కూడా. ఆపరేషన్ సిందూర్‌లో హతమైన ఉగ్రవాదుల అంత్యక్రియలకు పాకిస్థాన్ సైనికులు హాజరు కావడం అనేక దేశాలు తప్పు పడుతున్నాయి. ఈ వాస్తవాలన్నిటినీ విస్మరించి పాకిస్థాన్ తన సార్వభౌమత్వానికి భారత్ తీవ్ర విఘాతం కలిగించిందని ప్రచారం చేయడం విస్మయం కలిగిస్తోంది. అణ్వాయుధాలను ఇప్పుడు ప్రయోగిస్తామని బెదిరిస్తోంది. అమెరికన్ సైంటిస్టుల ఫెడరేషన్ వివరాల ప్రకారం పాకిస్థాన్ తన అణ్వాయుధాలను తన దేశంలో అనేక చోట్ల గుట్టుగా పెట్టి ఉంచింది. భారత్‌కు 180 వరకు అణ్వాయుధాలు ఉండగా, పాకిస్థాన్‌కు 170 వరకు సరిసమానంగా అణ్వాయుధాలు ఉన్నాయని ఫెడరేషన్ పరిశీలనలో తేలింది. ఇంత భారీగా అణ్వాయుధాలను ఎలా సేకరించిందో అంతుపట్టడం లేదని అమెరికా కూడా ఆందోళన వ్యక్తం చేస్తోంది. పాకిస్థాన్ దగ్గర భూ ఆధారిత వ్యూహాత్మక, యుద్ధభూమి శ్రేణి బాలిస్టిక్ క్షిపణి హెచ్ఎటిఎఫ్ ఉంది. ఇవి గరిష్ఠంగా వంద కిలోమీటర్ల లోపు లక్షాలను ఛేదిస్తాయి. సింధుజలాల ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నట్టు ఎప్పుడైతే భారత్ ప్రకటించిందో అప్పటినుంచి అణ్వాయుధాలను ప్రయోగిస్తామని పాక్ హెచ్చరించడం మొదలు పెట్టింది. సింధుజలాలు అందకుంటే తమ దేశంలో జలవిద్యుత్ ఉత్పత్తికి, ప్రజల మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పాకిస్థాన్ భయపడుతోంది. అందుకనే అణ్వాయుధాల బూచిని చూపించి భారత్‌ను భయపెడుతోంది. భద్రతా మండలి సమావేశంలో ఇరుగుపొరుగు దేశాలైన భారత్, పాకిస్థాన్ ఉద్రిక్తతలు తగ్గించుకోవాలని, యుద్ధం వరకు పరిస్థితి తీసుకురావద్దని సూచనలు వచ్చినా పాక్ పెడచెవిని పెడుతోంది. రెండేళ్ల క్రితం సౌదీ అరేబియా పర్యటనలో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అల్ అరేబియా వార్తా ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఉభయ దేశాలకు యుద్ధం ప్రత్యామ్నాయం కాబోదని, అణుయుద్ధమే వస్తే ఎవరూ బతకరని అన్నారు. తాము అణ్వస్త్ర దేశమే అయినప్పటికీ, ఆత్మరక్షణ కోసమే తప్ప ఎవరిమీదనో ప్రయోగించడానికి కాదని కూడా ఆయన స్పష్టం చేశారు. మరి ఇప్పుడు అణ్వాయుధ ప్రయోగం గురించి ఎందుకు మళ్లీ ప్రస్తావిస్తున్నారో, ఎవరి అండచూసుకుని బెదిరిస్తున్నారో తెలియడం లేదు. అణ్వాయుధ ప్రయోగం ఆర్థికంగా ఎంతో నష్టం కలిగిస్తుంది. గత కొన్నేళ్ల నుంచి ఆర్థిక సంక్షోభంలో పాకిస్థాన్ కూరుకుపోతోంది. 2023 జూన్‌లో వరదల వల్ల పాకిస్థాన్ 30 బిలియన్ డాలర్ల వరకు నష్టపోయింది. చైనాతో సంబంధాలు పాకిస్థాన్‌ను అప్పుల ఊబిలోకి నెట్టేశాయి. చైనా పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ ఇస్లామాబాద్ శక్తికి మించిపోయింది. దీనివల్లనే పాకిస్థాన్ 64 బిలియన్ డాలర్ల వరకు చైనాకు రుణపడవలసి వచ్చింది. సౌదీ అరేబియాతో సాన్నిహిత్యం ఉన్నప్పటికీ పాక్‌కు గట్టెక్కేదారి కనిపించడం లేదు. షెహబాజ్ షరీఫ్ సోదరుడు నవాజ్ షరీఫ్ పాక్ ప్రధానిగా ఉన్నప్పుడు ప్రధాని మోడీ రెండు దేశాల మధ్య శాంతిని నెలకొల్పడానికి గట్టిగానే ప్రయత్నించారు. అంతకు ముందు 1999 ఫిబ్రవరిలో అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పాయ్ పాకిస్థాన్‌తో మైత్రికి ఎంతో కృషి చేశారు. లాహోర్‌కు బస్సు యాత్ర నిర్వహించారు.ఆ తర్వాతే కార్గిల్ యుద్ధం జరిగి భారత్ గెలిచింది. ఆ తర్వాత ఢిల్లీ ఖాట్మండ్ ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని ఉగ్రవాదులు హైజాక్ చేశారు. అప్పటి విదేశాంగ మంత్రి జస్వంత్ సింగ్ ఉగ్రవాదుల డిమాండ్‌కు తలవంచి కరడుగట్టిన ఉగ్రవాది మసూద్ అజర్‌ను విడుదల చేశారు.అప్పటి నుంచి పాకిస్థాన్ ప్రోత్సాహం వల్లనే ఉగ్రవాదుల మారణకాండ సాగుతోందనడానికి ఎన్నో సంఘటనలు ఉదాహరణగా నిలుస్తాయి. అయితే నేరుగా పాకిస్థాన్ అణ్వాయుధాలను ప్రయోగించేటంత శత్రుత్వస్థాయి ఇప్పటికింకా లేదని అణువిజ్ఞాన నిపుణులు చెబుతున్నారు. భారతదేశ కోల్డ్ స్టార్ డాక్ట్రిన్ (చల్లని ప్రారంభ సిద్ధాంతం) ప్రకారం పదాతిదళాలతో శత్రుసేనలను ఎదుర్కొంటాయి తప్ప ఎలాంటి అణ్వాయుధాలకు అవకాశం ఇవ్వరని నిపుణులు చెబుతున్నారు. అయితే మున్ముందు రెండు దేశాలు ప్రతీకారాలు పెంచుకోవడం, ఉద్రిక్తతలు కొనసాగించడం నిత్యం జరిగే పరిస్థితి కనిపిస్తోంది. రెండు వైపులా తమ లక్షాలను సాధించుకోవడానికి భౌగోళికంగా సైన్యాలు పోరాటం సాగిస్తుంటాయి. అందువల్ల అణ్వాయుధ ప్రయోగం వైపు రెండు దేశాలు మొగ్గ చూపితే ప్రపంచ దేశాలకే సమస్యగా పరిణమించవచ్చు. రెండు దేశాల వద్దనున్న చెరో 160 అణ్వాయుధాలు యుద్ధక్షేత్రంలో వినియోగించవలసి వస్తే స్వల్పశ్రేణి వ్యవస్థలు కూడా కీలకంగా మారతాయి. అంతులేని తీవ్ర పరిణామాలకు దారితీస్తాయి. సైనిక బలగాలను పెంచుకోవడం, విపరీతంగా నిధులు వెచ్చించడం, ఆయుధాగారాలను ఎప్పటికప్పుడు ఆయుధాలతో భర్తీ చేసుకోవడం ఇవన్నీ తీరని అనర్థాలే. అందుకనే భారత్‌పాకిస్థాన్ సంయమనం పాటించాలని, ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని ప్రపంచ అగ్రదేశాలు సూచనలు ఇస్తున్నాయి.

# సిపాయిలు సింహాలై గర్జించిన రోజు



దుర్మార్గపు పాలకుల మోసాలు, నిరంకుశ దౌర్జన్యాలు, కుట్రపూరిత పన్నాగాలపై విసిగి వేసారిపోయిన ప్రజల గుండెల్లో విప్లవ జ్వాల రగిలింది! నరాలలో ప్రళయ రుధిరం ఉప్పొంగింది! బానిస సంకెళ్లను తెంచివేయడానికి, స్వేచ్ఛా భారతావనిని ఆవిష్కరించడానికి సింహాల్లా గర్జించడానికి ఎదురు చూస్తున్న ప్రజల ఆరాటమే ఈ పోరాటానికి పిలుపునిచ్చింది. ఆ పిలుపే 1857 మే 10న భగ్గుమన్న సిపాయిల తిరుగుబాటు! ఇది కేవలం తిరుగుబాటు కాదు! భారతదేశ ప్రథమ స్వాతంత్ర్య సమర శంఖారావం ! 1857 రాకమునుపే వలస పాలకులు ప్రజల ఆర్తనాదాలు, సమస్యలు పట్టించుకోకుండా కేవలం భారత సంపదను దోచుకోవడానికి కంకణం కట్టుకున్నారు. కంపెనీ స్థానిక ప్రజల జీవనాధారమైన కులవృత్తులను తుంగలో తొక్కారు. మన ఎగుమతులపై పిడుగులాంటి పన్నులు, వారి దిగుమతులపై నామమాత్రపు పన్నులు విధించి దేశఆర్థిక వ్యవస్థను ఛిద్రంచేశారు. వారి దుర్మార్గపు ఆర్థిక దోపిడీ, వివక్షాపూరిత పాలన, నూతన భూస్వామ్య విధానాలు ప్రజలకు నరకం చూపించాయి. వారి దుర్నీతి సామాజిక విధానాలు కూడా విప్లవానికి ఊపిరి పోశాయి. పాశ్చాత్య విద్య, సంస్కృతిని బలవంతంగా రుద్దే ప్రయత్నం ప్రజలలో తీవ్రమైన పరాయీకరణ భావనను కలిగించింది. సాంస్కృతిక విధ్వంసం సృష్టించారు. మత మార్పిడులను ప్రోత్సహించారు. విదేశీ యుద్ధాల్లో భారతీయ సైనికులను బలిపశువులుగా వాడుకున్నారు. వేతనాలలో అమానవీయమైన తారతమ్యం చూపారు. భారతీయ సైనికులకు కనీసం పెన్షన్ కూడా లేదు. తమ హక్కులన్నీ కాలరాస్తున్నారన్న భావన పెరిగి ప్రజలు తీవ్రమైన ఆగ్రహంతో ఊగిపోయారు. అన్నింటా భారతీయుల కంటే యూరోపియన్లకే పట్టంకట్టారు. భూస్వామ్య దళారీలకు ఊడిగం చేస్తూ సామాన్య రైతుల ప్రయోజనాలను, హక్కులను కాలితోతన్నారు. రైతులను, వారి భూముల నుండి తరిమికొట్టారు. దీంతో ప్రజలు తమ భూమిని, వనరులపై తిరుగులేని ఆధిపత్యాన్ని సాధించాలని ఉగ్రంగా పోరాడటానికి సిద్ధమయ్యారు. గ్రామీణ ప్రాంతాల్లో రెవెన్యూ రాబందులను నియమించి, దళారులు, వడ్డీ వ్యాపారులను పెంచి పోషించి, గిరిజన భూములను ఆక్రమించి, స్వదేశీ పరిశ్రమలను నేలమట్టం చేసి, పన్నుల భారం మోపి భూస్వాములకు, దళారులకే లాభం చేకూర్చే ఈస్టిండియా కంపెనీ దుర్మార్గపు పాలనను సహించలేక పాలనకు వ్యతిరేకంగా రైతులు, శ్రామికులు, గిరిజనులు, అన్ని మతాల ప్రజలు ఐక్యంగా తమను తాము కాపాడుకోవడానికి సాయుధ తిరుగుబాటుకు దిగారు.సన్యాసి తిరుగుబాటు, వెల్లూరు తిరుగుబాటు, పైకా తిరుగుబాటు వంటివి ఆ పోరాట స్ఫూర్తికి ప్రతీకలు. ఈ ప్రతిఘటన ఉద్యమాలలో వేర్వేరు ఆవేదనలు ఉన్నప్పటికీ వారందరిదీ ఒకే లక్ష్యం బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి సమాధి కట్టడం! కంపెనీ దుర్మార్గపు పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయడానికి వారిని మరింతగా ప్రేరేపించాయి. కానీ 1857 లో జరిగిన తిరుగుబాటు భారతదేశంలో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా జరిగిన పోరాటాలలో ఒక ప్రత్యేక అధ్యాయం. అది తాత్కాలికంగా విఫలమైనా స్వాతంత్ర్య పోరాటానికి తిరుగులేని పునాదులు వేసి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది –అదే మొదటి స్వాతంత్ర్య సంగ్రామం లేదా సిపాయిల విప్లవం! ఈ విప్లవం భూస్వామ్య స్వభావానికి భయపడి ప్రేక్షక పాత్ర పోషించారు. బ్రిటిష్ కంపెనీ సైన్యం ఉపయోగించిన ఆధునిక మారణాయుధాల ముందు మన సిపాయిల సంప్రదాయ ఆయుధాలు ఏ మాత్రం నిలువలేకపోయాయి.చక్రవర్తిగా ప్రకటించిన బహుదూర్ షా పోరాడే శక్తి లేని వృద్ధుడు కావడం కూడా ఒక కారణం. అనేక కారణాల వల్ల ఈ విప్లవం 1858 మధ్యలో దారుణంగా అణచివేయబడింది. ఈ విప్లవం భారత చరిత్రలో ఒక పెను తుఫానును సృష్టించింది. బ్రిటిషు దుర్మార్గులు ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనను రద్దు చేసి విక్టోరియా రాణి పాలనను ప్రవేశపెట్టారు. భారత పాలనా వ్యవహారాలను పర్యవేక్షించడానికి వైస్రాయిని నియమించారు. ఈ విధంగా భారతదేశం బ్రిటిషు సామ్రాజ్యవాదంలోకి కూరుకుపోయింది. కానీ, ఈ విప్లవం రగిలించిన స్వాతంత్ర్య కాంక్ష ఎందరో యోధులకు స్ఫూర్తినిచ్చింది. వారి పోరాట ఫలితంగానే 1947 ఆగస్ట్ 15న మనకు స్వేచ్ఛ లభించింది. ఆనాటి విప్లవకారుల త్యాగం ఎప్పటికీ మరువలేనిది!

# సైన్యంలో మహిళల వీరోచిత పాత్ర



'పురుషుల విద్య, ఇతర నైపుణ్యాలను మహిళలకు కూడా అందిస్తే మన సమాజం త్వరితగతిన ప్రగతిని సాధిస్తుంది. ఏ దేశ పురోగతని లెక్కించాలంటే ముందుగా మహిళల అభివృద్ధితో పోల్చి చూడాలి' అంటూ బాబా సాహెబ్ అంబేద్కర్ అన్న మాటలు ఇటీవల రుజువయ్యాయి. పాకిస్థాన్‌తో ప్రస్తుతం జరుగుతున్న ఘర్షణ, దాడుల్లో ప్రధాన నాయకత్వం వహించింది మహిళలన్న విషయం మనం చూశాం. సోఫియా ఖురేషి, వ్యోమిక సింగ్ చాలా ధైర్యసాహసాలు ప్రదర్శించారు. ఇది మహిళల సాధికారతకు నిదర్శనం. తాము ఎందులోనూ తక్కువ కాదని, సమానం మాత్రమే కాదని, అంతకన్న ఎక్కువని నిరూపించారు. సోఫియా ఖురేషి దేశంలోనే కాదు, ప్రపంచంలో ముఖ్యమైన సందర్భాల్లో భాగస్వామ్యం పొందారు. 2006లో కాంగోలో ఐక్యరాజ్య సమితి తరపున పీస్ కీపింగ్ మిషన్‌కు భారతదేశం తరపున నాయకత్వం వహించారు. వ్యోమిక సింగ్ చాలా సమయాల్లో వైమానిక దళంలో కీలక పాత్ర పోషించారు. ఇది మనం కళ్లారా చూసిన సంఘటనలు. వాళ్లిద్దరిని చూసి దేశం గర్విస్తున్నది. దేశంలో సగభాగం ఉన్న మహిళలు భూమి మీద, ఆకాశంలో సగమని ఇద్దరు సైనికాధికారులు మనకు రుజువు చేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించగలరని ఈ సంఘటన మరోసారి రుజువు చేసింది. గత కొన్ని సంవత్సరాల వరకు సైన్యంలో మహిళలకు అంతగా ప్రాధాన్యం లేదు. అయితే చాలా సంవత్సరాల పోరాటం తర్వాత ప్రస్తుతం అన్ని విభాగాల్లోకి మహిళలకు అవకాశాలు కల్పిస్తున్నారు. ఇది కేవలం వారి ప్రతిభ ఆధారంగానే జరుగుతున్నది. భారత దేశంలో భవిష్యత్‌లో మహిళ శక్తిని అన్ని రంగాల్లో ప్రధానంగా చూడబోతోందనడానికి ఇది సాక్షం. గతంలో మహిళలకు, బాలికలకు ఎన్నో ఆంక్షలుండేవి. అయితే ఇన్ని పదుల సంవత్సరాల పోరాటం మహిళలను తల ఎత్తుకొని నిలబడేటట్టు చేసింది. మహిళా లోకం తల ఎత్తుకొని వాళ్లు నిలబడటం కాదు పురుషులు మహిళలను చూడాలంటే సమాన స్థాయిలో చూడటం కాదు, పురుషులు తల ఎత్తుకొని, వాళ్ల ఎదుగుదలను వీక్షించాల్సి వస్తుంది. ఇది శుభ పరిణామం. అంతేకాకుండా, విద్యా రంగంలో అమ్మాయిలు చూపిస్తున్న ప్రతిభ ఆశ్చర్యానందాలను కలిగిస్తున్నది. అది మెడిసిన్ కావచ్చు, ఇంజినీరింగ్ విద్య కావచ్చు. అన్నింట్లో బాలకలు, మహిళలు బాలురతో, పురుషులతో సమానం కాదు, కొన్ని సార్లు బాలికలదే హవా అంటూ దినపత్రికల్లో పతాక శీర్షికలు చదువుతున్నాం. దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ పరీక్షల్లో మహిళలు ప్రదర్శిస్తున్న ప్రతిభ సమాజాన్ని నివ్వెరపరుస్తున్నది. యుపిఎస్‌సి పరీక్షలు చాలా కష్టతరమైన పరీక్షగా ఉన్న విషయం అందరికీ తెలుసు. 1951లో మొదటిసారిగా యుపిఎస్‌సి పరీక్షల్లో ఒక మహిళ విజయం సాధించింది. 1927లో కేరళలోని ట్రావెన్‌కోర్ సంస్థానంలోని పతనంతిట్టలో జన్మించిన ఆమె పేరు అన్నరాజం. మద్రాసు రాష్ట్రంలోని చెన్నైలో ఎం.ఎ ఇంగ్లీషు చదివి, యుపిఎస్‌సి పరీక్ష రాసి విజయం సాధించింది. రాత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి, ఇంటర్వ్యూకు హాజరైంది. అయితే అప్పటి యుపిఎస్‌సి చైర్మన్ ఆర్ఎన్ బెనర్జీ నాయకత్వంలోని నిపుణుల బృందం అన్నరాజంను ఇంటర్వ్యూ చేసింది. ఆమె ఇంటర్వ్యూలో ఎంపికైన తర్వాత కూడా యుపిఎస్‌సి ఆమెకు ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఎఎస్) ఇవ్వడానికి నిరాకరించింది. దానికి బదులు ఇండియన్ ఫారిన్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) తీసుకోవాలని సూచించింది. అయితే అన్నరాజం ఆ సూచనను తిరస్కరించింది. దానితో వారికి అన్నరాజంకు ఐఎఎస్ ఇవ్వడం అనివార్యమైంది. ఆ తర్వాత ఆమె ముందుగా మద్రాసు రాష్ట్రంలో, ఆ తర్వాత ఢిల్లీలో చాలా కీలకమైన పదవులు పొంది దేశంలోనే మొదటి మహిళా ఐఎఎస్ అధికారిగా చరిత్ర సృష్టించింది. ఇది గతం అడ్డంకులు, అవరోధాలు, వివక్షలు, విమర్శలు అన్ని ఎదుర్కొని మహిళలు ఈ రోజు ఐఎఎస్ రంగం లో అద్వితీయమైన పురోగతిని సాధించారు.మహిళలు ఐఎఎస్ అధికారులుగా పనికి రారని 1951లో అన్నరాజంను అవమానపరిస్తే ఈ రోజు ఉప్పెన లాగా మహిళలు ఐఎఎస్ రంగాన్ని మహిళలదే అన్నట్టుగా విజయం సాధిస్తున్నారు. ఇందులో మహిళలకు రిజర్వేషన్ లేదు. పురుషులతో పోటీ పడాల్సిందే. గత పది సంవత్సరాల్లో ఐఎఎస్ రంగంలో మహిళలు సాధించిన ప్రగతి చూస్తే మన కళ్లను మనమే నమ్మలేం. 2018లో 24 శాతం మంది మహిళలు ఐఎఎస్‌లో ఎంపికైతే 2023 కు వచ్చేసరికి 34 శాతం వరకు ఎదిగారు. అయితే 2024 తుది పరీక్షల ఫలితాలను ఏప్రిల్ 22, 2025న ప్రకటించారు. అందులో మహిళలు 41 శాతం స్థానాలను సాధించారు.అంటే అయిదారు సంవత్సరాల్లో దాదాపు 17 శాతం ఎక్కువగా ఉద్యోగాలను సాధించుకున్నారు. అంతేకాకుండా గత నాలుగైదు సంవత్సరాలుగా చాలా సార్లు మొదటి రెండు స్థానాలను సాధించి, పురుషుల ఏకఛత్రాధిపత్యాన్ని దెబ్బకొట్టారు. 2024 సంవత్సరంలో జరిగిన పరీక్షల్లో మొదటి, రెండవ స్థానాలను సాధించడం మాత్రమే కాదు, మొదటి 25 మందిలో పదకొండు మంది మహిళలే. 2023 సంవత్సరంలో మొదటి ఐదు ర్యాంకుల్లో ఇద్దరు మహిళలే. ఇందులో మూడవ ర్యాంకు సాధించింది మన తెలంగాణ పాలమూరు బిడ్డ అనన్య రెడ్డి కావడం మనందరికీ తెలుసు. 2022 సంవత్సరంలో 25 మందిలో 14 మంది మహిళలు ర్యాంకులను సాధించుకున్నారు. ఇంకొక విషయం చెప్పుకోవాలి. మహిళల చైతన్యం, నిరంతర పోరాటాలు మరో విజయాన్ని సాధించిపెట్టాయి. వరకట్నం మహిళలకు, ముఖ్యంగా నూతన వధువులకు పెను శాపంగా ఉన్నది. ఇప్పటికీ దాని ప్రభావం కొనసాగుతూనే ఉన్నది. అయితే గృహ హింస చట్టం వచ్చిన తర్వాత పరిస్థితిలో మార్పు వచ్చింది. ఈ చట్టం దుర్వినియోగం అవుతున్నదనే విమర్శలు ఉన్నాయి. కానీ ఇది మహిళలకు, ముఖ్యంగా ఎటువంటి శక్తిలేని వారికి ఇది ఒక రక్షణ కవచమైంది. అందువల్ల 2010లో 8391 వరకట్నం హత్యలు జరగగా, 2024 నాటికి అవి 6 వేలకు పడిపోయాయి.సైన్యంలో మహిళల వీరోచిత పాత్ర కాని, అత్యున్నత అధికార యంత్రాంగం ఐఎఎస్‌లలో అద్భుతమైన ప్రతిభ కాని, వరకట్నం హత్యలను ఎదిరించి పోరాడిన తెగువ కాని మహిళల పురోగతికి అద్దం పడుతున్నాయి. ఇందుకు గల కారణాలు, భారత రాజ్యాంగం అందించిన హక్కులు, దానితో నిర్మాణమైన చట్టాలు, విద్యా రంగంలో వాళ్లు చేస్తున్న కృషి, ఉద్యోగాల్లో వాళ్లు ప్రదర్శిస్తున్న చొరవ అన్ని కూడా ఈ ఎదుగుదలకు కారణాలే. దానితో పాటు పదుల సంవత్సరాల నుంచి ఎంతో మంది మహిళా నాయకులు, సంస్థలు సాగించిన నిరంతర సంఘర్షణ కూడా ఒక ప్రధాన కారణం. ఆడిపిల్ల పుడితే బెంబేలుపడిపోయే తల్లిదండ్రులు తక్కువయ్యారు. ప్రస్తుతం తల్లులైన మహిళలు, యువతులు ఎక్కువ మంది చదువుకున్నవారే. మగవాళ్లు తమ మూర?త్వాన్ని ప్రదర్శిస్తే తల వంచుకొని బాధపడే తరం కాదు. ఇది విద్య, ఉద్యమాల వల్లనే సాధ్యమైంది. ఒకప్పుడు ఆడపిల్ల అంటేనే ఆమడ దూరం పరుగెత్తే కుటుంబాలు తగ్గిపోయాయి. ఇదంతా ఒక పరిణామాన్ని సూచిస్తున్నది. గత వేల సంవత్సరాలుగా విద్య, జ్ఞానానికి దూరంగా వున్న మహిళలు ఈ రోజు వాటిని తమ ప్రతిభతో సొంతం చేసుకుంటున్నారు. మగవారితో సమానంగా ఉద్యోగాలు చేస్తూ తమ కాళ్ల మీద తాము నిలబడుతున్నారు. గతంలో కొడుకులు లేకుండా తమను పున్నామ నరకాల నుండి ఎవరు బయటపడేస్తారనే మూఢత్వం కొద్దిగానైనా నశించింది. నిజానికి చాలా సందర్భాల్లో కొడుకుల కన్న కూతుర్లే నయమని నిరూపించే ఘటనలు ఎన్నో ఉన్నాయి. నిజానికి కూతుకు లేకుంటే బాధపడే తల్లిదండ్రుల సంఖ్య ఎక్కువైంది. గత కొన్ని ఏళ్ల కిందట ఆడవాళ్లే పుట్టవద్దని మొక్కుకునేవారు. ఇప్పుడు ఒక్క ఆడపిల్ల అయినా కావాలని కోరుకుంటున్నారు. అందుకే వర్తమానంలో 2020 దశకంలో ఈ లోకానికి వస్తున్న ఆడ శిశువులు గతంలో లాగా వివక్షను ఎదుర్కొనే అవకాశాలు తక్కువ. గతంలో వద్దనుకున్నాం. కానీ ఇప్పుడు ఎంతో సంతోషంతో ఆహ్వానిస్తున్నాం. ఎందరో మహానుభావుల దార్శనికత, మరెందరో మహిళా నాయకుల త్యాగాలు నేటి ఆడపిల్లలకు రాచబాటలు వేస్తున్నాయి. అందుకే ఈ లోకానికి వస్తున్న నూతన ఆడ శిశువులకు ఆహ్వానం పలుకుదాం. భవిష్యత్ ఇక ఎంత మాత్రం పురుషులది కాదు. ఏకఛత్రాధిపత్యం అసలు కాదు. భవిష్యత్ మహిళలదే.

## పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నాం: రాజ్‌నాథ్ సింగ్



**న్యూఢిల్లీ,:** ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులకు గట్టి జవాబు ఇచ్చామని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆదివారం ఉత్తర్ ప్రదేశ్ లో బ్రహ్మోస్ తయారీ యూనిట్ ను రాజ్‌నాథ్ సింగ్ వర్చువల్ గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నామని చెప్పారు. కేవలం పాకిస్తాన్ సరిహద్దే కాదు.. రావల్పిండి పైనా దాడి చేశామన్నారు. బ్రహ్మోస్ క్షిపణితో శత్రువుకు మన శక్తిని తెలియజేశామని అన్నారు. 40 నెలల్లోనే బ్రహ్మోస్ ప్రొడక్షన్ యూనిట్‌ను పూర్తి చేశారని ఇంత తక్కువ సమయంలో ఈ యూనిట్ సిద్ధం చేసిన వారికి అభినందనలు తెలియజేస్తున్నానని చెప్పారు. కాగా.. దాదాపు రూ.300 కోట్ల ఖర్చుతో బ్రహ్మోస్ ప్రొడక్షన్ యూనిట్ ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీనికోసం యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఉచితంగా 80 హెక్టార్ల స్థలాన్ని ఇచ్చింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యోగి మాట్లాడుతూ.. బ్రహ్మోస్ క్షిపణి పనితీరు ఎలా ఉంటుందో పాకిస్తాన్‌ను అడగండని చమత్కరించారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రపంచానికి భారత్ సందేశం ఇచ్చిందని చెప్పారు.

## మురళీ నాయక్ కుటుంబానికి రూ.50 లక్షలు, 5 ఎకరాల పొలం.. తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం!



**అమరావతి,:** సరిహద్దుల్లో దేశం కోసం పోరాడుతూ వీరమరణం పొందిన జవాన్ మురళీ నాయక్ అంత్యక్రియలు కాసేపటికి క్రితం ముగిశాయి. అగ్నివీరుడు మురళీ భౌతికకాయానికి స్వగ్రామం కళ్లితండాలో అధికారిక లాంఛనాలతో ప్రభుత్వం అంత్యక్రియలు నిర్వహించింది. వీరజవాన్‌ను కడసారి చూసేందుకు చుట్టు పక్కల గ్రామాల నుంచి జనాలు భారీగా తరలివచ్చారు. మంత్రి నారా లోకేశ్ మురళీ శవపేటికను మోశారు. అంతకుముందు మురళీ తల్లిదండ్రులను లోకేశ్ పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఓదార్చారు. మురళీ నాయక్ అంత్యక్రియల సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ 'దేశం కోసం ప్రాణాలర్పించిన వీరజవాన్ మురళీ నాయక్ కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగా అండగా ఉంటాయి. దేశ సరిహద్దుల్లో పాకిస్థాన్‌తో పోరాడుతూ మురళీ వీరమరణం పొందారు. చిన్నప్పటి నుంచి సైనికుడు కావాలని కలలు కన్నారు. తాను చనిపోతే జాతీయ జెండా కప్పుకునే చనిపోతానని మురళీ అన్నారు. దేశం కోసం పోరాడిన వ్యక్తి వీరజవాన్ మురళీ. సరిహద్దుల్లో సైనికుల త్యాగాల వల్లే మనం సురక్షితంగా ఉండగలగుతున్నాం. చిన్న వయసులోనే అగ్నివీర్ మురళీ నాయక్ చనిపోవడం బాధాకరం. వీరజవాన్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.50 లక్షల పరిహారం అందిస్తాం. 5 ఎకరాల పొలంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు రూ.300 గజాల ఇంటి స్థలం కేటాయిస్తాం. మురళీ తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తాం' అని తెలిపారు.

## ముఖ్యమంత్రిని బూతులు తిడితే పదవి వస్తుందనుకోవడం నీ అవివేకం..!

**హైదరాబాద్, :** ఈటెల రాజేందర్, మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈటెల మర్యాదస్తుడు అనుకున్నాం.. కానీ, ఆయనకు మతి తప్పిందని అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కావాలంటే మీ అధిష్టానాన్ని కాక పట్టుకో.. కానీ మా ముఖ్యమంత్రిని బూతులు తిడితే పదవి వస్తుందనుకోవడం నీ అవివేకానికి నిదర్శమని ఆయన అన్నారు. ఇంత కాలం రాజకీయాల్లో ఉండి చివరకు ఈ స్థితికి వస్తావని మేం అనుకోలేదని, ఈటెల రాజేందర్ ముందు నీ పిచ్చి వాగుడు కట్టి పెట్టి.. ఈ పిచ్చి ప్రేలాపనలు ఆపు అని అన్నారు. శాడిస్ట్, సైకో అని మాట్లాడావు.. మాకు అంతకు మించిన మాటలు కూడా వచ్చు.. అది గుర్తు పెట్టుకో అని అన్నారు. 30 ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఉండి నా కొడకా అన్న పదాలు వాడుతున్నవంటే నీ మానసిక స్థితి అర్థమవుతూనే ఉందని, నీ నీచ రాజకీయం కోసం మా ముఖ్యమంత్రి పైన దిగజారుడు భాష ఉపయోగిస్తే మాత్రం సహించమని ఆయన అన్నారు. మీరు నీచ భాష ఆపకపోతే మేం అంతకు మించిన భాషను వాడాల్సి వస్తోందని ఆయన అన్నారు.

## పాకిస్తాన్‌పై "బ్రహ్మోస్"తో భారత్ దాడి.!



**న్యూఢిల్లీ,:** పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా భారత్ "ఆపరేషన్ సిందూర్" పేరుతో పాకిస్తాన్‌లోని పలు ఉగ్రవాద స్థావరాలపై భీకర దాడులు చేసింది. ఈ దాడిలో జైషే మహ్మద్, లష్కరే తోయిబా ప్రధాన కార్యాలయాలతో పాటు వాటి ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసింది. 100కు పైగా ఉగ్రవాదుల్ని హతమార్చింది. అయితే, ఈ దాడుల్లో భారత్ "బ్రహ్మోస్ " సూపర్ సోనిక్ క్షిపణిని ఉపయోగించినట్లు తెలుస్తోంది. రాజస్థాన్ బికనీర్ ప్రాంతంలో క్షిపణికి సంబంధించిన బూస్టర్, నోస్ క్యాప్ లభించాయి. దీనిని బట్టి చూస్తే "ఆపరేషన్ సిందూర్"లో భారత్ ఈ క్షిపణిని ఉపయోగించినట్లు స్పష్టమవుతోంది. ముఖ్యంగా, పాకిస్తాన్ పంజాబ్‌లోని బహవల్పూర్ జైషే మహ్మద్ ఉగ్ర కార్యాలయంపై దీనిని ప్రయోగించి ఉండొచ్చని తెలుస్తోంది. బహవల్పూర్ అంతర్జాతీయ సరిహద్దు నుంచి 100 కి.మీ దూరంలో ఉంది. దీనిపై అత్యంత ఖచ్చితత్వంతో దాడి జరిగింది. భారత్, పాకిస్తాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణిని మోహరించడంపై ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ కవ్వింతల తర్వాత భారత్ పాకిస్తాన్‌లోని రఫీకి (షోర్కోట్), మురిద్ (చక్వాల్), నూర్ ఖాన్ (రావల్పిండి), రహీం యార్ ఖాన్, సుక్కూర్, చునియన్ (కసూర్) వైమానిక స్థావరాలతో సహా విస్తృత శ్రేణి వ్యూహాత్మక పాకిస్తాన్ సైనిక ఆస్తులను లక్ష్యంగా చేసుకుంది. పస్రూర్, సియాల్ కోట్ లోని రాడార్ లను కూడా నావనం చేసింది. దీంతో పాకిస్తాన్ ఎయిర్ ఫోర్స్ దారుణంగా దెబ్బతింది. ఇదిలా ఉంటే, ఈ దాడుల్లో కూడా బ్రహ్మోస్ ఉపయోగించి ఉండొచ్చనే ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి.

## పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరిస్తాం



హైదరాబాద్: పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రీ సీతక్క, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం విధ్వంసం అందరికీ తెలుసునని, ప్రభుత్వ పథకాలను కార్యదర్శులు ప్రజల దగ్గరకు చేర్చాలని సూచించారు. గతంలో గ్రామాలలో విఆర్ఎ, విఆర్ఒలు ఉండేవారని, వాళ్లు చేసే పనులు కూడా పంచాయతీ కార్యదర్శులపై పడడంతో పని ఒత్తిడి పెరిగిందన్నారు. పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లను పరిష్కరిస్తామని, కొంచెం సమయం పడుతుందని సీతక్క తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖలో చిక్కులు ముడులు లేకుండా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. నెలలో రెండో, నాలుగో శుక్రవారం అధికారులతో సమావేశాం ఏర్పాటు చేస్తామని సీతక్క వివరించారు. ఈ నెల 25 వరకు రెగ్యులరైజేషన్, ప్రమోషన్, నాలుగు సంవత్సరాల సర్వీసు గురించి అధికారులతో తాము చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# భారత్ - పాకిస్తాన్‌ల మధ్య కాల్పుల విరమణకు ప్రతిపాదించారు



భారత్ - పాకిస్తాన్‌ల మధ్య వివాదాలన్నీ ద్వైపాక్షిక చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలనేది చాలా కాలంగా భారత్ అనుసరిస్తున్న స్థిరమైన విధానం. కశ్మీర్ అంశాన్ని తొలి రోజుల్లో ఐక్యరాజ్యసమితి వద్దకు తీసుకుపోవడం వలన నష్టం జరిగిందనే అభిప్రాయం ఇండియాకు ఏర్పడింది. పాక్, భారత్‌ల మధ్య రెండు కీలకమైన ఒప్పందాలున్నాయి. 1972 నాటి సిమ్లా ఒప్పందం, 1999లో ప్రకటించిన లాహోర్ డిక్లరేషన్. రెండు దేశాల నడుమ ఏ వివాదం తలెత్తినా ఈ రెండు ఒప్పందాల పరిధిలో, ద్వైపాక్షిక చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని భారత్ చాలా కాలంగా దృఢమైన వైఖరితో ఉండేది. మూడో పక్షం మధ్యవర్తిత్వాన్ని భారత్ ఏనాడూ అంగీకరించలేదు. ఇందుకు భిన్నంగా రెండు దేశాల వివాదంలో ఇప్పుడు మూడో పక్షం తలదూర్చిందా? కాల్పుల విరమణకు భారత్, పాకిస్తాన్ దేశాలు అంగీకరించాయనీ, ఇది వెంటనే అమల్లోకి వస్తుందనీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా సాయంత్రం 5.30కి ప్రకటించారు. అమెరికా మధ్య వర్తిత్వం వహించి, రాత్రంతా చర్చలు జరిపిన ఫలితంగా ఈ ఒప్పందం సాధ్యమైందని కూడా ఆయన వెల్లడించారు. కామన్ సెన్స్‌నూ, తెలివిడినీ ఉపయోగించినందుకు రెండు దేశాలనూ ఆయన అభినందించారు. ఆ తర్వాత అరగంటకు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మీడియాతో మాట్లాడారు. కాల్పుల విరమణకు రెండు దేశాలూ అంగీకరించాయని ఆయన ధ్రువీకరించారు. సాయంత్రం ఐదు గంటలకే అమల్లోకి వచ్చినట్టు చెప్పారు. అయితే ఆయన ట్రంప్ ట్వీట్ ప్రస్తావన గానీ, అమెరికా మధ్యవర్తిత్వం గురించి గానీ మాట్లాడలేదు. ఈరోజు మధ్యాహ్నం 3:30కు పాకిస్తాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంవో), ఇండియా డీజీఎంవోకు ఫోన్ చేశారు. కాల్పుల విరమణకు ప్రతిపాదించారు. ఇద్దరి మధ్య ఒప్పందం కుదిరిందని మిస్రీ చెప్పారు. మూడో పక్షం జోక్యం లేకుండానే ఇరు దేశాలూ ఒప్పందానికి వచ్చాయనే విధంగానే ఆయన మీడియాతో మాట్లాడారు. ఆ తర్వాత ట్వీట్ చేసిన విదేశాంగ మంత్రి జైశంకర్ కూడా రెండు దేశాల మధ్య కుదిరిన ఒప్పందంగానే దీన్ని అభివర్ణించారు. రేపు సోమవారం నాడు రెండు దేశాల మధ్య చర్చలు జరగబోతు న్నాయని అధికారిక ప్రకటన వెలువడింది. రెండు దేశాల డీజీఎంవోలు మాట్లాడుకోవడానికి ముందు నుంచే అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో రెండు దేశాల ముఖ్య నేతలతో మాట్లాడుతున్నట్టుగా వార్తలు వెలువడ్డాయి. ఈ మొత్తం వ్యవహారంలో అమెరికా నిర్వహించిన పాత్రేమిటన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఉద్రిక్తతల సడలింపునకు కాల్పులు విరమణ పాటించాలని స్నేహపూర్వక సలహా మాత్రమే రెండు దేశాలకు ఇచ్చిందా? లేక చర్చల ప్రాతిపదికను తయారు చేసే మధ్యవర్తిత్వ పాత్ర పోషించిందా? ఒకవేళ మధ్యవర్తిగానే చర్చల ప్రాతిపదికను కూడా సిద్ధం చేసి ఉంటే దక్షిణాసియా భౌగోళిక రాజకీయాల్లో ఒక కీలకమైన మార్పు వచ్చినట్టే భావించా యుద్ధం అమానుషమై నది. అనాగరికమైనది. యుద్ధం కారణంగా దేశాలు, ప్రజలు తీవ్రంగా నష్టపోతారు. యుద్ధ ప్రమాదాన్ని నివారించడం వివేకవంతమైన చర్యే! కాల్పుల విరమణ ఆహ్వానించదగ్గదే! అయితే ఈ విరమణ వల్ల దేశం సాధించేది ఏమిటి? పోగొట్టుకునేదేమిటనే విశ్లేషణ కూడా అవసరం. యుద్ధం భారత్ ప్రారంభించలేదు. ఉగ్రవాదాన్ని ప్రయోగించి పాకిస్తానే కయ్యానికి కాలు దువ్వింది. బదులుగా పాక్‌లోని ఉగ్రవాద స్థావరాల మీద మాత్రమే భారత్ దాడులు చేసింది. నూరు శాతం కచ్చితత్వంతో చేసిన ఈ దాడులు పదును దేలిన భారత రణ వ్యూహానికీ, అద్భుతమైన సైనిక పాటవానికీ అద్దం పట్టాయి. భారత దాడులకు పాక్ నివ్వెరపోయింది. అధీన రేఖ వెంబడి విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడింది. జనావాసాలను టార్గెట్‌గా చేసుకొని దాడులకు దిగింది. ప్రాణనష్టం, ఆస్తి నష్టం భారీగానే జరిగినట్టు కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పరోక్షంగా అంగీకరించారు. మిగిలిన సరిహద్దు రాష్ట్రాల కంటే జమ్మూకశ్మీర్ ఈ దారుణాన్ని ఎక్కువగా భరించవలసి వచ్చింది. పసిపిల్లలతో సహా సాధారణ ప్రజలను బలి తీసుకుంటున్న మహమ్మారి యుద్ధాన్ని వెంటనే నిలిపివేయాలని కశ్మీర్ ప్రతిపక్ష నేత మెహబూబా ముఫ్తీ కన్నీళ్ళతో వేడుకున్నారు. యుద్ధాలను వేగిరపడి ప్రారంభించడం కాకుండా పూర్తి ప్రణాళికను రచించుకొని మొదలుపెట్టాలనీ, వీలైనంత వేగంగా ముగించాలనీ, శత్రువు ప్రతిఘటనా శక్తిని దెబ్బకొట్టి పోరాడకుండానే యుద్ధాలను గెలిచే మార్గాలను అన్వేషించాలనీ సన్‌షూ తన యుద్ధతంత్ర గ్రంథమైన 'ఆర్ట్ ఆఫ్ వార్'లో చెబుతాడు. ఈ నాలుగు రోజుల భారత దాడుల్లో సన్‌షూ చెప్పిన 'ఆర్ట్ ఆఫ్ వార్' కనిపించింది. ఉగ్రవాద స్థావరాలపై గురి తప్పకుండా, సరిహద్దులు దాటకుండా దాడి చేయడం, పలువురిని మట్టు పెట్టడంతోనే భారత్ సగం యుద్ధాన్ని గెలిచింది. పాక్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను ధ్వంసం చేయడం, ఎనిమిది కీలకమైన ఎయిర్ బేస్‌లను దెబ్బతీయటం, బాలిస్టిక్ మిసైల్‌ను గాల్లోనే పేల్చేయడంతో పాకిస్తాన్ దాదాపుగా చేతు లెత్తేసింది. ఈ దశలోనే పాక్ నేతలు అమెరికా శరణు కోరి ఉంటారనీ, అవమానకరమైన ఓటమి నుంచి కాపాడాలని విజ్ఞప్తి చేసి ఉంటారనీ అంచనాలు వెలువడుతున్నాయి. అమెరికా జోక్యం చేసుకున్న విషయం యథార్థం. అది ఏ మేరకు అన్నది తేలవలసి ఉన్నది. సాధారణ ప్రజలపై మారణ హోమం చేయడం తప్ప పాకిస్తాన్ సాధించిందేమీ లేదు. భారత్ సాధించిన ఈ వేగవంతమైన విజయం రేపు జరిగే చర్చల్లో ప్రభావవంతమైన పాత్రను పోషించాలి. భారత్ కోరుతున్న విధంగా ఉగ్ర హంతకులకు స్థావరం లేకుండా చేస్తామని అంగీకరించాలి. భారత్‌లో నేరాలకు పాల్పడిన ఉగ్రవాదులను అప్పగించడానికి అంగీకరించాలి. భారత కశ్మీర్‌లో వేలు పెట్టబోమని అంగీ కరించే విధంగా పాక్‌పై ఒత్తిడి తేవాలి. సింధూనదీ జలాల ఒప్పందం నిలిపివేత విషయంలో పునఃసమీక్షకు అంగీకరించరాదు. అప్పుడే ఇది విజేత షరతుల మేరకు జరిగే ద్వైపాక్షిక చర్చలుగా పరిగణించవలసి ఉంటుంది. లేకుంటే మధ్యవర్తిత్వాన్ని అంగీకరించబోమన్న చారిత్రక విధానానికి వీడ్కోలు పలికినట్లవుతుంది. ఈ మొత్తం వ్యవహారంలో కొసమెరుపు ఏమిటంటే... కాల్పుల విరమణ ప్రకటించిన మూడు గంటల తర్వాత సరిహద్దుల వెంబటి పాకిస్తాన్ ఆర్మీ ఆ ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లు వార్తలు వస్తున్నాయి. భారత భూభాగంపై కాల్పులు జరుపుతున్నాయి. ఇది పాకిస్తాన్ రాజకీయ నాయకత్వానికీ, ఆర్మీ నాయకత్వానికీ మధ్య సమన్వయ లోపమా? లేక రేపటి చర్చల్లో బేరమాడేందుకు తమ శక్తిని పెంచు కోవడానికి ఆ దేశం ఆడుతున్న నాటకమా? అదీ త్వరలోనే తేలుతుంది.

# కొత్త వరి వంగడాలతో నవశకం



భారతదేశ వ్యవసాయ రంగం నూతన సాంకేతిక శకంలోకి ప్రవేశించింది. ప్రపంచంలోనే మొట్టమొదటిసారి జన్యుసవరణ ద్వారా అభివృద్ధి చేసిన వరి రకాలను విడుదల చేసిన ఘనతను మన దేశం సొంతం చేసుకుంది. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మే 4 నాడు న్యూఢిల్లీలో చేసిన ప్రకటన. ఇది శాస్త్రీయ పరిశోధన, ఆవిష్కరణ రంగంలో నూతన అధ్యాయానికి నాంది పలుకుతుంది. ఈ నూతన వంగడాల అభివృద్ధిలో భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసిఎఆర్) ఆధ్వర్యంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ (ఐఐఆర్ఆర్), హైదరాబాద్‌బీ ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎఆర్ఐ), న్యూఢిల్లీలోని శాస్త్రవేత్తలు కీలక పాత్ర పోషించారు. క్రిస్పర్-కాస్ ఆధారిత సాంకేతికత వంటి ఆధునిక జన్యుసవరణ పద్ధతులను ఉపయోగించి వీటిని రూపొందించారు. ఇక్కడ ముఖ్యంగా గమనించవలసిన విషయం ఏమిటంటే, ఇవి గతంలో చర్చకు వచ్చిన జన్యుమార్పిడి (జిఎం) పంటల కోవలోకిరావు. జన్యుమార్పిడిలో ఇతర జీవులనుండి జన్యువులను చేర్చడం జరుగుతుంది. అయితే జన్యుసవరణలో వరి మొక్క సొంత జన్యువులలోనే నిర్దిష్టమైన, ఖచ్చితమైన మార్పులు చేస్తారు. బయటి నుండి అదనపు డిఎన్ఎను చేర్చరు. ఈ తేడా సాంకేతికంగానే కాకుండా, నియంత్రణపరంగా కూడా ప్రాధాన్యతను సంతరించుకుంది. జన్యు సవరణ అనేది జన్యు సాంకేతికతలోని ఒక నూతన విధానం. ఇది ఒక మొక్క సొంత జన్యువులలోనే అత్యంత ఖచ్చితమైన నిర్దిష్టమైన మార్పులు చేసే పద్ధతి. క్రిస్పర్- కాస్9 వంటి అధునాతన జన్యు సవరణ సాధనాలను ఉపయోగించి డిఎన్ఎలోని కావలసిన నిర్దిష్ట భాగాలను కత్తిరించడం, తొలగించడం లేదా స్వల్ప మార్పులు చేయడం జరుగుతుంది. ఇది ప్రకృతిలో సహజంగా జరిగే ఉత్పరివర్తనల మాదిరిగానే ఉంటుంది. కానీ ప్రయోగశాలలో అత్యంత నియంత్రిత, ఖచ్చితమైన పద్ధతిలో జరుగుతుంది. దేశీయంగా అభివృద్ధి చేసిన మొట్టమొదటి జన్యు-సవరించిన వరి రకాలు - డిఆర్ఆర్ రైస్ 100 (కమల), పూసా డిఎస్‌టి రైస్ 1 - అధిక ఉత్పత్తి, వాతావరణ అనుకూలత, నీటి సంరక్షణపరంగా విప్లవాత్మక మార్పులు తీసుకురాగల సామర్థ్యం కలిగి ఉన్నాయి. వీటిని అత్యాధునిక క్రిస్పర్ - కాస్ ఆధారిత జీనోమ్- ఎడిటింగ్ సాంకేతికతను ఉపయోగించి అభివృద్ధి చేయడం జరిగింది. ఈ పద్ధతిలో 'విదేశీ డిఎన్ఎ' ను జోడించకుండానే జీవి జన్యు పదార్థంలో ఖచ్చితమైన మార్పులు చేయవచ్చు. భారతీయ జీవ భద్రతా నిబంధనల ప్రకారం, సైట్ డైరెక్టెడ్ న్యూక్లియస్ 1 (ఎఎస్‌డిఎన్ 1), సైట్ డైరెక్టెడ్ న్యూక్లియస్ 2 (ఎస్‌డిఎన్ 2) రకాల జన్యువుల జీనోమ్ ఎడిటింగ్‌కు ఆమోదం లభించింది. ఈ సైట్ డైరెక్టెడ్ న్యూక్లియేజ్ టెక్నాలజీ, న్యూక్లియేజ్‌లనే ప్రత్యేక ఎంజైమ్‌లను ఉపయోగించి డిఎన్ఎలో కావలసిన మార్పులను కచ్చితంగా ప్రవేశపెడుతుంది. ఎస్‌డిఎన్ 1 విధానం విదేశీ డిఎన్ఎను ఉపయోగించకుండానే చిన్న చొప్పనలు లేదా తొలగింపులను చేస్తుంది. మొదటి రకమైన డిఆర్ఆర్ రైస్ 100 (కమల)ను హైదరాబాద్‌లోని ఐసిఎఆర్, ఐఐఆర్ఆర్ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. ఇది అత్యంత ప్రజాదరణ పొందిన సాంబా మసూరి (బిపిటి 5204) రకం ఆధారంగా రూపొందించబడింది. ఇందులో ధాన్యం సంఖ్యను మెరుగుపరచడానికి సైటోకినిన్ ఆక్సిడేస్ 2 జన్యువును లక్ష్యంగా చేసుకుని ఎస్‌డిఎన్ 1 సాంకేతికతను ఉపయోగించారు. ఈ రకం 20 రోజుల ముందుగానే పరిపక్వం చెందుతుంది. తద్వారా నీరు, ఎరువుల వినియోగాన్ని తగ్గించవచ్చు. అంతేకాకుండా, ఇది మీథేన్ వాయు ఉద్గారాలను తగ్గించడంలో సహాయపడుతుంది.దీని కాండం బలంగా ఉండటం వల్ల పంట నేల కూలకుండా ఉంటుంది. బియ్యం నాణ్యత కూడా సాంబా మసూరిని పోలి ఉండటం విశేషం. ఇక రెండవ రకం పూసా డిఎస్‌టి రైస్ 1ను ఐసిఎఆర్ - ఐఎఆర్ఐ, న్యూఢిల్లీ శాస్త్రవేత్తలు ఎంటియు 1010 రకం ఆధారంగా అభివృద్ధి చేశారు. ఈ రకం ఉప్పు, క్షార నేలల్లో దిగుబడిని 9.66% నుండి 30.4% వరకు పెంచుతుంది. మొత్తం ఉత్పత్తిలో దాదాపు 20% వరకు పెరుగుదలకు అవకాశం ఉంది. ఈ నూతన జీనోమ్ రకాలు అధిక ఉత్పత్తినివ్వడమే కాకుండా, వాతావరణ మార్పులకు అనుగుణంగా ఉండటం, నీటి సంరక్షణలోనూ విప్లవాత్మక మార్పులు తీసుకురాగల సామర్థ్యం కలిగి ఉన్నాయి. ఇది నీటిపారుదల నీటిని గణనీయంగా ఆదా చేస్తుంది. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడం ద్వారా పర్యావరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. ఉత్పత్తి పెరుగుదల, పర్యావరణ పరిరక్షణ అనే రెండు ప్రయోజనాలను ఒకేసారి సాధించడానికి ఇది అద్భుతమైన ఉదాహరణ. ఈ రెండు అధునాతన రకాలు సగటున దిగుబడిలో 19% పెరుగుదలను, గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలలో 20% తగ్గింపును, సుమారు 7,500 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీటిపారుదల నీటిని ఆదా చేస్తాయని అంచనా. అంతేకాకుండా ఈ రకాలు కరువు, లవణీయత వంటి వాతావరణ ఒత్తిళ్లను తట్టుకునే సామర్థ్యం కలిగి ఉండటం రైతులకు మరింత భరోసానిస్తుంది. ఈ రకాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా, జార?ండ్, బీహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ వంటి వివిధ రాష్ట్రాల కోసం ప్రత్యేకంగా అభివృద్ధి చేయడం జరిగింది. కొత్త వంగడాలు ఆశించిన ప్రయోజనాలను అందించినప్పటికీ, వాటిని క్షేత్రస్థాయిలో రైతులకు చేర్చడంలో, విస్తృతంగా వినియోగించడంలో కొన్ని సవాళ్లు ఉన్నాయి. జన్యు సవరణ వంటి కొత్త సాంకేతిక పరిజ్ఞానంపై రైతులు, సాధారణ ప్రజలలో పూర్తి అవగాహన లేకపోవడం, జన్యుమార్పిడి పంటలపై ఉన్న అపోహలు దీనిపై కూడా ప్రభావం చూపవచ్చు. వీటి భద్రతపై శాస్త్రీయ ఆధారాలతో కూడిన సమాచారాన్ని అందించడం ప్రభుత్వ బాధ్యత. ప్రయోగశాల, పరిశోధనా క్షేత్రాల్లో చూపిన అద్భుతమైన ఫలితాలు రైతుల పొలాల్లో కూడా అదే స్థాయిలో రావాలంటే సరైన సాగు పద్ధతులను అనుసరించాలి. దీనిపై రైతులకు శిక్షణ అవసరం. ఈ సవాళ్లను అధిగమించడానికి, ఈ కొత్త శాస్త్రీయ ఆధారిత సమాచారాన్ని సరళమైన భాషలో రైతులకు, ప్రజా సంఘాలకు, వినియోగదారులకు అందించి అవగాహన కల్పించాలి.

# ఎఐ లిటరసీ పెరగాలి




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ)ని పిలవడం అంటే పిశాచాన్ని పిలిచినట్టే అని ఎలాన్ మస్క్ అన్నప్పుడు, ఆయన హెచ్చరిక మన భవిష్యత్తుపై ఒక గంభీరమైన ప్రభావాన్ని చూపింది. కానీ ఈ హెచ్చరికలను లక్ష్యపెట్టకుండా ఎఐ అనే శక్తి ఇప్పటికీ మానవాళిని ఆకర్షిస్తూ ముందుకు దూసుకుపోతుంది. మన ఫోన్‌లోని వాయిస్ అసిస్టెంట్ల నుంచి, డ్రైవర్ లేకుండా నడిచే కార్ల వరకూ ఈ ఎఐ సైన్స్ ఫిక్షన్ కాదని స్పష్టమైంది. గూగుల్, ఫేస్‌బుక్ వంటి 'డేటా ఆధారిత' దిగ్గజ సంస్థలు ఈ రంగలో మరింతవేగంగా దూసుకుపోతున్నాయి. ఈ వేగవంతమైన మార్పు ను అర్థం చేసుకోవటానికి మనం కొత్త రకమైన అక్షరాస్యతను, అంటే ఎఐ లిటరసీని మన పాఠశాలల్లో, ఉన్నంత విద్యా సంస్థల్లో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఎఐ అంటే కేవలం యంత్రాలు పని చేయడమే కాదుబీ అవి మానవబుద్ధిని అనుకరిస్తూ, నేర్చుకుంటూ, సమస్యలను పరిష్కరిస్తూ పని చేస్తాయి. ఎలాన్ ట్యూరింగ్ నమూనాలో మానవులతో సమానంగా మాట్లాడగల చాట్‌బాట్లు, సమర్థంగా లక్ష్యాలను చేరుకునే రేషనల్ ఏజెంట్లు మొదలైనవి అన్నీ ఎఐ పరిమితులను విస్తరించాయి. కానీ ఈ శక్తి అనేక సవాళ్లను కూడా తీసుకొచ్చింది. ఓపెన్ ఎఐ ఎస్ 03, గూగుల్ జెమిని -2.5 వంటి తాజా మోడల్స్ నూతన దిశగా దూసుకు పోతున్నాయి. వెబ్‌లో తాము శోధించి, కోడ్ రాసి, గ్రాఫ్‌లు రూపొందించి, వివిధ మాధ్యమాలను కలిపి మంచి ఫలితాలను ఇస్తున్నాయి. ఈ వాస్తవంలో పైన చెప్పిన ఈ జవాబు నిజమా? అన్న సందేహం, ఈ సమాచారం ఎలా బయటకు పొక్కింది? అన్న ప్రశ్నగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో ఎఐ లిటరసీ మనకు అత్యవసరం. ఇది కేవలం టెక్నాలజీ ఉపయోగించడమే కాదు. దాని వెనుకనున్న విధానాలనుకూలంగా అర్థం చేసుకోవడం. వాటి పరిమితులను గుర్తించడం కూడా అవసరమే. కనుక ఎఐ సామాజిక ప్రభావాలను, మానవ హక్కులపై దాని ప్రభావాన్ని విశ్లేషించగలగడం కూడా ముఖ్యమే. వ్యక్తి గత డేటా భద్రత, సమాచారం వాస్తవికత, నైతికత- ఇవి అన్నీ ఈ అక్షరాస్యతలో ఇమిడి ఉన్న భాగాలే. ఇప్పుడు ప్రపంచం మొత్తం ఈ ఎఐ చుట్టూ తిరిగుతోంది. ఫ్రాన్స్, ఇటలీ, స్పెయిన్, అమెరికా, చైనా మొదలైన అభివృద్ధి చెందిన దేశాలన్నీ తమ జాతీయ విద్యా విధానంలో ఈ ఎఐ నైపుణ్యాలను తమ విద్యార్థులకు నేర్పించే పనిలోపడ్డారు. భవిష్యత్ విద్యా వ్యూహాల్లో విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నాయి. యునెస్కో, ఐఎఫ్ఎల్ఎ వంటి సంస్థలు కూడా ఈ ఎఐ ని అర్థం చేసుకునే సామర్థ్యాలను తమ దేశ ప్రజలందరికీ అందుబాటులోకి తేవాలని ప్రణాళికలు వేస్తున్నాయి. మూడవ ప్రపంచదేశాలు ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా వంటి దేశాలు కూడా ఈ మార్గాలను వేగంగా అనుసరించే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఈ కార్యక్రమాలలో లైబ్రరీలు కీలక పాత్ర పోషిస్తాయి. డేటా నిర్వహణలో, సమాచార సేకరణా పరిజ్ఞానంలో నిపుణులైన లైబ్రేరియన్లు సామాజికంగా బాధ్యత గల ఎఐ వినియోగాన్ని ప్రోత్సహించడంలో మార్గ నిర్దేశకులవుతారు. ఫేక్ న్యూస్‌ను నివారించటం, ఆల్గోరిథమిక్ బైయాస్ వంటి సమస్యలను ప్రజలకు వివరించి, వారికి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించటంలో గ్రంథాలయాలు సమర్థవంతంగా ఉపయోగపడతాయి. ఇప్పుడు ఎఐ మానవునికి నమ్మదగిన సహచరిగా మారుతోంది. ఇది సాధారణ పరికరంగా కాకుండా, సమాచారాన్ని విశ్లేషించి, దాని ఆధారంగా చర్యలు తీసుకునే శక్తిగా రూపాంతరం చెందుతోంది. ఇలాంటి శక్తిని సమర్థవంతంగా, నైతికంగా ఉపయోగించాలంటే మేము ఎఐ లిటరసీని కొత్తతరానికి మూలాధారంగా అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడు మాత్రమే మనం ఈ శక్తిని శాపంగా కాక, శ్రేయస్కర మార్గంగా మార్చగలుగుతాం. ఇప్పుడు ఎఐని ఉపయోగించని రంగం అంటూ ఏదీ లేదు. విద్య, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమలు, క్రీడలు, సంగీతం, వినోదం, రవాణా, ఆటోమొబైల్, యుద్ధరంగం ఇలా ఎఐ అత్యంత వేగంగా విస్తరిస్తోంది. ఎఐ వాడకం గురించి తెలియని వారు అనాగరిక జనాభాలో చేరిపోతారు.



# హీరోయిన్‌తో మాట్లాడకూడదని కండిషన్ పెట్టారు!




విమానం హైజాక్ నేపథ్యంలో సోనమ్ కపూర్ ప్రధాన పాత్రలో నటించిన నీర్జా (2016) సినిమా విమర్శకుల ప్రశంసలు అందుకోవడమే గాక ఉత్తమ హిందీ చలనచిత్రంగా జాతీయ అవార్డును గెలుచుకుంది. ఈ సినిమా నిజ జీవిత థ్రిల్లర్ కథ. రామ్ మాధ్వానీ దర్శకత్వం వహించారు. ఈ హిస్టారికల్ డ్రామాలో జిమ్ సర్భ్ హైజాకర్‌గా నటించాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో అతడు చెప్పిన కొన్ని సంగతులు ఆసక్తిని రేకెత్తించాయి. ముఖ్యంగా సినిమా చిత్రీకరణ సమయంలో చిత్రకథానాయిక సోనమ్ కపూర్ తో మాట్లాడేందుకు తనకు అనుమతి లేదని జిమ్ సర్భ్ చెప్పాడు. సెట్ లో ఒకరికొకరు మాట్లాడుకోవద్దని దర్శకుడు కండీషన్ పెట్టాడు. దానికి కారణం హైజాకింగ్ పరిస్థితిలో సీరియస్‌నెస్ ఎలివేట్ కావాలనేది అతడి ఆలోచన.

విమానం హైజాక్ అయ్యాక హైజాకర్లు మాత్రమే వారిలో వారు మాట్లాడుకోగలరు. విమాన సిబ్బంది మాత్రం వారిలో వారు ఒకరితో ఒకరు మాట్లాడుకోగలరు. ఇది సీరియస్ షూటింగ్. దర్శకుడు ప్రాక్టికల్ గా ఆలోచించాడని జిమ్ సర్భ్ అన్నారు. దర్శకుడు రామ్ ఇలాంటి కథాంశాన్ని ధైర్యంగా ఎంచుకోవడమే గాక, సినిమా తీసే కళకు అంకితమై పని చేసాడని జిమ్ సర్భ్ ప్రశంసించాడు. ఇలాంటి సీరియస్ సెటప్ ఉన్న వేరే ఏదైనా చేయాలని ఆశిస్తున్నాను అని కూడా చెప్పాడు. దానికి లొంగిపోయి పని చేయాలి. అది ఎక్కడికి తీసుకెళుతుందో తెలీదు...అని నీర్జా అనుభవాన్ని గుర్తు చేసుకున్నాడు. అలాగే నిర్జా పోస్టర్ ని కూడా ఎంతో క్రియేటివ్ గా మలిచారని జిమ్ సర్భ్ ప్రశంసించారు.

ఈ పోస్టర్ లో సోనమ్ ని పాయింట్ బ్లాంక్ లో గన్ గురి పెట్టి మరో చెయ్యి కనిపిస్తుంది. అది తన చేతిలా అనిపించదని జిమ్ సర్భ్ గుర్తు చేసుకున్నాడు. ఎంత సీరియస్ మేకింగ్.. అతడు ఆ పద్ధతిని అనుసరించా లనుకున్నాడు. రామ్ మనందరినీ పిచ్చివాళ్లను చేయాలనుకున్నాడు అని అన్నాడు. నీర్జ 1986 విమానం హైజాక్ ఆధారంగా రూపొందించబడిన బయోపిక్. పాకిస్తాన్- కరాచీ అంతర్జాతీయ విమానాశ్రయంలో హైజాక్ కి గురైన పాన్ ఆమ్ విమానంలోని ప్రయాణీకులను, సిబ్బందిని కాపాడటానికి తన ప్రాణాలను త్యాగం చేసిన భారతీయ విమాన ప్రయాణీకురాలు నీర్జా భానోత్ ధైర్య సాహసాల కథను తెరపై ఆవిష్కరించారు. నిర్జా భానోత్ 23వ పుట్టినరోజుకు రెండు రోజుల ముందు జరిగిన ఉదంతం ఇది. ఈ చిత్రంలో సోనమ్ కపూర్ ప్రధాన పాత్ర పోషించింది. ఇందులో శేఖర్ రావ్జియాని, షబానా అజ్మీ, యోగేంద్ర టికు, కవి శాస్త్రి తదితరులు నటించారు.

# అనసూయ.. నడముతో వయ్యారాల సెగ



అనసూయ.. నడముతో వయ్యారాల సెగ అనసూయ భరద్వాజ్.. ఎలాంటి డ్రెస్ లో కనిపించినా కూడా తనదైన గ్లామర్ తో సరికొత్తగా కనిపిస్తూ ఉంటుంది. ఇటీవల షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో నాన్ స్టాప్ గా వైరల్ అవుతున్నాయి. పింక్ కలర్, మల్టీ కలర్ లెహంగా-చోళీ ధరించి అనసూయ చేసిన ఈ ఫోటో షూట్ ఫ్యాన్స్‌ని పూర్తిగా ఆకట్టుకుంటోంది. బోల్డ్ అటిట్యూడ్, క్యూట్ ఫేస్ ఎక్స్ప్రెషన్స్ అంతా కలసి ఈ ఫోటోలు స్పెషల్ గా నిలుస్తున్నాయి. రంగురంగుల దుస్తులు, పర్ఫెక్ట్ స్టైలింగ్ తో అనసూయ ఈ సారి మరీ అందంగా కనిపిస్తోంది. ఈ ఫోటోల్లో అనసూయ వేసిన మల్టీ కలర్ లెహంగా దుస్తులు అద్భుతంగా ఆకర్షిస్తున్నాయి. పైన వేసిన చోళీ పైన చిన్న చిన్న అద్దాలు, కట్లు వేస్తూ డిజైన్ చేసిన పద్ధతి, చీరని ఎగుర వేసిన ఫోటో పాజ్ అంతా చూసేవారికి ఒక కళాత్మక దృశ్యం లా కనిపిస్తోంది. ఈ లుక్‌లో అనసూయ స్టైల్, కాన్ఫిడెన్స్ రెండూ స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఫ్యాన్స్ మాత్రం ఈ ఫోటోలు చూసి కామెంట్స్ వర్షం కురిపిస్తున్నారు. 'అనసూయ గారూ.. మీరు వెన్నెలకంటే అందంగా ఉన్నారు', 'ఒక్క చూపుతో గుండెల్లో తుఫాను' అంటూ ఫ్యాన్స్ రియాక్షన్లు వెల్లువెత్తుతున్నాయి. అనసూయ ఈ మధ్యకాలంలో తన లుక్‌లతో, ఫ్యాషన్ స్టేట్‌మెంట్స్‌తో ఎక్కువగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అవుతోంది. అనసూయ కెరీర్ విషయానికి వస్తే, యాంకరింగ్ నుంచి సినిమాల వరకు తనదైన గుర్తింపు తెచ్చుకుంది. 'జబర్దస్త్' షోతో స్టార్ యాంకర్‌గా గుర్తింపు తెచ్చుకున్న అనసూయ, ఆ తర్వాత 'క్షణం', 'రంగస్థలం', 'పుష్ప' వంటి బిగ్ స్క్రీన్ ప్రాజెక్ట్‌లలో తన నటనతో కితాబు అందుకుంది. పుష్ప సినిమాలోని దాక్షాయిణి పాత్ర అయితే ప్రత్యేకంగా గుర్తింపు తెచ్చిపెట్టింది. తాజాగా అనసూయ వెబ్ సిరీస్‌లలోనూ బిజీ అవుతోంది. అలాగే అన సూ య మరికొన్ని ప్రాజెక్ట్స్‌లో నటిస్తోంది. అలాగే ఒక నటిగా మాత్రమే కాకుండా యాంకర్, మోడల్, వెబ్ సిరీస్ ఆర్టిస్ట్ ఇలా విభిన్న వేదికల్లో తనదైన ముద్ర వేసుకుంటూ వెళ్తోంది.

# Cinema

# డిమాండ్ వల్లే అమ్మడికి అవకాశాలు లేవా..?



సీతారామం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన బాలీవుడ్ భామ మృణాల్ ఠాకూర్ ఆ సినిమా సక్సెస్ అవ్వడమే కాదు ఆమెకు కెరీర్ లో ఒక మంచి జోష్ ఇచ్చింది. ఆ సినిమా తర్వాత హిందీలో కూడా మృణాల్ కి వరుస ఆఫర్లు వస్తున్నాయి. ఇక తెలుగులో కూడా సీతారామం సీతామహాలక్ష్మి గా ప్రేక్షకుల మనసులు గెలుచుకుంది. ఆఫ్టర్ సీతారామం నానితో హాయ్ నాన్న సినిమా చేసి అది కూడా హిట్ సాధించింది మృణాల్. నానితో మృణాల్ చేసిన హాయ్ నాన్న ఎమోషనల్ ఎంటర్టైనర్ గా వచ్చింది. సినిమాలో మ్యూజిక్ కూడా ప్రేక్షకులకు బాగా ఎక్కేసింది. వచ్చీరాగానే రెండు హిట్ సినిమాలు చేసిన మృణాల్ ని తెలుగు ఆడియన్స్ స్టార్ క్రేజ్ ఇచ్చేస్తారు అనుకున్నారు. ఐతే థర్డ్ అటెంప్ట్ గా అమ్మడు విజయ్ దేవరకొండతో ది ఫ్యామిలీ స్టార్ సినిమా చేసింది. ఆ సినిమాలో తన పోర్షన్ వరకు మెప్పించినా ఓవరాల్ గా సినిమా వర్క్ అవుట్ అవ్వకపోవడంతో ఫ్లాప్ అయ్యింది. రెండు హిట్లు పడ్డాక పాపులర్ అయిన మృణాల్ మొదటి ఫ్లాప్ కి షాక్ అయ్యింది. అయితే ఆ తర్వాత ఛాన్స్ లు కూడా రావట్లేదు. మరోపక్క హిందీలో ఇప్పుడు వరుస సినిమాలతో బిజీ అవుతుంది మృణాల్ ఠాకూర్. ఒకేసారి తెలుగు ఆఫర్, హిందీ ఆఫర్ వస్తే హిందీనే పిక్ చేసుకుంటుందట మృణాల్ ఠాకూర్. అంతేకాదు తెలుగులో రెమ్యునరేషన్ ఇంకా ఎక్కువ కావాలని డిమాండ్ చేస్తుందని కూడా చెబుతున్నారు. ఐతే బాలీవుడ్ లో మృణాల్ ఆల్రెడీ క్రేజ్ కొనసాగిస్తుంది కాబట్టి అక్కడ భారీగానే పారితోషికం అందుకుంటుందని తెలుస్తుంది.

మరి నిజంగానే మృణాల్ టాలీవుడ్ సినిమాలను రెమ్యునరేషన్ కోసమే కాదంటుందా అనేది క్లారిటీ రావాల్సి ఉంది. ఓ పక్క తన గ్లామర్ తో ఫోటో షూట్స్ చేస్తూ ఫాలోవర్స్ కి పిచ్చెక్కేలా చేస్తున్న మృణాల్ తెర మీద చేసే పాత్రల్లో తన అభినయంతో ఆకట్టుకుంటుంది. మృణాల్ తో కంప్లీట్ గా ఒక రొమాంటిక్ రోల్ చేయిస్తే బెటర్ అని ఆడియన్స్ కోరుతున్నారు. మరి అలాంటి సినిమా ఎవరితో పడుతుంది అన్నది చూడాలి. మృణాల్ ఠాకూర్ మాత్రం తెలుగులో ఎలాంటి అవకాశం వచ్చినా తాను ఎప్పుడూ రెడీ అనేస్తుంది. ఒకటి రెండు సినిమాలు డిస్కషన్ స్టేజ్ లో ఉన్నాయని తెలుస్తుంది. అవి ఏంటన్నది త్వరలో తెలుస్తుంది.

# రాజు గారికి కలిసి వచ్చేలా ఇవానా సక్సెస్ ..!



ఒక సినిమా సక్సెస్ అయితే ఆ సినిమాకు పనిచేసిన వారందరికీ మంచి జోష్ ఇస్తుంది. అంతేకాదు ఆ హిట్ వల్ల నెక్స్ట్ త్వరగా అవకాశాలు వస్తాయి. ఆల్రెడీ సెట్స్ మీద ఉన్న సినిమాలకు ఇంకాస్త బజ్ పెరుగుతుంది. ఐతే లేటెస్ట్ గా ఒక సినిమా హిట్ తో అగ్ర నిర్మాత దిల్ రాజుకి కూడా కలిసి వచ్చేలా ఉంది. ఇంతకీ అసలు ఇక్కడ మ్యాటర్ ఏంటంటే తమిళ్ లో సక్సెస్ అయిన లవ్ టుడే సినిమాను తెలుగులో డబ్ చేసి రిలీజ్ చేశాడు దిల్ రాజు. ఆ సినిమా యూత్ ఆడియన్స్ కి విపరీతంగా నచ్చేసింది. తెలుగులో కూడా సినిమా హిట్ అయ్యింది. ప్రదీప్ రంగనాథ్, ఇవానా జంటగా నటించిన లవ్ టుడే తెలుగులో కూడా సక్సెస్ అవ్వడంతో వెంటనే దిల్ రాజు ఇవానాని తన నెక్స్ట్ సినిమా లో తీసుకున్నారు. తన ఇంటి వారసుడు ఆశిష్ హీరోగా తెరకెక్కిస్తున్న సెల్ఫిష్ సినిమాలో ఇవానా హీరోయిన్ గా నటించింది. విశాల్ కాశి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా డిఫరెంట్ కథతో రాబోతుందని తెలుస్తుంది. సినిమా నిర్మాణంలో సుకుమార్ రైటింగ్స్ కూడా భాగం అవుతున్నాడు. ఈ సినిమా ఎప్పుడో రిలీజ్ అవ్వాల్సి ఉన్నా ఆశిష్ తో లవ్ మీ అనే సినిమా తీసి దాన్ని ముందు రిలీజ్ చేశారు. ఐతే సెల్ఫిష్ అవుట్ పుట్ పై దిల్ రాజు అంత సాటిస్ఫైడ్ గా లేరని అందుకే సినిమా రిలీజ్ ఆపారని తెలుస్తుంది. ఐతే లేటెస్ట్ గా ఇవానా శ్రీవిష్ణుతో సింగిల్ సినిమా చేసింది. ఆ సినిమా సూపర్ హిట్ టాక్ తో దూసుకెళ్తుంది. లవ్ టుడే డబ్బింగ్ సినిమా తో ఇవానా తెలుగు సక్సెస్ అందుకోగా స్ట్రైట్ గా సింగిల్ తో కూడా హిట్ అందుకుంది. సో ఇవానా హిట్ మేనియా కచ్చితంగా సెల్ఫిష్ సినిమాకు కలిసి వస్తుందని చెప్పొచ్చు. అందుకే సెల్ఫిష్ సినిమాపై దిల్ రాజు ఫోకస్ చేస్తున్నారని తెలుస్తుంది. ఆశిష్ ఈమధ్యనే మరో సినిమా మొదలు పెట్టాడు. దిల్ రాజు, శిరీష్ లు ఎలాగైనా ఆశిష్ ని హీరోగా నిలబెట్టాలని గట్టి ప్రయత్నం చేస్తున్నారు. సెల్ఫిష్ నుంచి రిలీజైన సాంగ్ కూడా బాగానే క్లిక్ అయ్యింది.ఇవానా లక్ సెల్ఫిష్ టీం కు కలిసి వస్తుందా లేదా అన్నది చూడాలి.

# మిస్ వరల్డ్: వేదికపైకి తొలుత మిస్ అర్జెంటీనా.. చివరన?

ఓవైపు భారత - పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు. మరోవైపు కాల్పుల విరమణకు సంబంధించిన కీలక ప్రకటన వెలువడిన వేళలోనే.. హైదరాబాద్ మహానగరంలోని గచ్చిబౌలి స్టేడియంలో మిస్ వరల్డ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా సాగింది. ముందుగా నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమం మొదలు కావటమే కాదు.. ముందే ప్లాన్ చేసిన 150 నిమిషాల్లో ( రెండున్నర గంటలు) కార్యక్రమం ముగిసింది. మొత్తం 109 దేశాలకు చెందిన సుందరీమణులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఖండాల వారీగా అందగత్తెలను ఆహ్వానిం చారు. మొత్తం నాలుగు ఖండాలుగా చేసి.. ఆయా ఖండాల్లోని దేశాల వారీగా మిస్ బ్యూటీల్ని వేదిక మీదకు ఆహ్వానించారు. ఈ క్రమంలో తనను తాను పరిచయం చేసుకునే అవకాశం మొదట మిస్ అర్జెంటీనాకు దక్కింది. ఖండాల వారీగా ప్రదర్శన నిర్వహిం చగా..

కరీబియన్ లాటిన్ అమెరికా దేశాలకు చెందిన పోటీదారుల పరిచయంతో ప్రదర్శన మొదలైంది. ఇందులో మొదట మిస్ అర్జెంటీనాకు దక్కగా.. చివరన మిస్ మెనిజువెలా మెరిశారు. రెండో విడతలో ఆఫ్రికన్ దేశాల సుందరీమణులు వేదిక మీదకు వచ్చారు. మొత్తం 22 మంది మిస్ బ్యూటీలు ఆఫ్రికా ఖండం నుంచి ప్రాతినిధ్యం వహించారు. ఆ తర్వాత యూరోప్.. చివరన ఆసియా ఖండానికి చెందిన మిస్ బ్యూటీలు వేదిక మీదకు వచ్చారు. యూరోప్ నుంచి 32 దేశాల బ్యూటీలు రాగా.. ఆసియా ఖండం నుంచి 22 దేశాలకు చెందిన అందగత్తెలు ప్రాతినిధ్యం వహించారు. ఆఫ్రికా ఖండంలోని దేశాల నుంచి ప్రాతినిధ్యం వహించిన సుందరీమణుల్లో తొలుత మిస్ అంగోలాకు అవకాశం లభించగా.. చివరన జింబాబ్వే దేశానికి చెందిన పోటీదారు వేదిక మీదకు వచ్చారు. చివరి టీంగా ఆసియా ఖండంలోని వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు వేదిక మీదకు వచ్చారు. ముఖ్యంగా మిస్ ఇండియా వరల్డ్ నందినీ గుప్తా స్టేడియం మీదకు వచ్చినప్పుడు స్టేడియం ప్రాంగణం మొత్తం చప్పట్లు.. ఈలలు.. కేరింతలతో మార్మోగింది. గోకులంలో గోపిక వస్త్రధారణతో నందినీ గుప్తా వచ్చారు. వేషధారణకు తగ్గట్లు తన పరిచయంలో భాగంగా ఆమె కవ్వంతో వెన్న చిలికే అభినయంతో వచ్చారు. నేపాల్ కు చెందిన మిస్ నేపాల్ వరల్డ్ గులాబీ డిజైన్.. అదే రంగు జాకెట్ తో తెలుపు రంగు చీరకట్టుతో వచ్చారు.

థాయిలాండ్ కు చెందిన మిస్ బ్యూటీ కూడా చీరకట్టుతో హాజర య్యారు. ఆసియా ఖండం నుంచి ప్రాతినిధ్యం వహించే సుందీమరణుల్లో చివరన మిస్ వియత్నాం వచ్చారు. మిగిలిన వారికి భిన్నంగా మిస్ ఆస్ట్రేలియా మాత్రం కౌబాయ్ గెటప్ లో వచ్చి మిగిలిన బారికి భిన్నంగా నిలిచారు. నంబర్ 2 మిస్ ఇండియా పరిచయ కార్యక్రమం ముగిసిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యక్రమానికి హాజరయ్యారు. నిజానికి భారత - పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ కార్యక్రమానికి హాజరు కాకూడదని భావించారు. అనూహ్యంగా కాల్పుల విరమణ ఒప్పందం వివరాలు రావటంతో ఆయన ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మిస్ వరల్డ్ లిమిటెడ్ ఛైర్ పర్సన్ జూలియా మోర్లే.. ప్రస్తుత మిస్ వరల్డ్ క్రిస్టీనా పిస్కోవాలు తమను తాము ముఖ్యమంత్రి రేవంత్ ను పరిచయం చేసుకొని కరచాలనం చేశారు. ఈ ఇద్దరితో కలిసి ప్రపంచ సుందరి 72వ ఎడిషన్ పోటీలు ప్రారంభ మైనట్లుగా సీఎం రేవంత్ ప్రకటిం చారు. ఈ సందర్భంగా ఆహుతులు.. పోటీదారుల కరతాళ ధ్వనులతో స్టేడియం మార్మోగింది.

పరిచయ కార్యక్రమం ముగిసిన తర్వాత పోటీదారులు అంతా స్టేడియంలోకి వారి వారి జాతీయ జెండాలను చేతపట్టుకొని ఊపుతూ వచ్చారు. చివరగా పతాకాన్ని చేతబూని మిస్ ఇండియా వరల్డ్ నందినీ గుప్తా వేదిక మీదకు వచ్చారు. అప్పుడు స్టేడియంలోని ప్రేక్షకులు లేచి నిలబడి కరతాళ ధ్వనులతో స్వాగతం పలకటం అందరిని ఆకర్షించింది. ప్రపంచ శాంతిని కాంక్షించే మిస్ వరల్డ్ గీతాన్ని అలపించారు. భారత దేశ సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల్లో అసమాన ప్రదర్శన చాటిన సైనికులకు వందనం సమర్పిస్తున్నట్లుగా వ్యాఖ్యత ప్రకటించటంతో జైహింద్ నినాదాలతో స్టేడియం మార్మోగింది.








# ఐపీఎల్-2025 ఫైనల్ వేదిక, తేదీ మార్పు?




ఐపీఎల్-2025 సీజన్‌ను తిరిగి ప్రారంభించేందుకు బీసీసీఐ సిద్ధమవుతోంది. కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతులు లభిస్తే మే 15 లేదా 16వ తేదీన ఐపీఎల్ తిరిగి మొదలయ్యే అవకాశముంది. మంగళవారం (మే 13) నాటికి ఆటగాళ్లందరినీ జట్టుతో చేరేలా చూసుకోవాలని ఫ్రాంఛైజీలకు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఆదేశాలు జారీ చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బీసీసీఐ ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ ఫైనల్ వేదికను మార్చాలని భారత క్రికెట్ బోర్డు యోచిస్తున్నట్లు సమాచారం. షెడ్యూల్ ప్రకారం.. మే 25న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఫైనల్ మ్యాచ్ జరగాల్సి ఉంది. ఇప్పుడు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియానికి ఫైనల్ వేదికను మార్చనున్నట్లు పలు రిపోర్టులు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా ఫైనల్ మ్యాచ్ తేదీలో కూడా మార్పు చోటు చేసుకోనున్నట్లు ఐపీఎల్ వర్గాలు వెల్లడించాయి. మే 25 బదులుగా మే 30న తుది పోరు జరగనున్నట్లు తెలుస్తోంది. కాగా భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తల కారణంగా ఐపీఎల్-2025ను బీసీసీఐ వారం రోజుల పాటు తాత్కాలికంగా వాయిదా వేసిన సంగతి తెలిసిందే. అయితే మిగిలిన మ్యాచ్‌లకు విదేశీ ఆటగాళ్ల అందుబాటుపై సందిగ్ధత కొనసాగుతోంది. చాలా మంది ఫారన్ ప్లేయర్లు ఇప్పటికే తమ స్వదేశాలకు వెళ్లిపోయారు.

# ఆర్సీబీ కెప్టెన్‌గా జితేష్ శర్మ..?



భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తల కారణంగా ఐపీఎల్-2025ను బీసీసీఐ వారం రోజుల పాటు తాత్కాలికంగా వాయిదా వేసిన సంగతి తెలిసిందే. అయితే పరిస్థితులు కాస్త చల్లారడంతో ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌ను తిరిగి ప్రారంభించాలని బీసీసీఐ భావిస్తోంది. మే 15 నుంచి ఐపీఎల్ రీ స్టార్ట్ కానున్నట్లు పలు రిపోర్ట్‌లు పేర్కొంటున్నాయి. మంగళవారం (మే 13) నాటికి ఆటగాళ్లందరినీ జట్టుతో చేరేలా చూసుకోవాలని ఫ్రాంఛైజీలకు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. డబుల్ హెడర్

(ఒకే రోజు రెండు) మ్యాచ్‌లు నిర్వహించి, ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారమే మే 25న ఈ ఏడాది సీజన్‌కు ముగింపు పలకాలని బీసీసీఐ యోచిస్తోంది.

**ఆర్సీబీ కెప్టెన్‌గా జితేష్ శర్మ..**

ఇక ఇది ఇలా ఉండగా.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కెప్టెన్ రజత్ పాటిదార్ గాయం కారణంగా కనీసం ఒక మ్యాచ్‌కైనా దూరమయ్యే అవకాశముంది. మే 3న చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు పాటిదార్ చేతి వేలికి గాయమైంది. దీంతో అతడికి రెండు వారాల పాటు విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు. ఈ క్రమంలో అతడు కనీసం రెండు మ్యాచ్‌లకైనా దూరమవుతాడని అంతా భావించారు. కానీ ఐపీఎల్-2025లో మధ్యలోనే ఆగిపోవడంతో ఆర్సీబీకి కలిసొచ్చింది. అతడు చేతి వేలి గాయం నుంచి కోలుకుంటున్నాడు. ఒకవేళ ఐపీఎల్-2025 మే 15 నుంచి తిరిగి ప్రారంభమైతే.. లక్నో సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్‌కు పాటిదార్ కానున్నాడు. పాటిదార్ గైర్హాజరీలో వికెట్ కీపర్ బ్యాటర్ జితేష్ శర్మ ఆర్సీబీ జట్టును నడిపించనున్నాడు. ఇప్పటికే ఈ విషయాన్ని జితేష్ శర్మ ధ్రువీకరించాడు. "లక్నో సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్‌కు పాటిదార్ దూరమయ్యాడు. అతడి స్థానంలో కెప్టెన్‌గా నాకు అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలపాలనుకుంటున్నాను. ఇది నాకు, నా కుటుంబానికి చాలా గొప్ప విషయం. దేవదత్ పడిక్కల్, రజత్ పాటిదార్ ఇద్దరూ అందుబాటులో లేనందున, వారిస్థానాలను ఎవరితో భర్తీ చేయాలని నేను ఆలోచిస్తున్నాను. నాకు నిజంగా ఇది చాలా పెద్ద బాధ్యత" అని ఐపీఎల్ సస్పెన్షన్‌కు ముందు జితేష్ శర్మ ఆర్సీబీ బోల్డ్ డైరీస్‌లో పేర్కొన్నాడు. ఒకవేళ మే 15న ఐపీఎల్ తిరిగి ప్రారంభం కాకపోతే కెప్టెన్సీ అవకాశాన్ని జితేష్ కోల్పోయే ఛాన్స్ ఉంది.

## ఇంగ్లండ్ టూర్‌కు ముందు టీమిండియాకు భారీ షాక్..!



ఐపీఎల్-2025 సీజన్ మధ్యలో నిలిచిపోవడంతో ప్రస్తుతం అందరి దృష్టి భారత్-ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌పై మళ్లింది. ఈ ఏడాది జూన్‌లో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో తలపడేందుకు ఇంగ్లండ్ పర్యటనకు భారత జట్టు వెళ్లనుంది. ఈ రెడ్ బాల్ క్రికెట్ సిరీస్ జూన్ 20 నుంచి ప్రారంభం కానుంది. ఈ క్రమంలో ఇంగ్లండ్ సిరీస్‌కు భారత జట్టును మే 23న బీసీసీఐ సెలక్షన్ కమిటీ ప్రకటించనుంది. అదే రోజున భారత కొత్త టెస్టు కెప్టెన్ పేరును కూడా బీసీసీఐ వెల్లడించింది. రోహిత్ శర్మ టెస్టు క్రికెట్ విడ్కోలు పలకడంతో కెప్టెన్ ఎంపిక ఇప్పుడు అనివార్యమైంది. టీమిండియా టెస్టు కెప్టెన్‌గా స్టార్ ఓపెనర్ శుబ్‌మన్? గిల్ ఎంపిక దాదాపు ఖాయమైంది. గిల్ ఇప్పటికే హెడ్ కోచ్ గౌతం గంభీర్, ఛీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్‌తో సమావేశమయ్యాడు. ఇక ఇది ఇలా ఉండగా.. ఇంగ్లండ్ సిరీస్‌కు భారత స్టార్ పేసర్ మహ్మద్ షమీ దూరమయ్యే సూచనలు కన్పిస్తున్నాయి. షమీ వైట్‌బాల్ క్రికెట్‌లో ఆడుతున్నప్పటికీ, సుదీర్ఘ ఫార్మాట్‌లో ఆడేంత ఫిట్‌నెస్ ఇంకా సాధించలేదని పలు రిపోర్ట్‌లు పేర్కొంటున్నాయి. వన్డే ప్రపంచకప్-2023 తర్వాత గాయం కారణంగా ఏడాది పాటు ఆటకు షమీ దూరంగా ఉన్నాడు. ఆ తర్వాత ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌తో పునరాగమనం చేశాడు. అనంతరం ఛాంపియన్స్ ట్రోఫీలో ఫర్వాలేదన్పించాడు. వికెట్లు పడగొట్టినప్పటికి అంత రిథమ్‌లో మాత్రం షమీ కన్పించలేదు. అదేవిధంగా ఐపీఎల్-2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడుతున్న షమీ.. అక్కడ కూడా పూర్తిగా తేలిపోతున్నాడు. నెట్ ప్రాక్టీస్‌లో షమీ బాగా అలిసిపోతున్నాడని, తన రన్-అప్‌లను పూర్తి చేయడానికి ఇబ్బంది పడుతున్నట్లు టైమ్స్ ఆఫ్ ఇండియా తమ కథనంలో పేర్కొంది. అంతేకాకుండా చిన్న స్పెల్‌ల తర్వాత డగౌట్‌లకు తిరిగి వస్తున్నాడని, అందుకే ఇంగ్లండ్ టూర్‌కు అతడి ఎంపికయ్యేది అనుమానంగా మారిందని టైమ్స్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. షమీ స్దానంలో ప్రసిద్ద్ కృష్ణను సెలక్టర్లు ఎంపిక చేసే అవకాశముంది.

## ఇండియా-ఎ టీమ్ కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్..

# కిషన్, కరుణ్ నాయర్‌కు పిలుపు?



భారత క్రికెట్ జట్టు ఈ ఏడాది జూన్‌లో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో టీమిండియా తలపడనుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27లో భాగంగా జరగనుంది. ఈ సిరీస్‌లో ఎలాగైనా గెలిచి డబ్ల్యూటీసీ కొత్త సైకిల్‌లో బోణీ కొట్టాలని టీమిండియా భావిస్తోంది. జూన్ 20 నుంచి భారత్-ఇంగ్లండ్ మధ్య టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది. ఈ క్రమంలో భారత జట్టును బీసీసీఐ మే 23న ప్రకటించే అవకాశముంది. ఈ పర్యటనకు భారత జట్టు కొత్త కెప్టెన్‌తో వెళ్లనుంది. రోహిత్ శర్మ టెస్టులకు విడ్కోలు పలకడంతో టీమిండియాకు కొత్త టెస్టు కెప్టెన్ రానున్నాడు. కెప్టెన్సీ రేసులో శుబ్‌మన్ గిల్ ముందు వరుసలో ఉన్నాడు. ఇక ఇది ఇలా ఉండగా.. ఈ టెస్టు సిరీస్‌కు ముందు భారత-ఎ జట్టు కూడా ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. ఇండియా-ఎ జట్టు ఇంగ్లండ్ లయన్స్‌తో మూడు అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లు ఆడుతుంది. ఈ మ్యాచ్‌లు మే 26 నుండి జూన్ 19 వరకు జరగనున్నాయి. ఈ అనాధికారిక సిరీస్ కోసం భారత-ఎ జట్టును బీసీసీఐ మే 13 న ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. ఈ జట్టు కెప్టెన్‌గా మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌ను ఎంపిక చేయాలని సెలక్టర్లు భావిస్తున్నట్లు సమాచారం. అయ్యర్ ప్రస్తుతం ఐపీఎల్-2025లో పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. ఒకవేళ పంజాబ్ కింగ్స్ ఫైనల్‌కు చేరితే అయ్యర్ తొలి అనాధికారిక టెస్టుకు దూరమయ్యే అవకాశముంది. అయితే ప్రస్తుతం మధ్యలోనే ఆగిపోయిన ఐపీఎల్ సీజన్ తిరిగి మే 15 నుంచి ప్రారంభమయ్యే సూచనలు కన్పిస్తున్నాయి. ఒకవేళ ఐపీఎల్ తిరిగి ప్రారంభమవ్వడం ఆలస్యమైతే భారత-ఎ జట్టుతో పాటే అయ్యర్ ఇంగ్లండ్‌కు వెళ్లనున్నాడు. శ్రేయస్‌తో పాటు కరుణ్ నాయర్, ఇషాన్ కిషన్‌లను కూడా భారత-ఎ జట్టుకు ఎంపిక చేయాలని సెలక్టర్లు యోచిస్తున్నట్లు సమాచారం. సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, తనుష్ కోటియన్‌లను కూడా ఇండియా-ఎ జట్టు తరపున ఇంగ్లండ్ పంపనున్నట్లు వినికిడి. ప్రధాన జట్టులో ఉండే చాలా మంది ఆటగాళ్లు ఇండియా-ఎ జట్టు తరపున ఆడనున్నట్లు బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.

# శతక్కొట్టిన టీమిండియా ఓపెనర్.. సరికొత్త చరిత్ర




శ్రీలంకతో ఫైనల్లో టీమిండియా స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన సంచలన శతకంతో మెరిసింది. కేవలం 92 బంతుల్లోనే వంద పరుగుల మార్కు అందుకున్న ఈ ఓపెనింగ్ బ్యాటర్.. తన కెరీర్‌లో పదకొండవ వన్డే సెంచరీ నమోదు చేసింది.

### శ్రీలంక- భారత్- సౌతాఫ్రికా మధ్య

తద్వారా మహిళల వన్డే క్రికెట్‌లో అత్యధిక శతకాలు బాదిన మూడో బ్యాటర్‌గా రికార్డు సృష్టించింది. కాగా శ్రీలంక- భారత్- సౌతాఫ్రికా మహిళా జట్ల మధ్య త్రైపాక్షిక వన్డే సిరీస్‌కు లంక ఆతిథ్యమిస్తోంది. ఏప్రిల్ 27న శ్రీలంక- భారత్ మధ్య మ్యాచ్‌తో మొదలైన ఈ సిరీస్‌లో .. హర్మన్ సేన వరుస విజయాలు సాధించింది.తొలుత ఆతిథ్య లంకను, తర్వాత సౌతాఫ్రికాను ఓడించింది. మరుసటి మ్యాచ్లో లంక చేతిలో ఓడిన భారత జట్టు.. తర్వాత సౌతాఫ్రికాపై విజయం సాధించి ఫైనల్ చేరుకుంది. మరోవైపు రెండు విజయాలతో శ్రీలంక కూడా తుదిపోరుకు అర్హత సాధించింది.

### 101 బంతులు ఎదుర్కొని

ఈ క్రమంలో ఇరుజట్ల మధ్య కొలంబో వేదికగా ఆదివారం (మే 11) ఫైనల్లో టాస్ గెలిచిన భారత్.. లంకను బౌలింగ్‌కు ఆహ్వానించింది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఓపెనర్లు ప్రతికా రావల్ (30), స్మృతి మంధాన శుభారంభం అందించారు. ప్రతికా కాసేపటికే పెవిలియన్ చేరినా.. స్మృతి అద్భుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంది.మొత్తంగా 101 బంతులు ఎదుర్కొని 15 ఫోర్లు, రెండు సిక్సర్ల సాయంతో 116 పరుగులు సాధించింది. లంక కెప్టెన్ చమరి ఆటపట్టు బౌలింగ్‌లో వరుసగా నాలుగు బౌండరీలు బాది సెంచరీ మార్కును అందుకుని.. చక్కటి షాట్లతో అలరించింది.

సరికొత్త చరిత్ర

ఈ క్రమంలో స్మృతి మంధాన సరికొత్త చరిత్ర సృష్టించింది. మహిళల వన్డేల్లో అత్యధిక సిక్సర్లు బాదిన బ్యాటర్‌గా అవతరించింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (52 సిక్సర్లు) వెనక్కి నెట్టి.. మొత్తంగా 54 సిక్సర్లతో ఈ ఫీట్ నమోదు చేసింది. అదే విధంగా.. మహిళల వన్డేల్లో అత్యధిక శతకాలు బాదిన క్రికెటర్ల జాబితాలో మెగ్ లానింగ్ (ఆస్ట్రేలియా- 15), సుజీ బేట్స్ (న్యూజిలాండ్- 13) తర్వాతి స్థానాల్లో నిలిచింది. ఇక మొత్తంగా ఇప్పటికి 102 వన్డేలు పూర్తి చేసుకున్న స్మృతి మంధాన ఖాతాలో 4473 పరుగులు ఉన్నాయి.

ఫైనల్ క్వీన్

సిరీస్ ఏదైనా ఫైనల్ అంటే ఆటగాళ్లపై సహజంగానే ఒత్తిడి ఒకింత ఎక్కువవుతుంది. అయితే, మంధాన మాత్రం ఒత్తిడిలోనే తన అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తుంది. గత ఐదు ఫైనల్స్‌లో ఆమె ఆట తీరే ఇందుకు నిదర్శనం. ఒక్కసారి డకౌట్ కావడం మినహా మిగతా నాలుగు సందర్భాల్లో స్మృతి నమోదు చేసిన గణాంకాలు 51 నాటౌట్, 46, 60, 116. ఇక ఏదేని ఫైనల్లో ఇంత వరకు సెంచరీ బాదిన భారత ఏకైక మహిళా క్రికెటర్‌గా కొనసాగుతున్న మాజీ బ్యాటర్ మిథాలీ రాజ్ రికార్డును స్మృతి.. తాజాగా సమం చేసింది.

భారత్ తరపున గత ఐదు ఫైనల్స్‌లో స్మృతి మంధాన గణాంకాలు

-శ్రీలంక మీద- ట్రై సిరీస్ ఫైనల్లో 101 బంతుల్లో 116, మే, 2025

-శ్రీలంక మీద- ఆసియా కప్ ఫైనల్లో 47 బంతుల్లో 60, జూలై 2024

-శ్రీలంక మీద- ఆసియా క్రీడల ఫైనల్లో 45 బంతుల్లో 46, సెప్టెంబరు 2023

-సౌతాఫ్రికాతో- ట్రై సిరీస్ ఫైనల్లో 0, ఫిబ్రవరి 2023

-శ్రీలంక మీద- ఆసియా కప్ ఫైనల్లో 25 బంతుల్లో 51, అక్టోబరు 2022.

ఇక తాజాగా శ్రీలంక- సౌతాఫ్రికాలతో త్రైపాక్షిక సిరీస్‌లో ఐదు మ్యాచ్‌లలో కలిపి స్మృతి మంధాన 264 పరుగులు సాధించింది. లంకతో ఫైనల్లో డెమీ విహంగ బౌలింగ్‌లో హర్షిత మాదవికి క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరింది. ఇక ఈ మ్యాచ్‌లో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 342 పరుగులు సాధించింది.

# ఆటగాళ్లను రప్పించండి.. ఫ్రాంఛైజీలకు బీసీసీఐ ఆదేశాలు?

ఐపీఎల్-2025 టోర్నీని వీలైనంత త్వరగా తిరిగి ప్రారంభించాలని భారత క్రికెట్ నియంత్రణ మండలి (%దీజజ×%) భావిస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం (మే 13) నాటికి ఆటగాళ్లందరినీ జట్టుతో చేరేలా చూసుకోవాలనిఫ్రాంఛైజీలకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. అదే విధంగా.. విదేశీ ఆటగాళ్లను కూడా వీలైంత త్వరగా భారత్‌కు రప్పించాలని ఆదేశించినట్లు సమాచారం. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారమే మే 25న ఫైనల్ నిర్వహించేందుకు బీసీసీఐ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.

డబుల్ హెడర్ మ్యాచ్‌లు

ఇందులో భాగంగా డబుల్ హెడర్ (ఒకే రోజు రెండు) మ్యాచ్‌లు నిర్వహించాలనే యోచనలో బోర్డు ఉన్నట్లు సమాచారం. కాగా మార్చి 22న మొదలైన ఐపీఎల్ తాజా ఎడిషన్ 57 మ్యాచ్‌లు పూర్తైన తర్వాత వాయిదా పడిన విషయం తెలిసిందే. పహల్గామ్ ఉగ్రదాడికి.. భారత్ ఆపరేషన్ సిందూర్‌తో గట్టిగా బదులిస్తోందన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో భారత్- పాకిస్తాన్ మధ్య పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఉగ్రవాదులను లక్ష్యం చేసుకుని భారత్ దాడులు చేస్తే.. పాకిస్తాన్ మాత్రం సామాన్యులు, భారత సైనిక స్థావరాలపై దాడులకు తెగబడింది. అయితే, భారత సైన్యం వీటిని సమ ర్థవంతంగా తిప్పికొట్టింది.

అర్ధంతరంగా ముగిసిపోయింది

ఈ క్రమంలో ధర్మశాలలో పంజాబ్ కింగ్స్- ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరగాల్సిన మ్యాచ్ అర్ధంతరంగా ముగిసిపోయింది. శత్రువును దారి మళ్లించే క్రమంలో ధర్మశాలలో బ్లాకవుట్ (విద్యుత్ సరఫరా నిలిపివేయడం) విధించడంతో ఆట మధ్యలోనే స్టేడియాన్ని ఖాళీ చేయించారు. ఈ నేపథ్యంలో తాజా ఐపీఎల్ సీజన్‌ను వాయిదా వేస్తున్నట్లు బీసీసీఐ శుక్రవారం అధికారికంగా వెల్లడించింది. అయితే, శనివారం భారత్- పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. అయితే, దాయాది మరోసారి తన వంకర బుద్ధిని చూపి.. దాడులకు తెగబడింది. తెల్లవారిన తర్వాత మాత్రం పరిస్థితులు కాస్త సద్దుమణినట్లు తెలుస్తోంది.

ఆ జట్టుకు మాత్రం తటస్థ వేదిక

ఇలాంటి పరిస్థితుల్లో ఆదివారం భేటీ అయిన బీసీసీఐ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బీసీసీఐ వర్గాలు ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌తో మాట్లాడుతూ.. "మంగళవారం నాటికి అన్ని ఫ్రాంఛైజీలు తమ మ్యాచ్‌లు జరిగే వేదికలకు ఆటగాళ్లను చేర్చాలని బోర్డు ఆదేశించింది. పంజాబ్ జట్టుకు మాత్రం తటస్థ వేదిక ఉంటుంది. కాబట్టి ఇంకా వారి గమ్యస్థానాన్ని నిర్దేశించలేదు. త్వరితగతిన టోర్నీని పూర్తి చేసేందుకు డబుల్ హెడర్ మ్యాచ్‌లు నిర్వహించాలని బోర్డు భావిస్తోంది" అని తెలిపాయి. కాగా ఐపీఎల్-2025 ప్లే ఆఫ్స్ దశకు చేరుకుంది. గుజరాత్ టైటాన్స్, ఆర్సీబీ, పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ టాప్-4లో ఉన్నాయి. ఆ తర్వాతి స్థానాల్లో ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లు ఉన్నాయి. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్తాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఇప్పటికే అధికారికంగా ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించాయి.



ప్రభుత్వాన్ని సంప్రదించిన తర్వాతే

భారత్- పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం నేపథ్యంలో ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ మాట్లాడుతూ.. "మిగిలిన మ్యాచ్‌లను త్వరగా పూర్తి చేయాలని భావిస్తున్నాం. వేదికలు, తేదీలు కొత్తగా ప్లాన్ చేయాల్సి ఉంటుంది. స్టేక్‌హోల్డర్లు, జట్ల యజమానులు, ప్రసారకర్తలు.. ఇలా లీగ్‌లో భాగమైన ప్రతి ఒక్కరితో చర్చలు జరపాలి, ముఖ్యంగా ప్రభుత్వాన్ని సంప్రదించిన తర్వాతే ఈ అంశంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది" అని పేర్కొన్నాడు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499